RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :125 బుధవారం , ఆగస్టు 20, 2025, పేజీలు -20 వెల :5/-

## తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

- పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం
- రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం
- తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సిఎం రేవంత్ వినతి

హైదరాబాద్,ఆగస్టు19 :

పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్వన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. 2లో



## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

తోణమే యూరియా కోటా విడుదల చేయండి

కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి

హైదరాబాద్,ఆగస్టు19(ఆర్ఎన్ఎ):

తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. 2లో




ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు

## ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

ఫోటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్టు19 :

ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమీషనర్ సి. హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. - మిగతా2లో

వివరాలు 2లో..

### అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

ఆరువేల విద్యార్థి వీసాల రద్దు

### కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత

### బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

ఇద్దరు సిక్కుల ఊచకోత

## కలచివేస్తున్న వరుస ఘటనలు

నగరంలో శాంతిభద్రతలపై కెటిఆర్ ఆందోళన

హైదరాబాద్,ఆగస్ట్19 :

హైదరాబాద్‌లో శాంతిభద్రతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు పెద్ద సంఘటనలు చోటు- చేసుకోవడం పట్ల ధ్వజమెత్తారు. పగటిపూట నగరంలోని జ్యువెలరీ షాపులో గన్‌పాయింట్ దోపిడీ జరగడం, కూకట్‌పల్లిలో 12 ఏండ్ల బాలికను దారుణంగా హత్య చేయడం ప్రజలలో భయాందోళనలు కలిగించాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా భద్రతకు ముప్పు పొంచి ఉందని.. శాంతిభద్రతలపై ప్రభుత్వం కనీస దృష్టి సారించడం లేదంటూ మండిపడ్డారు. సమర్థవంతమైన తెలంగాణ పోలీసులను రాజకీయ కక్ష సాధింపులకు వాడుకోవడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజలకు భద్రత కావాలి కానీ భయం కాదన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై విచారణకు ఆదేశం



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు19:

హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు- ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

రైతులను ఇబ్బందులు పడకుండా చూడండి

బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు మానితే మంచిది

హైదరాబాద్,ఆగస్టు19:



పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. - మిగతా2లో

## రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత

ప్రాజెక్టులద సందర్శనకు పర్యాటకులు రాక



## యూరియా రాజకీయంపై తెలంగాణ ఎంపిల ఆందోళన

-పార్లమెంట్ ముందు నిరసన ప్రదర్శన-

న్యూఢిల్లీ,ఆగస్ట్19 :

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు- ఆవరణలో ఆందోళనకు దిగారు తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు- ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్ ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు. మంగళవారం జీరో అవర్ లో దీనిపై ప్రశ్నించనున్నట్లు- చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు- ఆరోపించారు.

## కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

-నివేదికపై స్టే ఇవ్వాలని కెసిఆర్, హరీష్ రావు పిటిషన్లు

-త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు

-హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్

హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

హైదరాబాద్,ఆగస్ట్19 :

హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ -టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఉరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఉరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. -మిగతా2లో

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

భద్రాచలం,ఆగస్టు19 :



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు- వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం


# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

-మొదటిపేజీ తరువాయి : చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ– పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

–మొదటిపేజీ తరువాయి : జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు–కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు. ఫోటోగ్రఫీ రంగంలో నిష్ణాత్గు÷నై వారిచే ఏర్పాటు– చేసిన ప్రత్యేక కమిటీ– విజేతలను ఎంపిక చేసిందని వివరించారు. ప్రధానంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్ అనే ఐదు విభాగాలుగా ఎంట్రీ–లను ఆహ్వానించి ప్రతీ విభాగానికి 8 బహుమతులను ప్రకటించామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పోటీ–లలో పాల్గొన్న విజేతలకు నగదు , శాలువాతో పాటు– మెమెంటోను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సి.ఎస్. రామకృష్ణా రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఆర్‌ఓ మల్సూర్‌లు అందచేశారు.

# అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

**వాషింగ్టన్,ఆగస్ట్19:** సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు– పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు– సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం ర్దదైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్‌ఎ 3బి కింద రద్దు చేసినట్లు– తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

# బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

**లండన్,ఆగస్ట్19:** బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు– తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం

**కాంగో,ఆగస్ట్19:** ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు–దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైడ్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు– వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు– సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు– నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

# తెలంగాణ కోటా యూరియాను ఇవ్వండి

–మొదటిపేజీ తరువాయి : తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లోపాయపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అభాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

**హైదరాబాద్,ఆగస్ట్19 :** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రససింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు– ఎత్తివేసినట్లు– అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు– పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు– ఎత్తినట్లు– అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు– ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు– పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు– ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు– తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు– వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు– అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు– ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు– చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు– ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు– వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు– అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు– ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు– వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ–ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ–ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ–ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ–ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷–లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు– తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ–ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

**హైదరాబాద్,ఆగస్టు19:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు– తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు– చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా–టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టే–టె–÷–మంట్లు– రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

-మొదటిపేజీ తరువాయి :
మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది. ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# దేవరుప్పులలో మెజార్టీ సీట్లు సాధించడం కాంగ్రెస్ కు కష్టమే

-కాంగ్రెస్ కు సవాల్ గా మారిన పెద్ది

-పార్టీ నుంచి పెద్దిని తొలగించడం భారీ దెబ్బ

-కాంగ్రెస్ అధిష్టానం తీరుతో బి.ఆర్.ఎస్ కు విజయవకాశాలు

దేవరుప్పుల ప్రతినిధి: ఎం వేణుమాధవ్, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సీట్లు దక్కడం కష్టమే అనిపిస్తోంది. ఆ పార్టీలో కీలకంగా పనిచేసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గెలుపుకు కృషిచేసిన పెద్ది కృష్ణమూర్తి ప్రస్తుతం వ్యవహరిస్తున్న తీరు పార్టీకి సవాల్ గా మారింది. పెద్ది కృష్ణమూర్తి – పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డిల మధ్య ఏమి జరిగిందో ఏమో కానీ, ఆమె వత్తిడి మేరకు కృష్ణమూర్తిని మండల అధ్యక్ష పదవి, పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి అధిష్టానం తొలగించడం దేవరుప్పులలో ఏడాది నుంచి పార్టీలో, ప్రజల్లో చర్చనీయాంశమైంది. కృష్ణమూర్తి తొలగింపుతో కార్యకర్తల నిరసన అప్పట్లో గాంధీభవన్ మెట్లెక్కింది. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీకి చాలామంది ముఖ్యులు దూరంగా ఉన్న సమయంలో పార్టీని కృష్ణమూర్తి తన భుజస్కందాలపై వేసుకొని కాపాడుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పై ప్రజల్లో వచ్చిన తీవ్ర వ్యతిరేకతే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కలిసి రావడంతో పాలకుర్తిలో విజయం వరించింది. ఇందులో భాగంగానే పాలకుర్తిలో ఎమ్మెల్యేగా మామిడాల యశస్విని రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు సునాయాసమైంది. అసెంబ్లీ ఎన్నికల ముందు,



ఆతర్వాత కొంతమంది బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో 40 ఏళ్లకు పైగా పనిచేస్తున్న సీనియర్లను కాదని బిఆర్ఎస్ నుండి కొత్తగా పార్టీలో చేరిన వారిని ఝాన్సీ రెడ్డి అందలం ఎక్కిస్తున్నారని ఆరోపణతో సీనియర్లు మనస్థాపంతో ఉన్నారు. కొంతమంది సీనియర్లు పార్టీని వీడకుండా చాలా నెలలుగా దూరంగా ఉంటున్నారు. ఇంకొంత మందికి మనసులో కలత ఉన్నప్పటికీ తప్పని పరిస్థితిలో పార్టీతో కలిసి వస్తున్నారు. ఝాన్సీ రెడ్డి వ్యవహార శైలి నచ్చక ఒకరిద్దరు ముఖ్యులు కూడా ఇటీవల రాజీనామా చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే గత కొన్ని నెలలుగా సైలెంట్ గా ఉన్న పిఏసిఎస్ డైరెక్టర్, బహిష్కృత నేత పెద్ద కృష్ణమూర్తి స్థానిక సంస్థల సమీపిస్తుండడంతో మళ్లీ నేడు తెరమీదకు వచ్చారు. తన అనుచరులతో కలిసి ఈనెల 18న మండల కేంద్రంలోని తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. పార్టీ కోసం, యశస్విని రెడ్డి గెలుపు కోసం తనతో కలిసి పని చేసిన వారందరికీ టికెట్లు ఇస్తే పార్టీతో కలిసి పనిచేస్తానని వెల్లడించారు. లేదా మండలంలోని 32 గ్రామపంచాయతీలు, 12 ఎంపీటీసీ స్థానాలు, జెడ్పిటిసి స్థానానికి తన అనుచరులను ఇండిపెండెంట్లుగా బరిలోకి దింపుతానని ప్రెస్మీట్ లో కృష్ణమూర్తి హెచ్చరికలు చేశారు. కృష్ణమూర్తి తన అనుచరులను బరిలోకి దింపితే పార్టీలో కొన్ని ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ పార్టీ సాధించడం ప్రశ్నార్థకమే అని వారంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలతో గ్రూపులు ఏర్పడుతుండడం వల్ల ఎన్నికల్లో నష్టపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీంతో ప్రస్తుతం కాంగ్రెస్ లో జరుగుతున్న పరిణామాల వల్ల బిఆర్ఎస్ పార్టీకి విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మండలంలో బిఆర్ఎస్ క్యాడర్ బలంగా ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు విజయం ఒక సవాల్ గా మారింది. జరుగుతున్న పరిణామాలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పునరాలోచించి అందరినీ కలుపుకపోతే తప్ప మెజారిటీ స్థానాలను కైవసం చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు బి ఆర్ ఎస్ ఎండ కడుతూనే ఉంది. ఎన్నికల హామీల అమలులో భాగంగా ప్రభుత్వం ఒక్కొక్కటిగా అంచెలంచెలుగా ఆలస్యంగా అమలు చేస్తున్నప్పటికీ పుణ్యకాలం కాస్త గడిచిపోతున్నది. విపరీతమైన ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇవ్వడం వల్ల కొంత ప్రజల్లో నిరసన వ్యక్తం అవుతున్నది. ప్రజా నిరసనకు తోడు పాలకుర్తి కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు, గ్రూపుల కలకలం, సీనియర్ల దూరం అలాంటి కారణాలు పార్టీకి మెజార్టీ స్థానాలు తగ్గడానికి దోహదం అవుతున్నదని సందేహం వ్యక్తం అవుతున్నది. ఏది ఏమైనప్పటికీ పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల పైనే మండల కాంగ్రెస్ భవితవ్యం ఉంది. అందరినీ కలుపుకొని పోయి మెజారిటీ స్థానాలు సాధించడానికి కృషి చేస్తారా..! లేదా అన్నది మీ మాంసగా మారింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు తప్పడం లేదు

-తక్షణమే రైతులందరికీ ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలి

-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి. రాజేశ్వర్ రావు

వర్ధన్నపేట, ఆగష్టు 19 (తెలంగాణ పత్రిక)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రైతులను మాత్రం తీవ్రంగా కష్ట పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో పర్వతగిరి మండలాల లో యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ఆయన మాట్లాడారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క రైతు కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ రైతులు యూరియా కోసం పడిగాపులు గాయాల్సిన పని లేకుండా నాట్ల సమయంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు యూరియా అందుబాటులో ఉంచేదని గుర్తు చేశారు. పదేళ్లలో ఏ ఒక్కరోజు యూరియా కోరత లేని విధంగా ఉంటే ఇప్పుడెందుకు ఇలా యూరియా కోసం రైతులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే రైతులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఆయన అన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకుంటున్నరని అన్నారు.

# కల్లూరులో ఘనంగా ఫోటోగ్రఫీ డే దినోత్సవం

కల్లూరు ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)

కల్లూరులోని సాగర్ స్టూడియో నందు ప్రపంచఫోటోగ్రఫీడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ తిరుమలరావు పూల మాలవేసి నివాళు లర్పించారు. ఫోటోగ్రాఫర్ల మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ ఛాయాచిత్రం అనేది ఒక కళ అని,మధురమైన జ్ఞాపకాలను ఎల్లప్పుడూ చూపించేది ఫోటోగ్రఫీ మాత్రమేనని ఆయన



అన్నారు. కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ అని అటువంటి ఫోటోగ్రఫీ వృత్తిలోఉన్నమనకి జీవనోపాధికష్టంగా ఉందని, ప్రభుత్వ సహకారంతోలోన్లు అందించాలని,ఫోటోగ్రాఫర్లకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు జె శ్రీను , సెక్రటరీ రావుల వెంకటేశ్వరావు, కోశాధికారి బి,వెంకట్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అబ్దుల్ హబీబ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బి వి, కుటుంబ భరోసా ఇంచార్జ్ రావూరు రవి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మీడియా ఇంచార్జ్ అనిల్ కుమార్, మాజీ కోశాధికారి డేవిడ్,మండల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు

వాంకిడి ,ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 8 గంటల సమయం లో వాంకిడి పోలీసులు బీ.జె.వై.ఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలగతి సుచిత్ మరియు బిజెపి మండల నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేసి వాంకిడి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సుచిత్ మాట్లడుతూ.. ఈరోజు భారతీయ జనతా పార్టీ వాంకిడి శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళ విషయం లో జరిగిన అవకతవకల గురించి కాంగ్రెస్ కార్యాలయం ముట్టడి




కార్యక్రమం నేపథ్యం లో బీజేపీ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు హేయమైన చర్య అని తీవ్రంగా మండి పడ్డారు. మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ళు అర్హులకు కాకుండా అనర్హులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లకు బదువులకు అనర్హులకు మంజూరు చేశారని ఆయన ఆరోపించారు. పేద ప్రజలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుల దగ్గర మా ప్రశ్నలకు సమాధానం లేకనే భయపడి పారిపోయారని దమ్ముంటే చర్చకు రావాలని ఆయన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. మండోకర్ వికాస్, దుర్గం అక్షయ్, గణేష్, అవినాష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 19( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యూరే చిత్రపటానికి పూలమాల వేశారు. పెద్ద కేక్ ఏర్పాటు చేసి, ఫోటోగ్రాఫర్లు ఏఎస్ఐ వెంకట్ రెడ్డి తో కలిసి కేక్ కట్, స్వీట్లు పంచుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు ఐడి కార్డులను అందజేశారు.



అనంతరం వారు మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫ్ అనేది ప్రతి వ్యక్తి గుర్తుంచుకునే తీపి గుర్తులను, మానవుని ప్రతిరూపాలను చూపించే ప్రతిబింబాలని ఫోటోగ్రాఫ్ అంటారని, ఫోటోగ్రాఫర్ గా మంచి, చెడు కార్యక్రమాలలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని, మండలంలో ఫోటోగ్రాఫర్లకు ప్రతి ఫంక్షన్లో సముచిత గౌరవం దక్కుతుందని, మనమందరం కూడా ప్రతి ప్రోగ్రాం లో యజమానులకు సహకరించి వారి మనలను పొందాలని, జూనియర్లు, సీనియర్లు కలిసి ఉంటేనే యూనియన్ ముందుకు వెళుతుందని, ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన ఎస్ఐ వెంకటరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 19

సిద్దిపేట జిల్లాలోని ములుగు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ సమయానికి రావాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్రతి సిబ్బందికి సెలవులు ఎన్ని, ఎన్ని వాడుకున్నారనే విషయాలను తప్పనిసరి రిజిస్టర్ లో రాయాలని మెడికల్ ఆఫీసర్ కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ పిల్లలకు రోజు కాచి చలార్చిన నీటిని తాగించాలని అప్పుడే పిల్లలు రోగాల బారిన పడరని తల్లిదండ్రులకు సూచించారు. ప్రెగ్నెన్సీ మహిళతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని రోజు డాక్టర్ లు చెప్పిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని బలవర్ధక ఆహారాన్ని తినాలని తెలిపారు. మిషన్ భగీరథ కలెక్షన్ కావాలని కోరగా అర్ అండ్ బి ఏఈ మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఫోన్ ద్వారా తెలిపారు. అదేవిధంగా ములుగు మండల కేంద్రంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ మరియూ రైతు శిక్షణ కేంద్రంలోని నర్సరీని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూరగాయలు, పూలు, పండ్లు ఇతరత్ర మొక్కలను విత్తనం దగ్గర నుండి ఎరువులు వేస్తూ సాంకేతిక పద్ధతి ద్వారా మొలిచే విధానాన్ని పరిశీలించారు. మంచి దేశీ రకం వంగడాలతో కూడినవి నర్సరీలలో మొక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట డిఏఓ స్వరూప రాణి, డిఎచ్ఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి తహాశీల్దార్ కార్యాలయ బ్యాంక్ అకౌంట్స్ వివరాలు ఇవ్వగలరు

-ఆర్టిఐ జిల్లా కన్వీనర్, పెద్దివారి ప్రశాంత్

వాంకిడి ,ఆగస్టు 18 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల తహాశీల్దార్ కార్యాలయ బ్యాంక్ అకౌంట్స్ వివరాలు ఇవ్వ గలరని సోమవారం తహాశీల్దార్ డి.కవిత కు,ఆర్టిఐ ఫార్మాట్లో పెద్దివారి ప్రశాంత్ దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ .. వాంకిడి మండల తహాశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వము నుండి వచ్చే నిధులు మరియు ఇసుక అక్రమ రవాణా క్రమంలో విధించిన పెనాల్టీ లకు సంబంధించిన వివరాలు జూలై 2023 నుండి జులై 2025 వరకు బ్యాంక్ అకౌంట్ (ఎస్బిఐ) జమ మరియు ఇతర ఖర్చుల వివరాల నకలు పత్రాలతో పాటు తహాశీల్దార్ రోజువారి కార్యక్రమాలు డైరీ వివరాల నకలు పత్రాలతో పూర్తి సమాచారం ఇవ్వగలరని తహాశీల్దార్ కు ఆర్టిఐ పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. వాంకిడి మండల కన్వీనర్ బైరాగి, హరీష్ చారి ఉన్నారు.

# ఉత్తరప్రదేశ్ నుండి మద్దిశెట్టికి ఆహ్వానం

సత్తుపల్లి, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



విశ్వహిందూ మహాసంఘ్ తరఫున గోరఖ్పూర్లోని గోరఖ్నాథ్ ఆలయం వారపు కార్యక్రమానికి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 5 నుండి 11వ తేదీ వరకు గోరఖ్పూర్లో అత్యంత పూజ్య పీఠాధీశ్వర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఈ ఆహ్వానం విశ్వహిందూ మహాసంఘ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు కి అందిన విషయం తెలియజేయడంలో మాకు ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ ధర్మపరిరక్షణ, ఆధ్యాత్మిక విలువలు, సమాజోద్ధరణకు సంబంధించిన ముఖ్య అంశాలు చర్చించబడనున్నాయి.

# గణేష్ ఉత్సవ కమిటీలకు తల్లాడ పోలీస్ ల సూచన

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్టు19



తల్లాడ మండలంలోని వినాయక ఉత్సవ కమిటీలకు తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ పలు సూచనలు ఇచ్చారు వినాయక ప్రతిష్టాపనకు పోలీస్ వారు సూచించిన సూచనలు మేరకు తగు పర్మిషన్స్ తీసుకోవాలని మండప నిర్వహకులు అనుమతి కొరకు ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలని భద్రత కొరకు మండపాల వద్ద కమిటీ సభ్యులు ఉండాలని అధిక శబ్దం చేసే డీజేలకు అనుమతి లేదని పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని గణేష్ కమిటీ సభ్యులకు మండప నిర్వాహకులకు తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉన్నతాధికారుల సూచనల మేరకు తగు పర్మిషన్స్ తీసుకోవాలని ఏ విధమైన గొడవలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ సభ్యులదని అత్యవసర పరిస్థితిలో డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వెంకటకృష్ణ పలు కమిటీల మెంబర్లతో మాట్లాడడం జరిగింది దీనిని అతిక్రమించిన ఎడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని హెచ్చరించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న

# డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి క్వాటర్స్ లో శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామి విగ్రహ గుడి ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని భక్తులు, సింగరేణి ఉద్యోగులు, సింగరేణి కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, సింగరేణి ఉద్యోగులు, భక్తులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్..**

**(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 19):**



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు, మండలం లోని పొంగిపొర్లుతున్న జగిర్యాల చెరువును అదేవిధంగా రేగోడు లోని ఊరకుంట చెరువు ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అధికారులు పరిస్థితులను పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్త రెడ్డి , ఆర్ఐ ఫిరోజ్, ఇరిగేషన్ ఈ ఈ రవీంద్ర కిషన్, ఇరిగేషన్ డిప్యూటీ ఈ ఈ రోహిణి, ఇరిగేషన్ ఏఈ రఘుపతి పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో నిర్వహించే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

**జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)**



హైదరాబాదులో నిర్వహించే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని బిసి కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య కోరారు. మంగళవారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు బీసీ సంఘం నేత ఆర్ కృష్ణయ్య ఆగస్టు 25న ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్షను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ దీక్షకు జన్నారం నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లామని కోరారు.

## యూరియా కొరత పై తహశీల్దార్ కు వినతి పత్రం

**తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 19**



తల్లాడ స్థానిక తాసిల్దార్ కు తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయానికి ప్రధానమైన రసాయనక ఎరువు యూరియాను మండలానికి కోటాను పెంచి అందరికీ అందించాలని సాంకేతికపరమైన బయోమెట్రిక్ విధానాన్ని సడలించి ఓటీపీ ద్వారా అందరికీ అందించాలని కౌలు రైతులకు యూరియాను అందించాలని రైతుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందించారు అనంతరం మండలంలో భూభారతి సమస్యలపై పరిష్కార పద్ధతులు పలు సమస్యలను తహసిల్దార్ ద్వారా తెలుసుకున్నారు పరిష్కార మార్గాలను గ్రామసభల ద్వారా పరిష్కరించాలని రైతు సంఘం అధ్యక్షులు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య అయినాల రామలింగేశ్వరరావు పులి కృష్ణయ్య చల్లా నాగేశ్వరరావు గుంటుపల్లి వెంకటయ్య కళ్యాణపు మధు కొల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఫిర్యాదుతో భార్యపై మిస్సింగ్ కేసు

**మందమర్రి టౌన్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )**



మందమర్రి పట్టణంలోని రెండవ జూన్ చిన్న మసీద్ ఏరియాకు, చెందిన కీర్తి శ్రావణి పై మిస్సింగ్ కేస్ నమోదు చేసినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు, మంచిర్యాల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పిన శ్రావణి, కుమారుదు, అనిరుద్ తో కలిసి వెళ్లిందని అన్నారు ఎంతకు తిరిగి ఇంటికి రాకపోవడంతో భర్త కీర్తి రామకృష్ణ, ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారుద.

# వీణవంక లో ప్రధాన రహదారి పై వాహనాల పార్కింగ్

**-యూనియన్ బ్యాంకు ముందు షోరూంను తలపిస్తున్న వాహనాల వరుస..**

**-ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం..**

**-తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు..**

**వీణవంక ప్రతినిధి, ఆగస్టు 19( తెలంగాణ పత్రిక)**





వీణవంక మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ముందు వినియోగదారుల వాహనాల వరుస, షోరూమ్ లో వాహనాల పార్కింగ్ ప్రదేశాన్ని తలపిస్తుంది. కరీంనగర్- జమ్మికుంట ప్రధాన రహదారి పక్కనే యూనియన్ బ్యాంక్ ఉండగా, బ్యాంకు పని దినాలలో వినియోగదారుల రద్దీతో, వినియోగదారుడు తన వాహనాన్ని పార్కింగ్ స్థలం లేక, రోడ్డుపైనే పెట్టి వెళ్లడం జరుగుతుంది. రోడ్డుపైనే వాహనాలు నిలిపి ఉండడంతో వాహనదారులు, ప్రయాణికులు, పాదాచారుల సైతం బ్యాంకు పరిసరాలలో వినియోగదారులను గమనిస్తూ, పార్కింగ్ చేసిన వాహనాలను గమనిస్తూ నిదానంగా వెళ్లడం జరుగుతుందని, వాహనదారులు తీవ్రమైనఇబ్బందులుఎదుర్కొంటున్నారని,బ్యాంకు పని దినాలలో మాత్రం బ్యాంకు ముందు ద్విచక్ర వాహనాల వరుస షోరూమ్ లో నిలిచిన వాహనాల వలె తలపిస్తుందని, బ్యాంకు ముందు నిలిచిన వాహనాలతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, కావున ఆర్ అండ్ బి అధికారులు,రోడ్డు భద్రతాధికారులు, పోలీసులు, అధికారులు మేల్కొని, వినియోగదారులకు పార్కింగ్ స్థలం ఏర్పాటుచేసి, వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## గణేష్ నిమజ్జనం కు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**

**రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 19, తెలంగాణ పత్రిక.**



రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాబోయే వినాయక చవితి పండుగ, నిమజ్జనం ఏర్పాట్లపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం జిహెచ్ఎంసి , పోలీసు, విద్యుత్తు అధికారులతో కలిసి రాజేంద్రనగర్ లోని పత్తికుంట చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పోలీసు సిబ్బందికి సూచించారు. విగ్రహాల నిమజ్జన సమయంలో ఎక్కడ కూడా చెట్ల కొమ్మలు అడ్డు రాకుండా తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్లను గుర్తించి సరి చేయాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. పత్తి కుంట ను సందర్శించిన వారిలో రాజేంద్రనగర్ అదనపు డిసిపి శ్రీనివాస్, ఎసిపి లు టి. శ్రీనివాస్, బాలాజీ, సీఐ లు క్యాస్ట్రో, రాజు, దక్షిణ మండలం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, గణేష్ నవరాత్రి ఉత్సవాల కన్వీనర్ వై.శ్రీధర్, నాయకులు పలుకు చెరువు మహేష్ బొక్క ప్రభాకర్ రెడ్డి సాబాద విజయ్ కుమార్, ధనుంజయ, ప్రేమ్ గౌడ్, బాబురావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 19,(తెలంగాణ పత్రిక)**






అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల 24, తేదీ ఆదివారం రోజున కేటీఆర్, అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం మరియు సూచనలు సలహాలు తెలుసుకోవడం జరిగింది. నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, పురుషోత్తం యాదవ్ ,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు, మారబోయిన రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్ మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**మంగపేట(ములుగు)ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)**






186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఫోటోగ్రాఫర్లను ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ అధునాతన కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఫోటోగ్రఫీ వృత్తిలో రాణిస్తున్న ఫోటోగ్రాఫర్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మా లయన్స్ క్లబ్ తరపున వారిని సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మమ్మల్ని సన్మానించడం సంతోషంగా ఉందని ములుగు లయన్స్ క్లబ్ వారు అవసరార్థులను ఆదుకోవడంలో ముందుంటుందని వారికి ధన్యవాదాలు తెలిపారు. బాస్ స్టూడియో యజమాని లయన్ మాట్ల బద్రి ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఆసుపత్రి లో బ్రెడ్, పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడమైనది ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి లయన్ చుంచు రమేష్, లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి లయన్ మాట్ల బద్రి ఫోటోగ్రాఫర్స్ కుసుమరాజు, కందుల రవీందర్, జక్కుల సదానందం అజ్మీర వెంకట్ సమ్మయ్య మాట్ల సంపత్ ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు

**దేవరుప్పుల, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):**





మండలకేంద్రానికి చెందిన జోగు బీమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భీమయ్య చిత్రపటానికి రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. భీమయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, తోటకూరి కిష్టయ్య, గోలి ఉప్పల్ రెడ్డి, చిలుపురం సోమయ్య, అబ్బయ్య, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు. సింగరాజుపల్లి లో.. మండలంలోని సింగరాజు పల్లి గ్రామానికి చెందిన జోగు మల్లయ్య, కొంగరి భాస్కర్, వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు, ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, మండల నాయకులు,ఇంటి మల్లారెడ్డి, కూతాటి నరసింహులు, కత్తుల సోమిరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్ దాస్ మల్లేష్ మేకపోతుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**మందమర్రి టౌన్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)**



మంచిర్యాల జిల్లా మందమర్రి ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక ఫోటో భవన్లో 186వ, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు, ఘనంగా నిర్వహించారు, ముందుగా అధ్యక్షులు శ్రీ పసుల వెంకటస్వామి, ఫోటోగ్రఫీ పితామహుడి జండా ఎగురవేశారు, అనంతరం సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసరు,తర్వాత సింగరేణి ఉన్నత పాఠశాల మనో వికాస పిల్లలకు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,దీనిలో భాగంగా మంచిర్యాల జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్స్. వైద్య రవి, కి సోమ బాలాజీ,కి. కల్లాటి రాజు,కి.జయ శంకర్.కి శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ జ్ఞాపిక అందజేశారు.కార్యక్రమంలో.రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్. కోశాధికారి.బద్రి సతీష్, గౌరవ సలహాదారులు, నక్కతిరుపతి, ఎం.వి సత్యనారాయణ, జాడి ముకుందం,వర్కింగ్ ప్రెసిడెంట్.వలస,మణిరజ్ఉపాధ్యక్షులు నక్కపవన్.లక్కిరెడ్డ,అనిధర్ రెడ్డి, ఆర్, సుజిత్,తాళ్లపల్లి రమేష్.కార్యదర్శులు పసుల.రవి,పగిడి రాజలింగు,ప్రచార కార్యదర్శులు.కందుకూరి శ్రీకాంత్.,బన్నీ శివకార్యనిర్వహ కార్యదర్శి,జూపక సాది,మాజీఉపాధ్యక్షులు,కామెర గణేష్.,విక్టరీ అశోక్.కామెర మహేందర్ సభ్యులు, సిహెచ్ రవి, మేడి అభిలాష్. ప్రసాద్.బుజ్జి హరి, భారత్.,వరుణ్.తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ గ్రామం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశం

సంగారెడ్డి ఆగస్టు 19(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తంబళ్ల దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కమ్మల దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్క యువకుడు పని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాజ్యాంగంలో కల్పించిన ప్రభుత్వం లక్షలైనా ఉచిత విద్య , వైద్యంన్యాయాన్ని అన్ని వర్గాలకు అందే విధంగా అంబేద్కర్ యువజన సంఘం కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు



అందించాల్సిన ఉద్యోగం, ఉపాధి ఇండ్ల స్థలాలు భూమి మౌలిక అవకాశాలను కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అదేవిధంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల అవకాశాలపైనే అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని. ప్రభుత్వ సంక్షేమం, సమాజం పట్ల బాధ్యతగా యువకులు నడుచుకునే విధంగా అంబేద్కర్ యువజన సంఘం పనిచేస్తుందని తెలపడం జరిగినది. ఈ సమావేశంలో ఇస్నాపూర్ గ్రామ నూతన కమిటీ అంబేద్కర్ యువజన సంఘం. గౌరవ అధ్యక్షులు బండ్ల రాజు, అధ్యక్షులు గంగుల సాముల్, ఉపాధ్యక్షులు దప్పు పవన్ కళ్యాణ్, కోశాధికారిగా ఎర్రోళ్ల రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈ అశోక్ కుమార్ సురేష్ కుమార్ ఇస్నాపూర్ గ్రామ పెద్దలు ఎర్ర శివరాజు ఎర్ర కృష్ణ, బండ శ్రీను మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..

మంగపేట ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )

మండల కేంద్రం లోని విద్యుత్ కార్యాలయం వద్ద ఎస్ ఈ ములుగు మధుసుధన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మండలం లోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి వారికి తెలియజేయడం జరిగింది.ములుగు జిల్లా ఏర్పాటు జరిగిన సందర్భం నుండి మంగపేట మండలం సుమారుగా 90 కిలోమీటర్లు దూరం లో వున్నది ఈ యొక్క మండలం మన జిల్లా లోనే పెద్ద మండలం గా 25 గ్రామ పంచాయతీ లతో ఉన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా సరిగా కరెంట్ రాకపోవడం తో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున....

1) రాజుపేట కు సెక్షన్ ఏ. ఈ ని మరియు స్టాఫ్ ను ఏర్పాటు చేయాలి

2) మంగపేట మండల కేంద్రం లోని సబ్ స్టేషన్ లో



కాళీ గా వున్నా పోర్మెన్, లైన్ ఇన్స్పెక్టర్,లైన్మెన్,అసిస్టెంట్ లైన్మెన్, జూనియర్ లైన్మెన్,ఆపరేటర్ లను త్వరగా రిక్రుమెంట్ చేయాలి

3) గతం లో వేసిన పోల్స్ చిన్నవి గా వున్నాందున వాటి స్థానం లో పెద్దవి వేయాలి

4) బుచ్చంపేట గ్రామం లో నూతనంగా మంజూరు అయినా సబ్ స్టేషన్ పనులు వేగవంతం గా పూర్తి చేసి త్వరగా ఓపెన్ అయ్యేలా కృషి చేయాలి

5) అదేవిధంగా రామచంద్రునిపేట, తక్కెళ్లగూడెం, నిమ్మగూడెం, చింతకుంట, దోమేడ, తిమ్మాపూర్,కొత్త చీపురుదుబ్బ, గ్రామాలు కలుపుకొని కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలి

6)మల్లూరు గ్రామం నుండి నర్సింహాసాగర్ గ్రామం లో ఇదవరకు వున్నా పాత లైన్ మళ్ళీ కలపాలి అని ఎస్ఈ కి వినతి పత్రం ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో..

విద్యుత్ డిఈ పులుసం నాగేశ్వరావు,ఏఈ కృష్ణారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా హ్యూమన్ రైట్స్ , ఆర్ టి ఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి,పూజారి సమ్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేట్టిపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, గ్రామ అధ్యక్షులు సదయ్ హుసేన్, మండల సీనియర్ నాయకులు.. ఎర్రం గాని సురేష్, బూర్గుల సతీష్, బాసరి కానీ హరికృష్ణ, లక్ష్మీపతి, తదితరులు హాజరయ్యారు...

# సమస్యలను పరిష్కరించండి ... సారూ...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 19:

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ లో నెలకొన్న పలు సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పరిష్కరించాలని నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ కోరారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నాయకులు బండారి లేఔట్ కాలనీకి ఉచిత మంచినీటి సరఫరా చేస్తామని, కాలనీ పరిధిలో ఉన్న పలు పార్కులను అభివృద్ధి చేస్తామని కాలనీకి ఆనుకుని ఉన్న తుర్క చెరువు సుందరీకరణ చేసి వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని పలు వాగ్దానాలు చేసి ఎన్నికల ముందు శంకుస్థాపనలతో ఊదరగొట్టిన ప్రస్తుత ఎమ్మెల్యే చెరువు సుందరీకరణ గాలికి వదిలేసారని, తుర్కచెరువు సుందరీకరణ పేరు చెప్పి నేడు హామీలను తుంగలోతొక్కారని అన్నారు. చెరువు సుందరీకరణ లో భాగంగా గుర్రపు డెక్క తొలగించడానికి, బోటింగ్ ఏర్పాట్లు చేస్తామని కోట్ల రూపాయలు స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతులు మారాయని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న





కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులైనా తుర్క చెరువు సుందరికరణ పైన దృష్టి పెట్టాలని అన్నారు. వారాంతపు సంతలతో కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని కాలనీలో కుక్కల బెడద, దోమల సమస్య విపరీతంగా ఉందని, కాలనీలలో అంతర్గత రోడ్లు డ్రైనేజీల సమస్య వలన ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కోరారు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని అన్నారు. 2021లో బండారి లేఔట్ రోడ్ నెంబర్ 10%గూ% తుర్క చెరువు సమీప కాళీ స్థలం నుండి వచ్చే వరద నీటిని డ్రైనేజీలో కలిపెందుకు సరియైన ప్రమాణాలు పాటించాలని అప్పటి బి ఆర్ ఎస్ నాయకుడికి తెలియజేస్తే పెడచెవిన పెట్టి నాసిరకంగా పనులు పూర్తి చేయడం ద్వారా ప్రజాధనం వృధా కావడమే కాకుండా తిరిగి రోడ్డుపైకి వరద నీరు చేరి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీలో పలు సమస్యలు పేరుకుపోతున్నాయని త్వరలోనే కాలనీ అసోసియేషన్ సభ్యులు బండారి లేఔట్ కాలనీ అభివృద్ధికి కాలనీవాసులందరు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.

## ఐ జే యు2 నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన పర్శ హన్మాండ్లు

-తెలంగాణ సాకారం లో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం

-విలేకరుల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటా

-విలేకరులను ఉపయోగించుకొని వదిలేయడం శోచనీయం

-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో నూతనంగా ఏర్పడిన ఐ జే యు 2 కార్యవర్గాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు ఘనంగా సన్మానించారు విలేకరుల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు మంగళ వారం రోజున బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనం గా ఎన్నికైన గంభీరావుపేట మండల ఐ జే యు అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్ ను ఉపాధ్యక్షుడు బొంగు మల్లేశ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సంతోష్ చారి కోశాధికారి నరేష్ చారి లతో పాటు బ్రహ్మచారి,అర్జున్ రెడ్డి, సిరిపురం అంజయ్య పెరియార్ రామస్వామి ,శంకర్,రమేష్,గణేష్,నారాయణ





,షబ్బీర్,బాలరాజ్,భరత్ ,దేవదాస్ లతో కూడిన కార్యవర్గాన్ని పర్శ హన్మాండ్లు పూలమాలలు శాల్వల లతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న విలేకరులను ప్రభుత్వాలు,పాలకులు ఉపయోగించుకొని వదిలేస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని పర్శ హన్మాండ్లు అన్నారు,తెలంగాణ ఉద్యమ ఉద్ధృతి లో తెలంగాణ రాష్ట్రం సాకారం లో జర్నలిస్టుల పాత్ర అగ్రగామి అని పర్శ హన్మాండ్లు కొనియాడారు,యాజమాన్యం నుండి విలేకరుల వేతనాలు నామమాత్రమని యాడ్స్ టార్గెట్స్ మాత్రం ఎక్కువన్నారు,వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు , హెల్త్ కార్డులు, మంజూరు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేసారు,ప్రభుత్వమే విలేకరులకు ఇన్సూరెన్స్ చేయాలన్నారు,విలేకరుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా సీఎం రేవంత్ రెడ్డి వారికి అండగా ఉండాలని కోరారు,విలేకరుల మధ్య వ్యక్తిగత,సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్న సమస్యల పై హక్కుల కోసం ఒక్కటి కావాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు,కార్యవర్గాన్ని సన్మానించిన పర్శ హన్మాండ్లు కు అబ్దుల్ రహీం,బొంగు మల్లేశం యాదవులు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు భట్టు ప్రవీణ్,అక్కపల్లి బాలయ్య, దేశెట్టి రాజ శేఖర్, జంగా కాశీరాం, పెద్దవేని రాజమల్లయ్య పాల్గొన్నారు,

## ఏటీసీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ఉన్న వివిధ సాంకేతిక కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జన్నారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాములు కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవి ష్యత్తును ఇచ్చే కోర్సులు తమ ఏటీసీలో ప్రారంభించామని తెలిపారు. అందులో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ (PLC, CNC),పారిశ్రామిక ఆటోమేషన్ (సెన్సార్లు, యాక్యుయేటర్లు ), రోబోటిక్స్–మెకాట్రానిక్స్, ప్రాసెస్ కంట్రోల్ – ఇన్ స్ట్రు మెంటేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ సిస్టమ్స్ అండ్ హైడ్రాలిక్స్ తదితర కోర్సులలో ప్రవేశానికి ఖాళీలు ఉన్నాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆయా కోర్సులలో చేరవచ్చని ఆయన సూచించారు. పూర్తి వివరాల కోసం జన్నారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ బండి రాములు కోరారు.

## గుర్తురు గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు బియ్యం హార్దిక సహాయం అందుచేత

-గుర్తురు గ్రామం మాజీ సర్పంచ్ మోత్కూరు రవీంద్ర చారి



పాలకుర్తి,తొర్రూరు (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవలే మరణించిన పిల్లి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి గంగపుత్ర సంఘం సభ్యులతో కలిసి వారి దశదినకర్మకు 50కేజీల బియ్యాన్ని మరొకరు మహమ్మద్ అబ్బాస్ కుటుంబానికి 41 రోజు దశదినకర్మకు 50 కేజీల బియ్యం హార్దిక సహాయం చేసిన గ్రామ మాజీ సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి .సొసైటీ చైర్మన్ పిల్లి నాగరాజు గంగపుత్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల రంగయ్య, ఉపాధ్యక్షులు ఏర్పుల సాగర్, యూత్ అధ్యక్షులు పంజాల మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీకి దైవ సమానులైన సీనియర్ నాయకులు యూత్ నాయకులు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు యువజన నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలంలోని గోదావరి తీర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు వరద ప్రవాహక ప్రాంతలైన వాల్గొండ గ్రామములో రెవెన్యూ డివిజనల్ అధికారి, మెట్ పల్లి పర్యటించి వరద ప్రవాహం వల్ల వరద ఇళ్లలోకి నీరు వచ్చే గ్రామస్తులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు అలాగే వరద ప్రవాహం ఎక్కవయినట్లయితే ముంపు బాధితులను వాల్గొండ స్కూల్ నందు పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలుపుతూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఇట్టి కార్యక్రమములో తహశీల్దార్, ఎంపిడిఓ, గిర్దవార్ మరియు పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి దహన సంస్కారానికి ఆర్థిక సహాయం

-వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 19:



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్, అంబేద్కర్ నగర్ కు చెందిన దేవరపల్లి లచ్చుమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. దహన సంస్కారాల ఆర్థిక సహాయం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి 5000 రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు గంధం రాజశేఖర్ ద్వారా పంపి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, టౌన్ ఉపధ్యక్షులు గంధం సునీల్ కుమార్, వినయ్ కుమార్, 1వ వార్డ్ ఇంచార్జ్ అడ్డాకులరాజు, పట్టణ యువ నాయకులు గంధం ఉత్తమ్ కుమార్, దేవరపల్లి నాగన్న, బాలస్వామి, ప్రవీణ్, చిన్న వెంకటయ్య, శ్రీను, పసుపుల వెంకటేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి, జానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 19, తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కవ్వ గూడ గ్రామానికి చెందిన మంగళారం జంగయ్య 60 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును మంగళవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవ్వగూడ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, వార్డు సభ్యులు రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి చెక్కులు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ కవ్వగూడా గ్రామానికి బస్సు సౌకర్యం లేనందువలన స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ప్రకాష్ గౌడ్ కు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆర్టీసీ డిపో మేనేజర్ కి ఫోన్ చేసి మాట్లాడి బస్సు వచ్చేలాగా చూస్తానని హామీ ఇచ్చినట్లు రమేష్ యాదవ్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక


## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 19:



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పెబ్బేరు లైఫ్ స్టైల్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు అజంత వెంకటన్న ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సుభాష్ చౌరస్తాలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు రహీం, నాగమలయ్య లను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ గుమ్మడం కృష్ణ కుటుంబానికి 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్లు కార్యక్రమంలో పాల్గొని సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. అనంతరం సంఘ కార్యాచరణ, కమిటీ నిర్మాణం తదితర అంశాలను స్థానిక మార్కెట్ యార్డులో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాము, భాస్కర్ ప్రధాన కార్యదర్శి నగరాములు, కోశాధికారి వెంకట్రాంరెడ్డి, సభ్యులు కృష్ణ, విజయ్, చంటి, కురుమూర్తి, బీచ్పల్లి, బాల గౌడ్, మహేష్, జీకే మూర్తి, చిన్న రాజు, విజయ్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ 71.వ జన్మదిన వేడుకలు



కొడిమ్యాల, ఆగస్టు 19: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల పట్టణంలొ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జాతిరత్నం కాసాని జ్ఞానేశ్వర్ 71.వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలంలోని ముదిరాజ్ సంఘం భవన్‌లో జరిగింది. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ఈ వేడుకలకు అధ్యక్షత వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు పులి నరసన్న ముదిరాజ్ మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ముదిరాజ్ జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎంతో గొప్పవని అన్నారు. మండల అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేసి, జాతి సమస్యలపై పోరాడి, జాతి జెండాను రూపొందించిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభను గ్రామ గ్రామాన బలోపేతం చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో కొడిమ్యాల పట్టణ అధ్యక్షుడు బల్ల అంకుష్, గుడిపల్లి చిన్న మల్లయ్య, చొక్కాల అంజయ్య, గుడిపల్లి మల్లేశం. ముదిరాజ్ మండల కుల బాంధవులు, సభ్యులు పాల్గొన్నారు.

## అఖండ భజన నిర్వహణ

వాంకిడి, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని శివకేశవాలయంలో శ్రావణ మాసం నాలుగవ సోమవారం సందర్భంగా , తెలిగాండ్ల ఆధ్వర్యంలో అఖండ భజనను నిర్వహించారు. ఈ భజన కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై, మంగళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది.శివ భక్తి పాటలతో శివుని నామస్మరణంతో ఆలయం ప్రాంగణం మొత్తం మార్మోగింది.దతెలిగాండ్ల కులస్తుల పెద్దలు మరియు శివ భక్తులు ఉన్నారు.

## పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఘనంగా టిఎల్ఎం మేలా

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 19:



పెబ్బేరు పట్టణ కేంద్రంలో సహారా ఫంక్షనల్ వేదికగా నిర్వహించిన మండల టిఎల్ఎం మేలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ ఎస్.జయరాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో నిగూఢమైనటువంటి విద్యను వెలికి తీసేందుకు ఈఎఫ్ఎల్ఎన్, టిఎల్ఎం మేళాలు ఉపయోగపడతాయని ప్రదర్శించిన టిఎల్ఎం మేళాలో ఉపయోగించిన బోధన పరికరాలను అన్నింటిని పాఠశాలలో ఉపయోగించినట్లయితే విద్యార్థులో సర్వతో ముఖాభివృద్ధిగా తీర్చిదిద్దోచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు, గుమ్మడం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరసింహారావు, ఉపాధ్యాయులు చిన్న రాములు, దుర్గాప్రసాద్ యాదవ్, దయానంద్, రవికుమార్, వెంకటేష్ , నాగశేషు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పై బిజెపి వైఖరి మార్చుకోవాలి

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 19





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, గత 11 సంవత్సరాల నుంచి ఈ దేశాన్ని పాలిస్తున్నది బిజెపి ప్రభుత్వం మరి 2024లో మరొకసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ని బద్నాం చెయ్యాలనే అక్కసుతోటి మరి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్ విషయంలో అదేవిధంగా రైల్వే లైన్లలో మరి ముఖ్యంగా తెలంగాణ రైతుల పట్ల అణుచిత ధోరణి ప్రదర్శిస్తూ మరి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి అందించాల్సినటువంటి ఎరువులు యూరియా ఏదైతే ఉందో దాన్ని తెలంగాణ రాష్ట్రానికి అడ్డించుకుండా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టించడానికి బిజెపి ప్రభుత్వం పూనుకుంది గత నెల రోజుల నుంచి తెలంగాణ రాష్ట్రంలో వరుణుడు కరుణించి రైతు సోదరులందరు కూడా తమ వరి పొలాలలో నాట్లు వేసుకుంటూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు ఈ సందర్భంలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ముందస్తుగానే రైతు భరోసాలను ఎకరానికి 6000 చొప్పున కల్పించడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అందగా వాళ్లకు ఉండనేటువంటి అక్కాసు తోటి ఈరోజు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతుల పట్ల ఈరోజు అక్కాసు ధోరణి బిజెపి ప్రవర్తిస్తుందని మండి పడ్డారు దానిని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు బిజెపి వారికి ఏదైనా కోపం ఉంటే కాంగ్రెస్ పార్టీపై ఉండొచ్చు మా కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉండొచ్చు కానీ రైతుల పట్ల మీరు వ్యవహరిస్తున్న తీరు అందరి గమనిస్తున్నారు మరి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సింది యూరియాను తీసుకురావడంలో మరి ఇక్కడ దాదాపు 8 మంది ఎంపీలు గెలిచినట్టు పార్లమెంట్లో కనీసం అక్కడ ఉన్నటువంటి వ్యవసాయ మంత్రిగాని అదే విధంగా మోడీని కలిసి తగు చర్య తీసుకోవడంలో విఫలమైతున్నారని దుయ్యబట్టారు వెంటనే వారు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర పదవిలో ఉన్నటువంటి మన స్థానిక ఎంపీ బండి సంజయ్ వెంటనే రైతులకు తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాల్సిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేశారు ఈ రైతాంగాన్ని ఆదుకోవడంలో బిజెపి ప్రభుత్వం జాప్యం జరిగితే ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం కూడా బిజెపి నాయకులను ఎక్కడ తిరగనియ్యమని హెచ్చరిస్తున్నామన్నారు మరి మీరు రావాల్సినటువంటి తెలంగాణ రాష్ట్రానికి కావాల్సింది యూరియాను వెంటనే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేసి మరి వెంటనే తెలంగాణ రాష్ట్రానికి కావలసినటువంటి సరిపడా యూరియాను తీసుకురావాలి అదేవిధంగా ఈ దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ కూడా అగ్రగామిగా ఉంది కాబట్టి యూరియా కొరతా లేకుండా చూడాల్సినటువంటి బాధ్యత మీపైన ఉందని గుర్తు చేశారు, లేని పక్షంలో కచ్చితంగా మిమ్మల్ని ఇక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు, ముఖ్యంగా బండి సంజయ్, కిషన్ రెడ్డి వీరిద్దరూ తెలంగాణ నుండి కేంద్రమంత్రులుగా పనిచేస్తున్నారు కాబట్టి ఇక్కడ రైతులపై ప్రేమ ఉంటే మీరు కచ్చితంగా ఈ రైతుల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తు చేశారు, మరి రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా రైతులకు యూరియా అందుబాటులో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఇయ్యాల్సిన మాట ఇవ్వకపోవడం ఆలోచన కొద్దీ ఈ బీజేపీ ప్రభుత్వం మొండివైఖరి వ్యవహరిస్తుంది ఈ విధంగానే మా తెలంగాణ రాష్ట్ర ప్రజల పట్ల మా రైతుల పట్ల సవతి ప్రేమను ప్రదర్శిస్తే ఖచ్చితంగా మిమ్మల్ని పార్లమెంట్ సాక్షిగా నిలదీస్తామని తెలియజేసుకుంటూ మరి తక్షణమే మీరిద్దరు కూడా నైతిక బాధ్యత వహించి మన తెలంగాణ రాష్ట్రానికి రావాల్సింది ఎరువులు తీసుకురావాల్సిందిగా లేకపోతే మీ పదవులకు రాజీనామా చేయాలని అదేవిధంగా 8 మంది బీజేపీ ఎంపీలను రాజీనామా చేయాలని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏ యం సి డైరెక్టర్ కోటలింగం, ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్ష్మం నాంపల్లి, పార్టీ సోషల్ మీడియా శంకర్, మండల బీసీ యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్లా రాజు గౌడ్, ప్రసాద్ రావు , మల్లయ్య యాదవ్, అజ్మీరా భాస్కర్, కూడెల్లి ప్రవీణ్, టేకుమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకువచ్చింది ఫోటోగ్రఫీబీ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య







-సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

సంగారెడ్డి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

మన జీవితంలో నీ మధుర జ్ఞాపకాలను ఇప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమాన్ని సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ పేపెంట్ ప్రతిబింబం, జీవితకాలం అర్థం ఫోటోగ్రఫీ అన్నారు. ఒక్క ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలను మన ముందు ఉంచుతుందని అన్నారు ఒకే ప్రేమలో భావాలను ఎత్తుపరచగల ఆశక్తి ఫోటోగ్రాఫ్ కి ఉంది సమాజంలో జరుగుతున్న ఘటనలకు ఫోటో ఒక జీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది ప్రతి చిత్రంలోని ఒక ఫేషన్, ఒక సృజనాత్మకత ప్రతిబింబిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్ షాప్ లు నిర్వహించి వారికి ఫోటోగ్రఫీ లోన్ మెలకువలు నేర్పి శాస్త్రీయ పదం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఈజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుంది ఒక ఫోటో మనసులోనూ కదిలించే శక్తిని కలిగి ఉంటుంది విపత్తుల సమయంలో బాధితులు పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజల్లో చైతన్యం పెరుగుతుంది. ఒక ఫోటో మనసులోనూ కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజల్లో స్పందన కలిగించి సాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకి ఉందని పేర్కొన్నారు. శివాజీ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య గారు ప్రత్యక్షంగా ఒక కార్మికురాలుగా పనిచేసి వారికి అండగా నిలిచారని, బీజీ ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ మాట్లాడుతూ,, ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది ప్రతిఘటనను చరిత్రలో నిలబెట్టి మాత్రమే పోషిస్తుందని కొత్త టెక్నాలజీ, పేషంట్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని మీరు సందర్శించి అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, టీజీవో జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, టి యు డబ్ల్యు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు పైసల్, టి యు డబ్ల్యు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరిఫ్, జనరల్ సెక్రెటరీ సత్యం, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాతికేయులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జి పి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్నకు పితృవియోగం

-మృతదేహాన్ని సందర్శించిన పలు పార్టీల నేతలు

దేవరుప్పుల ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):



గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు, కడవెండి గ్రామ కారోబార్ బత్తిని వెంకన్నకు మంగళవారం పితృవియోగం జరిగింది. వెంకన్న స్వగ్రామమైన కడవెండిలో ఆయన తండ్రి బత్తిని యాదయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మోకు కనకారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ హాజరై మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు తాటి పెళ్లి మహేష్ యాదయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళు లర్పించారు. వెంకన్నను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో జిపి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బసవ రామచంద్రం, సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి, నాయకులు కొంగరి సుధాకర్, ఉప్పుల ఐలయ్య, ప్రతాప్, మడికొండ నరసయ్య, ఎల్లయ్య, లావణ్య, సంజీవ, బిఆర్ఎస్ నాయకులు నక్క రమేష్, రఫెల్ రెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఫోరెన్సిక్ మొబైల్ వ్యాన్ ను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ

-ఈ ఫోరెన్సిక్ మొబైల్ వ్యాన్ నేరాలు జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని నిందితులను గుర్తించడంతోపాటు 14 రకాల పరీక్షలు నిర్వహించి సాక్షాదారులను అందజేయడం జరుగుతుందని

-మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు వెల్లడి

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,19 (తెలంగాణ పత్రిక):

నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం మెదక్ జిల్లాకు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుతం అందుబాటులో వున్న





పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనాని మెదక్ జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో పాటు మరో 14 రకాల ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబ్కెల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని తెలియజేసారు.ఈ కార్యాక్రమం లో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ , ఏఆర్ డియస్పి రంగా నాథ్,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ , ఆర్ఐ లు శ్రీరామ కృష్ణ, శైలందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సే కాంపిటీషన్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

-విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన. ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి

నర్సంపేట ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి మండలం దుగ్గొండి నందు టాటా బిల్డింగ్ ఇండియా స్కూల్ ఎస్సే కాంపిటీషన్ 2025 26 పురస్కరించుకొని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు వ్రాయమని విద్యార్థినీ విద్యార్థులను కోరగా విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగింది. ఉత్తమ అభిప్రాయాలు వ్యక్తం చేసినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ ప్రథమ ద్వితీయ తృతీయ




బహుమతులు జూనియర్ మరియు సీనియర్ అంశాల్లో ఇవ్వడం జరిగింది సీనియర్ అంశంలో ప్రథమ బహుమతి కే లోకేష్ పదవ తరగతి విద్యార్థి గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. ద్వితీయ బహుమతి డి దీపిక టెన్త్ క్లాస్ సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగింది తృతీయ బహుమతి బి నాగశ్రీ నైన్త్ క్లాస్ బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది అదేవిధంగా జూనియర్ కేటగిరి నందు కే శ్రీనిధి 8వ తరగతి విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించి గోల్డ్ మెడల్ సాధించగా కే సంజనా ఆరవ తరగతి ద్వితీయ బహుమతితో పాటు సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది తృతీయ బహుమతి ఏ తనై ఏడవ తరగతి బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది ఈ కార్యక్రమంలో టాటా కన్సల్టెన్సీ నుండి ఎం ప్రియాంక వ్యవహరించగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి ఆధ్వర్యంలో కే సుశీల విజయలక్ష్మి సునీత అహ్మద్ సంధ్యారాణి సంధ్యారాణి మహేష్ కిరణ్ కుమార్ రజని జుమ్మిలాల్ లీలావతి కిరణ్ కుమార్ కరుణ శ్రీనివాస్ మధుసూదన్ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

కోదాడ: ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో బాలికలు రక్షణ భద్రత షీ టీం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్, కోదాడ పట్టణ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ సబ్ డివిజన్ షీ టీం అధికారి ఎస్సై మల్లేష్ ఆదేశాల మేరకు వారి సారథ్యంలో అవగాహన కార్యక్రమంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగ కోదాడ షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ. విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చులో పడి తమ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. యువత గంజాయి






మత్తులో పడి దానికి బానిసై తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని.మేసేజ్ ల రూపంలో గాని అసభ్యకరమైన పదజాలంతో దూషించడం, ఫోన్ లు చేసి మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించడం జరిగింది. షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి .మార్కండేయ , ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఉపాధ్యాయురాలు పద్మావతి, షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

-బిఆర్ఎస్ వి రాష్ట్ర నేత కంచర్ల రవి గౌడ్ డిమాండ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 19

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు మంగళవారం గంభీరావుపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న నేటి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు



విద్యార్థులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కరోనా సమయంలో కూడా విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేశారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడుతోంది” అని విమర్శించారు అలాగే గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనల్లో విద్యార్థులు ఆసుపత్రులు పాలవ్వడం, కొంతమంది విద్యార్థులు మృతి చెందడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రిగారిదగ్గరే ఉన్నా ఒకరోజు కూడా విద్యా శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించలేదని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లడమే తప్ప, రాష్ట్ర విద్యా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యారని కంచర్ల రవి గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాపగారి వివంత గౌడ్, హర్షవర్ధన్ గౌడ్, అక్షయ్, నారాయణగౌడ్, సతీష్, ధనుష్, శ్రీకాంత్, విష్ణు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఫోటో వీడియో గ్రాఫర్ సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ జయచింతన్

సదాశివపేట, ఆగస్టు 19, (తెలంగాణ పత్రిక)

పట్టణంలోనీ ఫోటో వీడియో గ్రాఫర్ సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ జయచింతన ఆధ్వర్యంలో186 వ ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను విజయ్ ఫోటో స్టూడియో లో మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బిట్ల రాజు పాల్గొని ఫోటోగ్రఫీ అధినేత లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి సభ్యులతో కలిసిజన్మదిన కేకును కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఫోటో వీడియో గ్రాఫర్స్అందరూ ఐక్యతతో ఉండి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో నూతన టెక్నాలజీ ప్రకారం కెమెరాలను ఉపయోగిస్తూ



ఈవెంట్లు చేయాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకం ప్రవేశ పెట్టడం సంతోషకరమని అట్టి సంక్షేమ పథకంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు సభ్యునిగా చేరి ప్రతి ఫోటో గ్రాపర్ల కుటుంబానికి భరోసాగా ఉండాలని. ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్ కి కుటుంబా భరోసా పథకం తప్పనిసరి. రానున్న రోజుల్లో రాష్ట్ర సంఘం మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వాటిని అర్హులైన ఫోటోగ్రాఫర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫోటో వీడియో గ్రాఫర్ లందరికీ ఫోటోగ్రాఫర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఉపాధ్యక్షులు కరుణాకర్, కాషా సంగమేశ్వర్ ,రుమాండ్ల రాజు, గొల్లపల్లి శ్రీనివాస్, రాఘవేందర్ ,శరత్ ,వీరేశం, అశోక్. మల్లేశం,విజయ్ కుమార్, నరేష్ నాగారం రాము తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది.

# కొడిమ్యాల గుండ్రప్ప శివాలయ అభివృద్ధికి వేములవాడ గ్రామ దాత విరాళం

కొడిమ్యాల, ఆగస్టు 19: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల కేంద్రంలోని పునర్నిర్మాణ దశలో ఉన్న శ్రీ గుండ్రప్ప శివాలయ అభివృద్ధికి వేములవాడ గ్రామానికి చెందిన వేముల రాజు (కీర్తి.శేషులు. వేముల భూమయ్య, అనసూయ దంపతుల కుమారుడు) దాతగా ముందుకు వచ్చారు. ఆయన శివాలయం అభివృద్ధి కోసం రూ. 3,116/- విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వేముల రాజుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దాతగా సహకరించినందుకు పరమ శివుడి ఆశీస్సులు రాజు కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# నిరుపేద విద్య కుసుమానికి సహాయం

ఆగస్టు 19: తెలంగాణ పత్రిక.



తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన నిరుపేద గొర్రెల కాపరి కూతురైన వీరబోయిన వెంకన్న కూతురు త్రివేణి ఇంటర్మీడియట్ “మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థ (%వీజీూదీజఔ=%)” టేకులపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చదివి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచింది. తనకు డాక్టర్ కావాలన్న కోరిక ఉన్న ఆర్థిక ఇబ్బందులు సరైన ప్రోత్సాహం లేక ఇంటి వద్ద ఉండగా. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బాణాల వెంకటరెడ్డి లు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి లి దృష్టికి తీసుకెళ్లగా వారు బాలికను సన్మానించి మంచిగా చదువుకునే వారు డబ్బు లేకుండా చదువు ఆగిపోవద్దని ఆమె డాక్టర్ కావాలనే కలను నిజం చేయాలని హైదరాబాద్ లోని ప్రముఖ కోచింగ్ సెంటర్ లిశ్రీ చైతన్య లో మాట్లాడి ఆమె %చీజుజు శ్రీశీఅస్త్ర్ వతీఎ% కోచింగ్ అయ్యే ఖర్చు సగం బరిస్తానని హామీ ఇచ్చారు. త్రివేణిని బాగా చదువుకొని డాక్టర్ సీటు సాధించాలని అలాగే పది మందికి సేవ చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వీరబోయిన వెంకన్న కందాళ ఉపేందర్ రెడ్డి కి గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లోపలి కోట హనుమాన్ మందిరంలో నవగ్రహ పునః ప్రతిష్ట పూజా కార్యక్రమం రెండవ రోజు



సదాశివపేట,ఆగస్టు 19,(తెలంగాణ పత్రిక)

మంగళవారం నాడు లోపలి కోట హనుమాన్ మందిరంలో ఉదయం 9 గంటల నుండి ఆవాహిక దేవత పూజ అష్టోత్తర శత 108 కలశములతో మహా స్వాపనము, మూల తంత్ర హెూమాలు సాయంత్రం ఐదు గంటల నుండి సామాజిక కుంకుమార్చన (సుహాసినిల చేత ) శయాది వానము, పుష్ప ఫలాదివానము, ధ్యానాదివానము, తదుపరి మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగారం శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ, తాజా మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్, పద్మశాలి కుల బాంధవులు, మునిపల్లి విశ్వనాథం, గాజుల అశోక్, శ్రీనివాస్, శ్రీకాంత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్

-కోడిమ్యాల,పూడూరు,తిర్మలాపూర్

కొడిమ్యాల ఆగస్టు 19. తెలంగాణ పత్రిక.



కోడిమ్యాల, మండల కేంద్రంతో పాటు పూడూరు,తిర్మలాపూర్ రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంలొ భాగంగా మంగళవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు పాత మామిడి తోటల పునరుజ్జీవనం, వాతావరణ బులెటిన్, డిజిటల్ వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వంటివిషయాలపై శాస్త్రవేత్తలు విలువైన సమాచారాన్ని అందించారు.కోడిమ్యాల రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ , పూడూరు రైతు వేదికలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూడూరులోని రైతు వేలమల రామిరెడ్డి. తమ పాత మామిడి తోటల గురించి శాస్త్రవేత్తలతో చర్చించి సాంకేతిక సమాచారం తెలుసుకున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, మండల ఉద్యాన అధికారి స్వాతి, సహాయక వ్యవసాయ అధికారులైన గ్రీష్మ, హార్టీకల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అనిల్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ లకి సన్మానం




కామారెడ్డి, ఆగస్ట్ 19 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఆర్ కె డిగ్రీ కాలేజీ వేదికగా రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఫోటో గ్రాఫర్ లని సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ ప్రత్యేక అతిథిగా వచ్చారు వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది అద్భుతమైన కళ అని ఫోటోగ్రాఫర్ లు కళాకారులకు ఏమి తక్కువ కాదు మన స్మృతులని స్మరించుకోడానికి ఫోటోగ్రఫీ ఒక్కటే ఆధారం అని అలాంటి కళాకారులు సమాజం లో ముఖ్య పాత్ర పోషిస్తారు అని అలాగే ఫోటోగ్రాఫర్ లు సమాజంలో నిత్యనూతనంగా అభివృద్ధి సాధిస్తున్నారు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్, గెస్ట్ అఫ్ హానర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ బాలరాజు, స్టేట్ సభ్యులు నవీన్, జిల్లా అధ్యక్షులు అసం శ్రీనివాస్ పెద్ద ఎత్తున ఫోటోగ్రాఫర్ లు పాల్గొన్నారు..

## డాక్టర్ జవాజి అంజయ్య గౌడ్ కి ఘన సన్మానం

వేములవాడ,ఆగస్టు,19, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణానికి చెందిన జై ఇండియన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత జానపద కళావైభవ సామ్రాట్ అవార్డు గ్రహీత సకల కల వైభవ తపస్వి అవార్డు వచ్చిన సందర్భంగా డాక్టర్ జవాజి అంజయ్య గౌడ్ కు పులి మధుకర్ లాల నగేష్ రెడ్డ వేణి శ్రీనివాసు ఘనంగా సన్మానం చేశారు అలాగే పులి మధుకర్ మాట్లాడుతూ. అంజన్న ఎంతోమందికి అవార్డులు ఇచ్చినటువంటి ప్రతిభవంతులను చేసిన సామాజిక సేవ రంగంలో కళా రంగంలో నాటక రంగంలో ప్రతి ఒక్కరిని గుర్తించి అందజేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు మొన్నటికి మొన్న త్యాగరాజ గాన సభలో లలిత కళ వేదికపై సకలకల వైభవ తపస్వి అందుకోవడం మాకెంతో సంతోషంగా ఉన్నది వారిని ఈరోజు సన్మానం ఘనంగా చేయడం మాకెంతో ఆనందంగా ఉంది. అలాగే ఇంకా మునుముందు కూడా సేవలు చేసిన వారికి కళా రంగంలో వారికి నాటక రంగంలో వారికి ఇంకా ఎంతో మందిని గుర్తించి మరుగున పడ్డ వాళ్లను వారిని గుర్తించి అవార్డులు ఇవ్వాలని కోరుకుంటున్నాం ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని అంజయ్య కి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని తెలిపారు. సన్మాన కార్యక్రమం లో రెడ్డి వేణి శ్రీనివాసు రాజు రవీందర్ రాము మహేష్ సుధాకర్ తదితరులు పాల్గొని ఘనంగా సన్మానం చేశారు.

## కామారెడ్డిలో గణపతి విగ్రహం తరలిస్తుండగా ప్రమాదం

-ఒకరు మృతిమరొకరికి తీవ్ర గాయాలు

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి సిరిసిల్ల రహదారి పై నుండి గణపతి విగ్రహాన్ని పాల్వంచకు తరలిస్తుండగా రోడ్డుకి అడ్డంగా ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లకు తాకి విద్యుదాఘాతానికి గురై ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకెళితే ఆర్మూర్ నుంచి రాజన్న సిరిసిల్లకు భారీ గణపతి విగ్రహాన్ని తరలిస్తుండగా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ స్టేజి వద్ద 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి విద్యుదాఘాతం సంభవించింది. విగ్రహం ఎత్తు ఎక్కువగా ఉండడం వల్ల వైరుకు తగిలి ప్రమాదం సంభవించినట్లు ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. ఈ ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ (19) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సాయి (25) అనే మరో యువకుడికి తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. షాక్ తగిలిన వెంటనే ఇద్దరు యువకులు అపస్మారక స్థితిలో పడిపోయారు. వారిని కాపాడడానికి సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.

## భవిత కేంద్రంలో శిక్షణ శిబిరం

- వైకల్యాలకు సహాయ ఉపకరణల కొరకు దరఖాస్తులు స్వీకరణ

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 19:



మిర్యాలగూడ మండలం లోని భవిత కేంద్రం నందు వివిధ రకాల వైకల్యాలు కలిగిన18 సంవత్సరాల లోపు వారికి, డివిజన్ స్థాయిలో సహాయ ఉపకరణాలు అందించడానికి అసిస్మెంట్ శిబిరం నిర్వహించడం జరిగింది. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వారికి డాక్టర్స్ పరీక్షలు నిర్వహించారు అలాగే వీరికి సహాయ ఉపకరణల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 74 మంది వివిధ వైకల్యాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కోఆర్డినేటర్ కత్తుల రవీందర్ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి ఎంపీడీవో ,ఎంఈఓ లావూరి బాలు వివిధ మండలాల ఐఈఆర్పి లు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు

వేములవాడ, ఆగస్టు,19, తెలంగాణ పత్రిక.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మరపురాని తీపిగుర్తులుగా మిగిలే చిహ్నాలనే ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకుని చిత్రాలుగా అందించి మాచిన్నతనం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్న వీరు ఎన్నో మధురమైన అనుభూతులను అందించే విధంగా ఫోటోలు తీసి అందించారని ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవ సందర్భంగా వేములవాడ



పట్టణ ఫోటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, బాబుజానీ, చల్లా లక్ష్మణ్, నారకట్ల మధు, మరియు మ్యాన భూమయ్య ను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు డాక్టర్. బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఫోటోగ్రాఫర్లను గుర్తించి ట్రస్ట్ ద్వారా సన్మానించడం ఎంతో ఆనందంగాఉందనీ, నాటి ఫోటోగ్రఫీ విలువలు నేడు లేవని ఆరోజుల్లో ఫోటోగ్రాఫరును ఒక కుటుంబ సభ్యునిగా గుర్తించేవారని, ఇప్పుడున్న టెక్నాలజీ అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక మొబైల్ ఫోనులతో ఫోటోలు దిగుతూ ఉన్నారని, దాంతో ఫోటో గ్రాఫర్ల జీవన విధానం కష్టతరంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, తోట రాజు, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, పసుల శ్రీధర్, సగ్గ రాహుల్ మరియు సీనియర్ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# పాఠశాల బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

-స్కూల్ బస్సుకు సీసీటీవీ కెమెరాలు ఉండాలి.

-వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు19:

వనపర్తి జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని ప్రవేట్ స్కూలు బస్సుల డ్రైవర్లకు జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సులలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని ఎస్పీ పేర్కొన్నారు. పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి, విద్యార్థులను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి, బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి. విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్త వహించండి. బస్సు పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయంగా ఏర్పాటు చేయాలి. బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి. టైర్లు, బ్రేక్లు, ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని యాజమాన్యంకు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి. విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి. విద్యార్థులు మీ బస్సులో





సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి. మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉంచుకోవాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి. సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి. విద్యార్థులతో ఓపిక, సహనంగా ఉంటూ మంచి ప్రవర్తనతో ఉండండి. పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి. మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి. బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి. ఈ సూచనలను అనుసరించడం ద్వారా, మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు, విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు.

-రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై నమోదుచేయు కేసులు శిక్షలు:

-అతివేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి గురి చేయడం వలన

-మరణం సంభవిస్తే-106(1) బిఎన్ఎస్ [304-A ఐపీసీ]

-సిగ్నల్ జంప్ చేసిన సందర్భం, రాంగ్ రూట్ లో వెళ్ళిన సందర్భంలో మరణం సంభవిస్తే

-బలమైన సందర్భంలో - 105 బిఎన్ఎస్ [304 (ii) ఐపీసీ]

-అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపి ఒక వ్యక్తికి:

-సాధారణ గాయాలు అయిన సందర్భంలో - 125(ఎ) బిఎన్ఎస్ [337 ఐపీసీ]

-బలమైన గాయాలు అయిన సందర్భంలో -125(బి) బిఎన్ఎస్ [338 ఐపీసీ]

-పట్టణ ప్రాంతంలో, రద్దీ ప్రదేశాలలో, సాధారణ సమయంలో అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపినచో

-సాధారణ గాయాలు అయిన సందర్భంలో -125 బిఎన్ఎస్ [336ఐపీసీ ]

-బలమైన గాయాలు అయిన సందర్భంలో -281 బిఎన్ఎస్ [279ఐఐపీసీ]

-డైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే-3 ఆర్/డబ్ల్యూ 181 ఎంవీ యాక్ట్

-మద్యం తాగి వాహనం నడినట్లయితే -185 ఎంవీ యాక్ట్

-ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపినట్లు అయితే-196 మోటార్ వాహనాలు చట్టం ప్రకారం శిక్షలకు అర్హులవుతారని ఎస్పీఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది స్కూల్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి

-అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఖమ్మం /స్టాపర్

పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారుకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని, పాడి పశువుల కొనుగోలు కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, పాడి పశువుల కొనుగోలు, రవాణా, భీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలలో పాటించాల్సిన విధానాలపై చర్చించి, పలు సూచనలు చేశారు.పాడి పశువుల పంపిణీతో పాటు అవసరం, అవకాశం ఉన్న చోట ఉపాధి హామీ పథకం నిధులు




వినియోగించుకుంటూ పశువుల షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఉన్న వాతావరణంకు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల వారీగా లబ్దిదారుల కేటాయింపు, జాయింట్ ఖాతా ప్రారంభం.నిర్దేశిత లక్ష్యం ప్రకారం పూర్తి కావాలని అన్నారు. పశువుల కొనుగోలు పూర్తయిన తర్వాత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో లబ్ధిదారులకు ఎక్కడి నుంచి పాడి పశువులు కొనుగోలు చేయాలి అనే అంశం ఫైనల్ చేయాలని అన్నారు.పాడి పశువుల కొనుగోలు 2 నుంచి 3 రోజులు పట్టే అవకాశం ఉన్నందున, అక్కడ వసతి సౌకర్యాలను ముందస్తుగానే ప్లాన్ చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు జియో ట్యాగ్ వేయాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని, కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నుడా ఛైర్మన్ కేశ వేణు బర్త్ డే - బింగి మధు సేవా కార్యక్రమాలు

-రక్తదానం చేసి నిత్యావసరాలు పంపిణీ చేసిన శంభుని గుడి చైర్మన్

నిజామాబాద్ బ్యూరో - ఆగస్టు 19, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ అర్బన్ డెవలపమెంట్ అథారిటీ - నుడా ఛైర్మన్ నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంభుని గుడి చైర్మన్ బింగి మధు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు..ముందుగా కేశ వేణు జన్మదినం సందర్భంగా శంభుని గుడి చైర్మన్ బింగి మధు కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి గుడిలో అభిషేక పూజలు చేయడం జరిగింది.. కేశ వేణు ఆయుష్ఆరోగ్యాలతో ఉండాలని శివుణ్ణి వేడుకున్నారు.. తర్వాత నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీలో మధుతో పాటు పలువురు రక్తదానం చేశారు.. అనంతరం పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు..









PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కెబుల్ వైర్లవల్ల వల్ల ప్రమాదాలు

**-సి ఎం డి కర్నాటి వరుణ్ రెడ్డి.**

కామారెడ్డి, ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక)

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (టీజీ ఎన్ పీడీసీఎల్) కార్పోరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్ హన్మకొండ లో నేడు సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 16 సర్కిళ్ల ఎస్ ఈ .డి. ఈ ఆపరేషన్,డి ఈ .టెక్నికల్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నుంచి పోల్ ల పైన ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు విన్నవించిన పట్టించుకోవడం లేదని విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని అందుకు అనుగుణంగా కేబుల్ వైర్లు రి-అలైన్మెంట్ చేసుకోవాలని లేని యెడల తొలగించాలని 16 సర్కిళ్ల ఎస్ .ఈ లను ఆదేశించారు. గుత్తులుగా కేబుల్ వైర్లు ఉండటం చేత ప్రమాదాలు జరుగుతున్నాయని మొదట ప్రజల



భద్రత ముఖ్యమని పేర్కొన్నారు చక్కగా ఒక పద్ధతి ప్రకారం కేబుల్ వైర్లు అమర్చుకోవాలని సూచించారు లేని యెడల తొలగించాలని స్పష్టం చేశారు . అలాగే వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించాలని ప్రమాద భరితంగా ఉన్న లైన్ ల క్లియరెన్స్ చేపట్టాలని అన్నారు . రోజు రోజు కు విగ్రహాల ఎత్తు పెంచి విగ్రహాల తయారు చేస్తున్నారని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎత్తు గల విగ్రహాల తరలింపు సమయంలో లైన్లకు తగలకుండా లైన్ ల డిస్ - కనేకనెక్షన్ చేయాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దుర్గ మాత పండుగ కూడా త్వరలో వస్తుంది కనుక జాగ్రత్త వహించాలని అన్నారు . వినాయక నిమజ్జన రూట్ లన్ని తనిఖీ చేపట్టాలని అన్నారు . రూట్ క్లియరెన్స్ ఉండేలా ఇప్పటినుండే సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాలు పెట్టె సభ్యులతో మాట్లాడి విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని 16 సర్కిళ్ల ఎస్ .ఈ ల కు చెప్పారు. అందరి సమన్వయంతో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వివరిస్తూ పండుగలను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో 16 సర్కిళ్ల . ఎస్ ఈ డి ఈ ఆపరేషన్, డి ఈ టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు .

# నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

**-ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను పరిశీలించిన కలెక్టర్**

**-ప్రస్తుత నీటి నిల్వ, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర అంశాలను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి , ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక )

ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅంతర్గాం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత? వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా





ఉండాలని, పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్కాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలోలి నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. సత్యనారాయణ, డీఈ బుచ్చి బాబు, శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్, ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కావేరి సీడ్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు**

హుజురాబాద్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)

కావేరి సీడ్స్ యజమాని భాస్కర్ రావు మరియు అతని యొక్క కావేరి సీడ్స్ కంపని పైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కావేరీ సీడ్స్ మేల్ ఫిమేల్ (హైబ్రిడ్) వరి ధాన్యాన్ని కావేరి సీడ్స్ కంపెనీ యొక్క ఆర్గనైజర్ల ద్వారా గ్రామాలలో రైతులకు వేలాది ఎకరాల వరి సీడ్ ఇవ్వడం జరిగిందని, సీడ్ ఇచ్చే సమయంలో ఆర్గనైజర్లు మరియు కంపెనీ ప్రతినిధులు గ్రామాలల్లోకి వచ్చి రైతులకు కంపెనీ చెప్పే దిగుబడి రానట్లయితే ఒక ఎకరాకు 75 నుండి 85 వేల రూపాయల వరకు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారని కొన్ని ప్రాంతాల్లో ఆర్గనైజర్లు రైతులకు బాండ్ పేపర్లు కూడా రాసి ఇచ్చారు కాని అనేక మంది రైతులకు వెలాది ఎకరాలల్లో కంపెనీ వాళ్ళు చెప్పిన దిగుబడి రాలేదని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయిన రైతులకు మూలిగే నక్క మీద తాడిపండు పడ్డ చందంగా కంపెనీ ప్రతినిధులు మరియు ఆర్గనైజర్లు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 1ఎకరానికి 75 నుండి 85 వేల రూపాయలు వరకు ఇవ్వవలసి ఉండగా ఐదు నెలలు గడిచినప్పటికీ డబ్బులు ఇవ్వకుండా రైతులను ఆర్గనైజర్ల ఇండ్ల చుట్టు తిప్పుకుంటున్నారని సంపత్ రావు మండిపడ్డారు.వేల రూపాయల పెట్టుబడులు పెట్టి దిగుబడి రాక అప్పుల పాలైన రైతుల పట్ల కావేరి కంపెనీ యాజమాన్యం మరియు ఆర్గనైజర్లు వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనియమని అన్నారు. ఆర్గనైజర్ల ఇండ్ల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయిన రైతులు గత్యంతరం లేక నిన్న శంకరపట్నం మండలంలోని మొలంగూర్ క్రాస్ రోడ్ దగ్గర ఉన్న కావేరి సీడ్స్ కంపెనీ ముందు వందలాది మంది రైతులు వర్షంలో గంటల పాటు ధర్నా చేశారని, అయినప్పటికీ కనికరం లేని కావేరి సీడ్స్ యజమాన్యం అక్కడకు వచ్చి రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమని సంపత్ రావు ఆక్రోసించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న, ప్రభుత్వ అధికారులు కాని కాంగ్రెస్ నాయకులు కాని



పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో రైతులను తీవ్రంగా దగా చేసి కోట్లాది రూపాయలు దండుకున్న కావేరి సీడ్స్ యజమాన్యం, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ పెద్దల అండదండలతో రైతులను మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు కావేరి సీడ్స్ యజమాన్యం చెప్పిన అగ్రిమెంట్ ప్రకారం వెంటనే డబ్బులు ఇవ్వాలని లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి కావేరి సీడ్స్ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని సంపత్ రావు హెచ్చరించారు.

## తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర....మాజీ సర్పంచ్ గూడూర్ ఎల్ ఎన్ రెడ్డి

ఆమనగల్లు ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి( ఎల్ ఎన్ రెడ్డి)తెలిపారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ఉదయం ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని, గ్రామ





ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. దేవాలయం దగ్గర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 5,000/- ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య, మంకీ శ్రీను, శ్రీరాములు,కంద నర్సింహ, జంగయ్య,రెపని యాదయ్య, బోసు వెంకటేష్, మంకీ మహేష్, ముస్లి మహేష్, చంద్రయ్య,సిద్దిగారి వెంకటేష్,సిద్దిగారి సురేష్, ప్రశాంత్, రాము, నాగార్జున, కరుణాకర్, శ్రీశైలం, పుల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – మదన్ మోహన్ నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చూడని అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కేవలం 20 నెలల్లోనే సాధ్యమైంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ నియోజకవర్గంలో భాగస్వాములు కావాలని, ప్రజల సేవలో మదన్ మోహన్ తో కలిసి పనిచేయాలని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ రఫీయుద్దీన్, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం యాదవ్, మాజీ ఎంపిపి సంగయ్య, దేవేందర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ప్రభాకర్ ను సన్మానించిన మాజీ జెడ్పీటిసి సభ్యులు తిరుమల గౌడ్

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డికి చెందిన న్యాయవాది రాజగోపాల్ కుమార్తె నిశ్చి తార్థానికి మంగళవారం కామారెడ్డికి వచ్చిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం మధుసూదన్ ఉన్నారు.



## పాము కాటు వ్యక్తికి పరామర్శ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

ఆమనగల్లు ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కేశని యాదయ్య సోమవారం సాయంత్రం వ్యవసాయ పొలంలో పాము కాటుకు గురయ్యాడు. పాము కాటుకు భయపడకుండా



ధైర్యంతో పామును చంపి, వెంట పామును తీసుకొచ్చి గ్రామంలో డాక్టర్లకు చూపించాడు. ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక డాక్టర్లు సోమవారం రాత్రి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రికి పంపారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో కేశని యాదయ్యను కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి) పరామర్శించారు. యదయ్యతో మాట్లాడి పాము కాటు సంఘటన విషయం తెలుసుకున్నారు. పాముకాటు జరిగినప్పుడు భయపడకుండా ఉన్న యాదయ్య ధైర్యం గొప్పదని అన్నారు. అందుబాటులో ఉన్న డాక్టర్లను యాదయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయం ఏమీ లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు తెలిపినట్లు తెలియజేశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరినట్లు తెలిపారు. పాముకాటుకు గురైన వ్యక్తి భయపడకుండా ధైర్యంగా ఉండడం చాలా ముఖ్యమని అన్నారు. రైతులు వ్యవసాయ పొలాలలో పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కడ్తాల్ మండల కేంద్రంలో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఈ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి సరైన ఏర్పాట్లు చేయాలని కోరారు.

## ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు



కామారెడ్డి, ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సదాశివనగర్ మండల యూనియన్ సభ్యులు ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె కి కొబ్బరికాయ కొట్టి పూలమాలయ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు లడ్డు ప్రధాన కార్యదర్శి రాజు కోశాధికారి శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు దీకొండ శ్రీధర్ సాయిబాబా వేణు శ్రీకాంత్ రెడ్డి ప్రశాంత్ వంశీ రవితేజ సాయి పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఆశల సౌధం అరచేతిలో వైకుంఠం






మణుగూరు ఆగష్టు 19, తెలంగాణ పత్రిక.

సగటు జనం ఆశల సౌధం లో విహరిస్తోంది.. అయ్యేది కాదు పోయేది కాదు. అయినా ఆశలు రేకెత్తిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సోషల్ మీడియాలో ప్రచారాలు మనిషిని కోరికల వైపు నెడుతోంది. గత రెండు మూడు రోజులుగా పాత నాణేలు(పైసలు) లేదా నోట్లు లక్షల్లో విలువ చేస్తున్నట్లు విస్తృత ప్రచారం సాగుతోంది. సెల్ ఆన్ చేస్తే అవే ప్రచారాలు. మనిషిని ఊహా లోకంలోకి నెట్టేస్తున్నాయి. ఈ నాణేనికి ఇంత, ఆ నోటుకు ఇంత ఇస్తాం ఇంకా నేరుగా ఇంటికొచ్చి ఇస్తామని చెబుతుండటంతో "హమ్మయ్య" నిజంగా ఇదే నిజమైతే అప్పులు తీరుతాయి. భూమి కొనుక్కొని ఎంచక్కా ఇల్లు కట్టుకోవచ్చు" అని కొందరు ఆశావహులు ఉవ్విళ్లూరుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అభాగ్యులు .మనసులోని మాటను కూడా బయటికి చెప్పలేక వ్యక్తిగత స్వార్ధన్ని చాటుకుంటున్నారు. కాలం చెల్లిన నాణెం, పాత నోట్లకు లక్షల్లో విలువ పలుకు తుండటంతో ఇదేదో బాగానే ఉందని ఎవరికి వారు వాటి సేకరణ కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. అంతేకాదు కొందరు వాటి కోసం సదరు వ్యక్తి ని బోల్తా కొట్టించి అంతో ఇంతో చేతిలో పెట్టి వాటిని తెచ్చుకుంటున్నట్లు తెలిసింది. పాత నాణేలు, నోట్ల సేకరణ విషయంలో చాలా వరకు జనం తల మునకలవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ లో ఈ ప్రచారం చక్కర్లు కొడుతోంది. ఇదిలావుంటే ప్రచారాలు గుప్పిస్తున్న కొందరు సంప్రదించాల్సిన నెంబర్లు అంటూ సెల్ నెంబర్లు కూడా ఇస్తున్నారు. దీనితో ఎవరైనా ఫోన్ చేస్తే సమాధానం రాదు. స్విచ్ ఆఫ్, ప్రస్తుతం ఈ నెంబర్ పనిచేయడం లేదు వంటి సమాధానంతో సదరు ఆశావహులపై చన్నీళ్ళు చల్లినట్టవుతోంది. ఎక్కడ కూడా ఏ ఒక్కరు కూడా ఫలితాలు పొందిన దాఖలాలు లేవనే ప్రచారం జరుతోంది.

## నగరంలో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించాలని

-డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం...

-తక్షణమే ఆదేశాలు అమల్లోకి తీసుకు వచ్చిన..విద్యుత్ శాఖ..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్19తెలంగాణ పత్రిక :



విద్యుత్ కేబుల్ వైర్లు యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని అధికారులకు ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి.అనుమతి లేకుండా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుంటే కఠిన చర్యలు.ఏడాది సమయం ఇచ్చిన ఆపరేటర్లు స్పందించలేదు.ప్రజల ప్రాణాలతో చెలగాటం సరైంది కాదు అన్ని తెలియజేస్తూ, తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండి కి ఆదేశాలు జారీ చేశారు. పైఅధికారుల సూచనల ప్రకారం,సికింద్రాబాద్ సర్కిల్ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలను పాటిస్తూ,తక్షణంమే వివిధ ప్రాంతాల్లో స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లను తొలగించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సికింద్రాబాద్,బోయిన్ పల్లి డివిజన్ అధికారులు,ఏఈ,ఏడిఈలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా తో పెట్టుబడి తక్కువ పైరు ఆరోగ్యం రైతుకు అధిక లాభాలు

మండల వ్యవసాయ శాఖ అధికారి- సైదా నాయక్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 19:

మిర్యాలగూడ మండల పరిధిలోని పలు ఎరువుల షాపులను సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారి సైదా నాయక్.నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ న్యానో యూరియా వల్ల భూసారం పెరుగుతుంది ఉన్నత్రజని వినియోగ శాతం అధికంగా ఉంటుందని మొక్క దాన్ని సులభంగా తీసుకొని ఆరోగ్యంగా చీడపీడలకు తట్టుకునే స్వభావంతో ఉంటుందని అధిక పిలకలు వచ్చి పైరు ఆరోగ్యంగా ఉంటుందని రైతులకు తక్కువ ఖర్చుతో యూరియా సమస్యను తీరుతుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు సోదరులందరూ గ్రానులర్ రూపంలో ఉన్న యూరియాకు బదులు నానో యూరియా నానో డీఏపీ వాడుకుంటూ పంట పెట్టుబడి తగ్గించుకోవాలని ఈ యొక్క నానో యూరియాను మరియే ఇతర పురుగుమందులతోనూ కలిపి పిచికారి చేసుకుంటే అధిక లాభం ఉంటుందని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ లు గోపి, షఫీ ,రమేష్ ఆఫ్రిన్ బిందు రైతులు ఉన్నారు.

# ఫోటో గ్రాఫిని కళా గా మార్చిన ఇరుకుల్ల

-రైతు భరోసా యువ వికాసం ఫోటోలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు

-ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఇరుకుల్ల వీరేశం

-ఇరుకుల్ల ప్రయాణం ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ శిఖరాలకు అవార్డుల సోపానం

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 19( తెలంగాణ పత్రిక )




ఒక యువకుడిలో సరదాగా ప్రారంభమైన ఫోటోగ్రఫీ హాబీ సొంత నైపుణ్యంతో ప్రొఫెషనల్ గా మారి జీవనాధారంగా నిలిచింది. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీని హాబీగా ప్రారంభించి స్వంత నైపుణ్యంతో అనేక సుందర ఛాయాచిత్రాలను సృష్టించి వివిధ్ ఫోటోగ్రఫీ పోటీలకు పంపించి ఎన్నో అవార్డులను గెలుచుకున్నాడు. అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సైతం కైవసం చేసుకున్నారు. 2022 లో ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్) వారు అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా ఇందులో 27 దేశాలు పాల్గొన్నాయి. భారతదేశం తరపున ఈ పోటీలో ఆన్ లైన్ లో పాల్గొన్న ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో ప్రింట్ కలర్ విభాగంలో 8 అవార్డులను సాధించారు. 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏదో ఒక అవార్డును సాధించారు. ఫోటోగ్రఫీని ప్రాణంగా భావించే వీరేశం, గిరిజనుల అందాలను చిత్రీకరించడానికి అరకులోయ, ఒడిస్సా, వినాయక నిమజ్జనం దృశ్యాల కోసం మహారాష్ట్ర, హిమాలయాల సౌందర్యం ఒడిసి పట్టడానికి జమ్మూ కాశ్మీర్ లాంటి వైవిధ్య భరితమైన ఎన్నో ప్రాంతాలను సొంత డబ్బులు వెచ్చించి అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి పర్యటించారు. అక్కడి అందాలను తన కెమెరాల్లో బంధించి ఎన్నో విలువైన ఛాయాచిత్రాలను ఆవిష్కరించారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరుకుల్ల వీరేశం కు కేటగిరి రాజీవ్ యువ వికాసంలో తృతీయ బహుమతి మరియు కేటగిరి రైతు భరోసా లో కన్సోలేషన్ బహుమతి లభించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను పోటీ నిర్వహించగా అందులో రాజీవ్ యువ వికాసం ఫోటోకు తృథియ బహుమతి %ధ% రైతు భరోసా ఫోటోలు ఎంపిక చేశారు. ఈ బహుమతిని మంగళవారం హైదరాబాదులోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హోటల్ లో సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీరేశం అవార్డు అందుకున్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన వీరేశం.. సునిశిత దృష్టితో ప్రకృతి అందాలు, గిరిజన జీవితాలు, సంస్కృతి సంప్రదాయాలు పరిశీలించి తన కెమెరాలతో బంధించి చూపర్లను సమ్మోహిత పరుస్తున్నాడు.అతని ప్రతిభకు లభిస్తున్న పురస్కారాల పట్ల ఫోటోగ్రఫీ అభిమానులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్

కామారెడ్డి ,ఆగష్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో మాచారెడ్డి మండలం మండలం లో ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో విస్తారంగా కామారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మాచరెడ్డి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్ అన్నారు, మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు,చేరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్న క్రమంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని రైతులు పొలాల్లోని విద్యుత్ స్తంభాలను మోటార్లను తాక వద్దని తడి స్తంభాలను మోటార్లను తాకడం వలన విద్యుత్ షాక్ కు గురియ్యే అవకాశాలు చాల ఉంటాయని ఆయన పేర్కొన్నారు,రాబోయే రెండు రోజుల్లో బారి వర్షం సూచన ఉన్నందున మాచరెడ్డి మండల వివిధ గ్రామాల ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో భవనాలలో ఉండవద్దని తక్షణ సహాయం కోరకు ఉన్నత అదికారులకు సమాచారం చేరవేస్తే వారు సహాయక చర్యలు చేపడతారని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా పట్టణ మండల ప్రజలు అవసరమైతె తప్ప వర్షంలో బయటకు రావద్దని తగు జాగ్రత్తలు తీసుకోని అప్రమత్తంగా ఉండాలని కోరారు ముఖ్యంగా పశువులను కరెంటు స్తంభాలకు ట్రాన్స్ ఫార్మర్ లకు దూరంగా కట్టివేయాలని రైతులు పోలాల వద్దకు వేళ్లేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అజ్జుబాయ్ తెలిపారు

## వనపర్తి జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు ప్రజలు అప్రమత్తమై ఉండాలి

-లోతట్టు ప్రాంతాల ప్రజలను సుతక్షిత ప్రాంతాలకు తరలించండి

-వనపర్తి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విజయి0దిర బోయి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగష్టు 19:




వనపర్తి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు పొంగి పోరులుతున్నందున ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండాకట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విజయి%శీ% దిర బోయి అధికారులను ఆదేశించారు సరళ సాగర్ రామన్ పాడ్ ప్రాజెక్టును సందర్శించి సైపాన్ గేటు ద్వారా వరద ఉదృతిని పరిశీలించారు. సరళ సాగర్ వరదఎక్కడి నుండి. వస్తుంది ప్రాజెక్టు నుండి వెళ్తున్న నీరు ఎక్కడికి చేరుతుంది. ప్రమాదకర కాజ్ వేలు, కాలువలు ఎక్కడికిఅక్కడే పొంగి పోరులుతున్నాయి. ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు. వరసగా ఎడతెరిపిలేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు. శిథిల అవస్థలో ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విజయందిర బోయి. వనపర్తి జిల్లా అదునపు( రెవెన్యూ) కలెక్టర్ కిమ్యానాయక్. వనపర్తి జిల్లా జెడ్పిసి ఈవో ఇన్చార్జ్ లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి, వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఎస్పీ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్.ఈ.చంద్రశేఖర్, ఈఈ.జగన్మోహన్ తహశీల్దార్ జె.కె.మోహన్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోండి

ఆమనగల్లు ఆగష్టు 19 తెలంగాణ పత్రిక




గణేష్ మండపాల ఏర్పాటు, ఊరేగింపులకు ఆన్ లైన్ లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెబ్ సైట్ లింక్ https://policeportal.tspolice.gov.in/ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపానికి సంబంధించిన సమాచారం, నిర్వాహణ కోసం మాత్రమేనని తెలిపారు. ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు కొన్ని నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని, ముఖ్యంగా మండపాల ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారి అనుమతులు తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇన్స్పెక్టర్ సూచించారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని, మండపాలను ప్రజా రవాణా, అత్యవసర వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. మండపాల కమిటీల వివరాలు, బాధ్యులు వివరాలు, ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో, శోభాయాత్ర లో డీజే లను వాడరాదని, ప్రతి మండపంలో ఒక వాలంటీర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలకు ముందస్తు జాగ్రత్తగా రెండు బకెట్ల నీరు నిల్వ ఉంచాలని, మద్యం సేవించడం, పేకాట, అసభ్యకరమైన నృత్యాలు, అన్య మతస్తులను కించపరచడం, ప్రసంగాలు, పాటలు పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పోలీస్ అధికారులు మండపాలను సందర్శించడానికి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేయడానికి విధిగా ఒక నోట్ బుక్ ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదని, ఎలాంటి సందేహాలు, అనుమానాలు వచ్చినా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712663339, లేదా 100 కు డయల్ చేయాలని కోరారు. ఈ సమాచారం గణేష్ ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల కోసమేనని భావించాలని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మట్టి గణపతే మహా గణపతి

-సిజిఆర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వెభినార్ కు మేకపోతున్న భవ్య శ్రీ ఎంపిక.

(తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద ఎంపిక చేసిన 13 జిల్లాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న ఈ రాష్ట్రస్థాయి వెభినార్ లో భవ్య శ్రీ అద్భుతంగా మాట్లాడి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి అభినందనలు పొందింది. అదేవిధంగా ఈ రాబోవు వినాయక చవితిని పర్యావరణహితంగా, మట్టి గణపతులను మాత్రమే వాడుతూ ఎలా నిర్వహించాలో తెలపడమే కాకుండా, ప్రత్యక్షంగా సైన్స్ ల్యాబ్ లో మట్టి విగ్రహాలను తయారు చేస్తూ చూపించడం ద్వారా, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జూరీ మెంబర్స్ అందరి అభినందనలు పొందింది. ఈ సందర్భంగా తయారుచేసిన ఈ మట్టి విగ్రహాలు అన్నింటిని గ్రామములో ప్రజలకు ఉచితంగా పంచుతానని, నాతోటి విద్యార్థులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అందరికీ కూడా ఈ మట్టి విగ్రహాలు పంచుతూ, రాబోవు వినాయక చవితికి మట్టి విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని సందేశాన్ని నా తరపున వివరిస్తానని భవ్యశ్రీ తెలిపింది. ఈ రాష్ట్రస్థాయి వెభినార్ కు ఎంపిక కావడం మరియు ఈ మట్టి విగ్రహాల తయారీని ప్రత్యక్షంగా చేసి చూపించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు అందించిన నా సైన్సు ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి మరియు తెప్పల్లి శ్యామ్ కుమార్ సార్లకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపింది. ఈ రాష్ట్రస్థాయి వెబినారులో పాల్గొన్న భవ్యశ్రీని ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-సిఐటియు వసపంగు వీరన్న

(తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఆశ వర్కర్ల సమస్య పరిష్కారం కోసం ఆశా వర్కర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రభుత్వ ఆసుపత్రి నందు ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్య అధికారిని డాక్టర్ వసుంధర గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అనంతరం ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ వశపంగు వీరన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా మూడు సంవత్సరాల లెప్రసీ సర్వే బిల్లు ఇవ్వకుండా ఆశా వర్కర్ల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఆశ వర్కర్ల పనితీరును మెచ్చుకుంటూనే వారికి ఇచ్చిన వాగ్దానాల అమలుపరచటంలో కుచ్చుటోపి పెడుతుందని ఇది సరైన పద్ధతి కాదని దీనికి నిరసనగా ఆశ వర్కర్లందరూ రాష్ట్రవ్యాప్తంగా దశల వారి పోరాటాలకు సిద్ధమవుతున్నారు ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రి సుబ్లేడ్ వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు 25వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుంది. మరియు సెప్టెంబర్ 1 వ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆశ వర్కర్లకు వేతనాలు ఇవ్వలేదని దీనివలన ఆశలు పనిచేయలేక కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని బాధపడుతున్నారని ఈ విషయాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చిన వాగ్దానాల మేరకు 18 వేల రూపాయలు ఫిక్స్డ్ వేతనం కేటాయించాలని ఆశ వర్కర్ మరణిస్తే 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న బిల్లులు మొత్తం ఏకకాలంలో చెల్లించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఆశ వర్కర్లు భారీ ఎత్తున పోరాటాలు నిర్వహించి తమ హక్కులు సాధించుకోవడంలో వెనకాడబోమని ఈ సందర్భంగా ఆశా వర్కర్లందరూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మోటమర్రి నాగేంద్ర కూరపాటి లత తిమ్మిడి సైదమ్మ ఏ అరుణ దోమల సత్యవతి లక్ష్మి అరుణ బి లీల పూలమ్మ స్వాతి పుష్పలత ఉమా లావణ్య సుకన్య సుజాత తదితరులు పాల్గొని జయప్రదం చేశారు

# ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్-బిజెపి దిష్టిబొమ్మల దగ్ధం

హుజురాబాద్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)

ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వెంకట స్వామి ఆదేశాలు మేరకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది..ఈ నిరసనలో భాగంగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆర్ఎస్ఎస్-బిజెపి దిష్టిబొమ్మలను, ఎన్ సి ఈ ఆర్ టి వక్రీకృత మాడ్యూల్స్‌ను దహనం చేసి వ్యతిరేకం తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్-బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్ సి ఈ ఆర్ టి ఇటీవల విడుదల చేసిన కొత్త చరిత్ర మాడ్యూల్‌లో భారతదేశ చరిత్రను వక్రీకరించి, పాక్షికంగా చూపించడం విద్యార్థుల సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని ఎన్ సి ఈ ఆర్ టి వెంటనే ఈ పాక్షిఎన్ సి ఈ ఆర్ టిక, ద్వేషపూరిత మాడ్యూల్స్‌ను ఉపసంహరించాలి. చరిత్రలో వాస్తవాలను మాత్రమే బోధించాలి అలాగే ఏ రాజకీయ పార్టీ సిద్ధాంతాలను బలవంతంగా రుద్దకూడదు.అంతే కాకుండా విద్యార్థుల భవిష్యత్‌తో ఆర్ఎస్ఎస్-బిజెపి రాజకీయాలు ఆడకూడదని హెచ్చరించారు.ఇది కేవలం పాఠ్యపుస్తకాల సమస్య కాదు, ఇది భవిష్యత్ తరాల మనస్సులను విషపూరితం చేయడానికి బిజెపి-ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్ర.విద్యార్థులు దీన్ని సహించరు. దేశానికి నిజమైన చరిత్ర బోధించాలి, తప్పుడు ప్రచారంతో కొత్త తరం మోసపోవడానికి మేము వీలు ఇవ్వం. ఆర్ఎస్ఎస్-బిజెపి నేడు పుస్తకాలతో ఆడుకుంటే, రేపు విద్యార్థుల ఆలోచనలను కూడా కట్టిపడేయాలనుకుంటుంది. ఎన్ ఎస్ యు ఐ దీన్ని అడ్డుకుంటుంది అనితెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, నాయకులు అజ్మత్,సమీర్, జియఉల్ అలీ, చరణ్, బబ్లు , శ్రీనాథ్, కిరణ్, సురేష్, అనిల్, రాజేష్ మరియు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు...



# 25న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయండి

-ముఖ్య అతిథి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

-షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి(ఎస్సి హెచ్ పి ఎస్) బొమ్మెర శ్రీనివాస్ మాదిగ

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు.ఈనెల 25 న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని వెల్లడించారు.
ఈసమావేశానికి ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారి గారి ప్రీతం పాల్గొంటారని వెల్లడించారు. ఉద్యమంలో కలిసివచ్చే ఉద్యమకారులు,ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాల పెద్దలు,మేధావులు, విద్యావంతులు,యువకులు కళాకారులు,గతంలో ఏజెన్సీ మండలాల్లో జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా పదవులు అనుభవించిన మాజీ ప్రజా ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ భూభాగంలో స్థానికంగా నివసిస్తున్న ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన రాజకీయ రిజర్వేషన్ తో పాటు నివాసముంటున్న ఇంటిపైన, సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించాలని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు అభివృద్ధిలో వెనుకబడ్డ నిరుపేదలై ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్,ఏ ప్రవీణ్ కుమార్,కండే రాములు,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకులు మ్యాచెస్,మాదిగ ఐక్య సంఘాల వేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు,రాజయ్య, సిహెచ్ గోపికృష్ణ,కుంపటి నాగరాజు,బి శివ,ప్రకాష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో (బుధవారం) విద్యాసంస్థలకు సెలవు

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి ఆగస్టు 19 తెలంగాణ పత్రిక



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రేపు (బుధవారం) నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు.రేపు (ఆగస్టు 20) జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎత్తైన గణేష్ విగ్రహాలు తరలించే ముందు జాగ్రత్త

-కరెంటు తీగల నుండి జాగ్రత్తలు పాటించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి.

-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్

సూర్యాపేట : ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక )



ఎత్తైన గణేష్ విగ్రహం పెడుతున్నాము, ఉత్సాహం విషాదం కావద్దు అశ్రద్ధగా ఉండొద్దు, ఎత్తైన గణేష్ విగ్రహాలను వాహనాలలో తరలించే సమయంలో కరెంటు తీగలు గమనిస్తూ వెళ్ళాలి తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎత్తయిన గణేష్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంటు తీగలు తగిలి ప్రమాదాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎవరు ప్రమాదాల బారిన పడవద్దు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎత్తైన విగ్రహాలు తరలించే విషయాన్ని స్థానిక పోలీసులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేయాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత సమన్వయంగా ఉండాలని అతి విషయాలకు వెళ్లి గొడవలు పెట్టుకోవద్దు అని కోరారు.
వనపర్తి జిల్లా పోలీస్ అధికారులకు సిపిఆర్ శిక్షణ

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19: వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గిరిధర్ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లే శ్రీనివాసులు మార్గదర్శకత్వంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్ర రావు సమన్వయంతో ఈ శిక్షణ ఏర్పాటు చేయబడింది. వనపర్తి జిల్లా సి.పి.ఆర్. ఇన్స్ట్రక్టర్ డా.నదియా సాదత్ జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండా, పోలీస్ అధికారులకు ప్రత్యక్ష ప్రదర్శనతో కూడిన శిక్షణ అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్ర రావు సమాజంలో అత్యవసర పరిస్థితుల్లో ముందుగా సంఘటనా స్థలానికి చేరుకునేది పోలీసులు. సి.పి.ఆర్. నేర్చుకోవడం ద్వారా వారు అనేక ప్రాణాలను కాపాడగలరు. ఈ శిక్షణ పోలీస్ శాఖకు ఎంతో మేలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.అల్లే శ్రీనివాసులు, డా.రామచంద్ర రావు, రావుల గిరిధర్, డా.నదియా సాదత్, శ్రీనివాస్ కొండా, వనపర్తి జిల్లా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా పోలీస్ అధికారులకు సిపిఆర్ శిక్షణ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19:

వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గిరిధర్ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అల్లే శ్రీనివాసులు మార్గదర్శకత్వంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్ర రావు సమన్వయంతో ఈ శిక్షణ ఏర్పాటు చేయబడింది. వనపర్తి జిల్లా సి.పి.ఆర్. ఇన్స్ట్రక్టర్ డా.నదియా సాదత్ జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండా, పోలీస్ అధికారులకు ప్రత్యక్ష ప్రదర్శనతో కూడిన శిక్షణ అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్ర రావు సమాజంలో అత్యవసర పరిస్థితుల్లో ముందుగా సంఘటనా స్థలానికి చేరుకునేది పోలీసులు. సి.పి.ఆర్. నేర్చుకోవడం ద్వారా వారు అనేక ప్రాణాలను కాపాడగలరు. ఈ శిక్షణ పోలీస్ శాఖకు ఎంతో మేలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.అల్లే శ్రీనివాసులు, డా.రామచంద్ర రావు, రావుల గిరిధర్, డా.నదియా సాదత్, శ్రీనివాస్ కొండా, వనపర్తి జిల్లా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నిరుపేద విద్య కుసుమానికి సహాయం



( కూసుమంచి మండలం ఆగస్టు 19 )

తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన నిరుపేద గొర్రెల కాపరి కూతురైన వీరబోయిన వెంకన్న కూతురు త్రివేణి ఇంటర్మీడియట్

"మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థ (MJPTBCWR)" టేకులపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చదివి 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచింది. తనకు డాక్టర్ కావాలన్న కోరిక ఉన్న ఆర్థిక ఇబ్బందులు సరైన ప్రోత్సాహం లేక ఇంటి వద్ద ఉండగా. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బాణాల వెంకటరెడ్డి లు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు బాలికను సన్మానించి మంచిగా చదువుకునే వారు డబ్బు లేకుండా చదువు ఆగిపోవద్దని ఆమె డాక్టర్ కావాలనే కలను నిజం చేయాలని హైదరాబాద్ లోని ప్రముఖ కోచింగ్ సెంటర్ శ్రీ చైతన్య లో మాట్లాడి ఆమె %చీజుజు శ్రీశీఅస్త్ర్ వతీఎ% కోచింగ్ అయ్యే ఖర్చు సగం బరిస్తానని హామీ ఇచ్చారు. త్రివేణిని బాగా చదువుకొని డాక్టర్ సీటు సాధించాలని అలాగే పది మందికి సేవ చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వీరబోయిన వెంకన్న కందాళ ఉపేందర్ రెడ్డి గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## హైదరాబాద్ తమ నివాసంలో డాక్టర్ వివేక్ వెంకటస్వామి రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు మైనింగ్ శాఖ మంత్రివర్యులను కలిసిన సంగారెడ్డి వాసులు

సంగారెడ్డి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



ఉమ్మడి మెదక్ జిల్లాకు రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి మైనింగ్ శాఖ మంత్రి నీకలిసిన సంగారెడ్డి జిల్ల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల దుర్గ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, బాలయ్య బంగార్రాజు గార్లు కలసి మంత్రివర్యులను జిల్లాలోని మైనింగ్ కార్యక్రమాలు నియంత్రించాలని, మరియు భూ సమస్యలు చాలా ఉన్నాయి కాబట్టి పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చి అంబేద్కర్ సంఘం యువజన సంఘం తరఫున కోరడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రిగారు స్పందిస్తూ జిల్లా కలెక్టర్ గారికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినదని పేర్కొన్నారు. మైనింగ్ గాని భూ సమస్యలు కానీ ఏవి ఉన్న పరిష్కరించాలని సంగారెడ్డి జిల్లా వాసులకు తెలిపినట్లు ఆయన తెలిపారు.

## స్థానిక 51వ డివిజన్‌లో మొక్కల నాటుడు కార్యక్రమం లో పాల్గొన్న శీలం శెట్టి రమ వీరభద్రం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



స్థానిక 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమవీరభద్రం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల నాటుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో విశృతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, అందరూ ఒక మొక్క నాటి దాన్ని పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (GHMC) వెంకటశేషయ్య , రాయపాటి వీరభద్రం, పి. శరత్, శెట్టి ప్రవీణ్, సాయి, సురేష్, సతీష్, శ్రీను, హనుమంతరావు, డివిజన్ జవాన్ లక్ష్మి నారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారుద.

## గణపతి నవరాత్రి ఉత్సవాల యజమానులకు ముందస్తు సూచనలు

-ఎస్సై రమాకాంత్-

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 19



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలలో గణపతి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గంభీరావుపేట మండలంలోని డీజే యజమానుల తో పాటు గత సంవత్సరం న్యూసెన్స్ చేసిన వ్యక్తులను వీరందరినీ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ చేసిన అనంతరం తహసీల్దార్ ముందు ముందస్తు గా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బైండోవర్ చేయడం జరిగింది, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డీజే బాక్సులు పెట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని ఎస్సై ఎన్ రమాకాంత్ తెలిపారు.

# బెండాలపాడు గ్రామంలో ఈనెల 21న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

-స్వాగతం పలకాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేసిన.
పాలవంచ పట్టణ అధ్యక్షులు, నూకల రంగారావు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ పట్టణం మరియు మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అధిక సంఖ్య లో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేసిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు.ఈ సందర్భంగా ఈ రోజు పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ ఈ నెల 21 వ తారీఖు మధ్యాహ్నం 2 గంటలకు చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాల అనంతరం చంద్రుగొండ లో జరుగు బహిరంగసభకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ జన సమీకరణకు పాల్వంచ పట్టణ పరిధి లోని డివిజన్ల వారీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను తరలించాలనటానికి పట్టణ కాంగ్రెస్



ఆధ్వర్యంలో డివిజన్ల వారీగా కార్యకర్తలు తరలి రావాలని, ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి, మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య పాల్గొంటున్నారని దీనికి కాంగ్రెస్ కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ రాము నాయక్, బద్ది కిషోర్, భట్టు మురళి, కొమ్మరాజు విజయ్,పట్టణ కాంగ్రెస్ నాయకులు సాంబయ్య, లక్ష్మి రెడ్డి,లింగ్యానాయక్, రాములు,కిషోర్, ఇస్లావత్ అనిల్,బాలు, రత్నం,పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు భువన సుందర్ రెడ్డి, ఆవుల మధు,సుమన్,మంగీలాల్, ఐ ఎన్ టి యు సి, పట్టణ అధ్యక్షులు బాలు నాయక్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీను, ఓబీసీ రూరల్ అధ్యక్షులు కట్టా సోమయ్య,యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్ సాయి, యూత్ కాంగ్రెస్ రూరల్ వైస్ ప్రెసిడెంట్ బండి నాగరాజు,మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ రెడ్డి, మురారి పద్మ, స్వాతి, నందిని, తస్లీమ్ ఫారజానా,మైనారిటీ నాయకులు ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి గో బ్యాక్ - జీరో దందా అరికట్టుదాం

-తెలంగాణ బహుజనుల వ్యాపారలను రక్షించుకుందాం
-ఇకపై నహీ చాలేగా మర్వాడి నయా దుకాణ్
-20న రాష్ట్ర స్థాయి మార్వాడి గో బ్యాక్ కార్యచరణ మీటింగ్ విజయవంతం చేయండి
-మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని ,రామాంజనేయ కాలనీలో ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి.చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్, యస్.సి.వర్గీకరణసాధన జే.ఏ.సి. చైర్మన్ డా.పిడమర్తి రవి నాయకత్వంలో తెలంగాణ



రాష్ట్రంలో వ్యాపారం చేస్తూ జీరో దందా చేస్తున్న, ఆన్ లైన్ బిల్లులు ఇవ్వని,జి.యస్.టి.కట్టని, మరి ముఖ్యంగా తెలంగాణ నిరుద్యోగులకు కనీసం స్వీపర్ గా పెట్టుకోని, తెలంగాణలో బి.సి.లు చేస్తున్న చిన్న వ్యాపారలు లేకుండా చేస్తున్న, మా ఆర్య వైశ్యులు వ్యాపారన్ని గండి కొట్టి, నాన్యతలేని వస్తువులు అమ్ముతూ, తెలంగాణ సంపదను గుజరాత్ కు తరలించు పోతున్న మర్యాడి, రాజస్తాన్ వ్యాపారం గో బ్యాక్ నినాదంతో, ఇక పై కొత్తగా షాప్ పీట్టి వ్యాపారం చేయవద్దు అని ఈ నెల 20న హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో జరుగు రాష్ట్ర స్థాయి కార్యాచరణ మీటింగ్ కు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోరుకొనే మేధావులు, సహచర ఉద్యమనాయకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మాదిగ జే.ఏ.సి. నాయకులు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని మోదుగు జోగారావు పిలుపునిచ్చినారు.మార్వాడీలు, రాజస్తాన్ వ్యాపాలు తెలంగాణ భాష తెలుగు మాట్లాడాలని ఈ సందర్భంగా కోరినారు.

# 50 శాతం రాయితీపై మహిళా

-రైతులకు వ్యవసాయ పనిముట్లు
- మండల వ్యవసాయ అధికారి భాస్కర్

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 19 ( తెలంగాణ పత్రిక

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ ఎమ్ ఎ ఎమ్ పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్ , రోటావేటర్, స్ట్రా బేలర్, కేజు వీల్స్, పవర్ టిల్లర్స్ , పవర్ వీడర్, బండ్ ఫార్మర్, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్, బ్రష్ కట్టర్ లాంటి వ్యవసాయ పనిముట్లు చిన్న , సన్నకారు, %ంఎ,ర్% ,మహిళా రైతులకు 50% రాయితీ పై అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. అవసరం ఉన్నా రైతులు సంబంధిత వ్యవసాయ



విస్తరణ అధికారులకు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో , ట్రాక్టర్ తో నడిచే పనిముట్ల కి ట్రాక్టర్ ఆర్. సి., కూడిన దరఖాస్తు ఫారం తో వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని సూచించారు. చిన్న, సన్నకారు, ఎస్సి ఎస్టీ , మహిళా రైతులకు, గతం లో వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా లబ్ది పొందనీ రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనిఈ రాయితీని పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై ఉండాలనిభూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సీ ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలని ధర్నా

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 19

తల్లాడ స్థానిక మండల ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న ధర్నాకు సిపిఎం తల్లాడ మండల కమిటీ మద్దతు తెలిపింది ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు తాళ్లరాణి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ అత్యంత భయంకరమైన పరిస్థితుల్లో ప్రతి ఇల్లు తిరుగి ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించిన సమయంలో కొంతమంది కరోనాతో చనిపోయారని ఇప్పటికీ ప్రతిరోజు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా ఉండటం అంటే ప్రజల ఆరోగ్యం



పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు ఆశా వర్కర్లను వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు ఎమ్మెల్యేలు ఎంపీలు వారి జీతాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్న పనిచేస్తున్న ఆశా వర్కర్లకు వేతనాలు పెంచడంలో లేదని అన్నారు పారితోషకాలు కాకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగులకు కల్పించే అన్ని సౌకర్యాలను కల్పించాలని అన్నారు వారి న్యాయమైన డిమాండ్లను సాధించేవరకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పులి కృష్ణయ్య కళ్యాణపు కృష్ణయ్య షేక్ మస్తాన్ చల్లా నాగేశ్వరరావు గుంటుపల్లి వెంకటయ్య సత్తెనపల్లి వీర రాఘవులు గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ముచ్చింతల ఎల్లారావు శంకర్ ధనలక్ష్మి కృష్ణకుమారి ఉమా జ్యోతి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# యూరియా పై యుద్ధభేరి






(తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పార్లమెంట్ వద్ద నిరసన గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యుల స్వయంగా హాజరై మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నినాదాలతో హోరెత్తించిన రామసహాయంఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో తెలంగాణకు యూరియా కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ ఆవరణలో నిరసన గళమెత్తారు. తెలంగాణకు చెందిన ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి "మా రాష్ట్రానికి యూరియా నిల్వలు కేటాయించండి.. మా రైతుల ఇబ్బందులు తీర్చండి.." అంటూ నినాదాలతో హోరెత్తించారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరై.. వీరి నిరసనకు మద్దతు తెలిపారు. కేంద్రం గతంలో ఇచ్చిన హామీ మేరకు..ఇంకా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈసీ తీరుపై కూడా.. ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఓట్ల చోరీ అంశాలను ప్రస్తావిస్తూ.. పార్లమెంట్ ఆవరణలో ఎంపీల నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్లకార్డులు చేతబట్టి పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పచ్చదనం పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-జర్నలిస్టు కాలనీలో హరితహారం.**
**-మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య.**

హుజురాబాద్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)

మొక్కలను పెంచడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తద్వారా పచ్చదనం పెరుగుతుందని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని కెసి క్యాంపులో గల జర్నలిస్టు కాలనీలో హరితహారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు కాలనీలో 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ సమయం మాట్లాడుతూ... మొక్కలను నాటడమే



కాకుండా వాటిని పరిరక్షించడం మంచిదని అన్నారు. మొక్కలను నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత బాగుంటుందని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ.... పర్యావరణాన్ని కాపాడడానికి మున్సిపల్ చేస్తున్న అన్ని రకాల కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. పచ్చదనం పెరగడంలో మా వంతు పాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి ప్రెస్ క్లబ్ సెక్రటరీ కామని రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ప్రెస్ క్లబ్ సభ్యులు పలువురు విలేకరులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ యువసేవ సంఘ్ సదస్సులు

**-ఆగష్టు 25 నుంచి ఉమ్మడి జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపిన భారతీయ యువసేవ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మద్దిశెట్టి సామేల్**

సత్తుపల్లి ఆగష్టు19(తెలంగాణ పత్రిక):

యువతకు దేశ సంస్కృతులపై అవగాహన కల్పిస్తూ దేశభక్తిని పెంపొందిస్తూ దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకంగా ఉండాలనే సంకల్పంతో పనిచేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలతో ముందుకెళుతూ సామాజిక సేవ కార్యక్రమాల్లో యువకులు చురుగ్గా పాల్గొనేందుకు ఆగష్టు 25 నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారతీయ యువసేవ సంఘ్ సదస్సులు నిర్వహిస్తున్నట్లు భారతీయ సేవ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ యువ సేవ సంఘ్ కార్యక్రమాలు,దాని పనితీరును,ఆశయాలను, అనుగుణంగా పనిచేస్తున్న అనుబంధ సంస్థలను, యువసేవ సంఘ్ కు మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రముఖుల వివరాలను తెలిపారు. దాని ప్రాధాన్యత తెలిసినప్పుడే యువకులు చురుగ్గా పనిచేస్తూ తన జీవన శైలిని మార్చుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. స్వామి వివేకానంద ఆలోచనల నుండి ప్రేరణ పొందిన భారతీయ సంస్కృతి సనాతన ధర్మం సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడం కోసం బి వై ఎస్ ఎస్ పనిచేస్తుందన్నారు. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యాన, మధ్యప్రదేశ్, గుజరాత్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి 26 రాష్ట్రాల్లో బి వై ఎస్ ఎస్ బలమైన సంస్థగా పనిచేస్తుందని అన్నారు. భారత ప్రభుత్వ హోం, వ్యవహారాల శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎం ఎస్ ఎం ఈ శాఖతో అనుబంధంగా పనిచేస్తుందని అన్నారు. సంస్థ కార్యకలాపాలకు మద్దతుగా జగద్గురు విజయేంద్ర సరస్వతి స్వామిగల్ కంచి కామ కోటి పీఠం అధిపతి, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, కేంద్ర సమాచార, ప్రచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్, విరాట్ హిందుస్థాన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి,రాజ్యసభ సభ్యులు ప్రధానమంత్రి షేర్పా డాక్టర్ సురేష్ ప్రభు, ఆకార పరిషత్ జాతీయ అధ్యక్షులు మహంత్



నరేంద్ర గిరి, మాజీ ముఖ్యమంత్రి దినేష్ శర్మ వ్యవహరిస్తున్నారని తెలిపారు. భారతీయ యువ సేవా సంఘ్ సంస్థకు అనుబంధంగా విద్యా భారతి, సేవా భారతి సేవా కార్యక్రమాలు, అఖిలభారత విద్యార్థి పరిషత్( ఏబీవీపీ), బజరంగ్ దళ్ యువజన సంస్థ, విశ్వ హిందూ పరిషత్,రాష్ట్రీయ స్వయం సేవా సంఘ్ పనిచేస్తున్నందున యువత తమ భవిష్యత్తును చక్కదిద్దుకోనేందుకు చక్కటి అవకాశమని కావున ఆగష్టు 25న నిర్వహించే భారతీయ యువ సేవా సంఘ్ సదస్సులకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నట్టు తెలిపారు.

## అధికారులు నిద్ర మత్తు వదలండి ప్రజలను అంటువ్యాధుల నుండి కాపాడండి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రోజు రోజుకి జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ విషజ్వరాలు అంటువ్యాధులు ప్రభలుతున్నాయి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు పట్టించుకునే వారు దిక్కు లేరు వాతావరణ మార్పు వల్ల ప్రభలుతున్న అంటూ వ్యాధులు, కలుషితమైన మంచి నీరు,రోడ్ల డ్రైనేజీ వ్యవస్థ అధ్వనంగా వుండటం వల్ల రోజు రోజు కి ఇంక అధ్వనమైన పరిస్థితి మారుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ఈరోజు నగర%శీ%లో 2 టౌన్ ప్రాంతం కొన్ని ప్రాంతల్లో సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ అధికారులకు, పాలకులకు ముందు చూపు లేని కారణంగా ఎంత చెప్పిన ఎన్ని విజ్ఞప్తి లు చేసిన నిర్లక్ష్యం తో వ్యవహరించినందుకు ఈరోజు ఇ పరిస్థితి వుందని సలాం తీవ్రంగా విమర్శించారు.



గతంలో జిల్లాలో అనేక ప్రాంతాలు అంటువ్యాధులతో, విషజ్వరాలతో తీవ్రంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవటం జరిగింది. మున్నేరు ప్రాంత వాసులను వారి ఇబ్బందులను వారి పరిస్థితి ని కేవలం ఆదేశాలు సందర్శనలతో చేతులు దులుపుకుంటున్నారు. ఈ విషజ్వరాలను ఆసరా చేసుకొని ప్రైవేట్ ఆసుపత్రులు సొమ్ము చేసుకుంటూ వారి రక్తాన్ని డబ్బుల రూపంలో పీలుస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన డాక్టర్లు, న్యూరో సెర్జెన్, న్యూరో ఫిజిషియన్ లాంటి డాక్టర్లు లేని కారణంగా డాక్టర్లు వారి సొంత ఆసుపత్రి లో చూపించే చొరవ ప్రభుత్వ ఆసుపత్రులో చూపించటం లేదని సలాం అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సంబశివారెడ్డి మాట్లాడుతూ %జూఎ% సెంటర్స్ లో ఆ ప్రాంత ప్రజలు వైద్యం చూపించుకునే విధంగా చర్యలు చేపట్టాలని %జూఎ% సెంటర్స్ లో అన్ని రకాల టెస్టులను చేసే విధంగా మలేరియా, డెంగ్యూ ప్రభలకుండా అన్ని ప్రాంతాల్లో పిచకారి చెయ్యాలని ప్రజల అప్రమత్తం కోసం ప్రభుత్వం ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమితి సభ్యులు నూనె శేశిధర్, జ్వల నర్సింహారావు, ఎండీ రెహమాన్, sk చానా, sk జహూర్,sk కరీం, దుర్గ నాథ్, dr ఖాసీం పాషాతదితరులు పాల్గున్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 21 తేదీన చంద్రుగొండ,బహిరంగసభను జయప్రదం చేయండి

**-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని బెండలపాడు గ్రామంలో ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారని, అక్కడ జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.

పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని,మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, మంగళవారం,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం,ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ గృహాల గృహప్రవేశాలను,రేవంత్ రెడ్డి, తోపాటు,రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలుల, ఎంపీ లు



ప్రారంభించనున్నారన్నారు అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు,లక్ష మందితో భారీ బహిరంగసభ, ఏర్పాటు చేయనున్నారన్నారు. జిల్లాకు చెందిన,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, లు పాల్గొనే బహిరంగసభకు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ,కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దమతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఐ ఎన్ టి యు సి, జిల్లా అధ్యక్షులు ఎస్ ఏ, జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఆర్టిఏ, మెంబెర్ బాదర్ల జోషి, ఎల్ డి ఎం, కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, నాగిరెడ్డి, కాపర్తి వెంకటాచారి, వై,వెంకటేశ్వర్లు (రిటైర్డ్ ఏ డి ఈ ), డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, బత్తుల వెంకటేశ్వరరావు, పులి సత్యనారాయణ, కటుకూరి శేఖర్, ఎస్.కె,బాషా, సందు ప్రభాకర్, శనగా రామచందర్, అరుణా రెడ్డి, భవాని, అజిత్, అలెక్స్, రమేష్, ప్రభాకర్, నర్సింహారావు, కొత్తపల్లి రవి, బానోత్ బాలాజీ నాయక్, లింగ్యా నాయక్, హమాలీ యూనియన్ అధ్యక్షులు మీసా లింగయ్య, శేరాలు, కీసర రామమూర్తి, భూక్యా గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 22వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 19(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణంలో ఈ రోజు కేఫ్ ఎతనిక్ లో వివిధ కుల సంఘల నాయకులందరూ ఈ నెల 22వ తేదీన జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునివ్వడం జరిగింది జహీరాబాద్ పట్టణంలో బాహర్ వాలే హటావ్ తెలంగాణ బచావ్ అనే నినాదాలతో బంద్ కి పిలుపు ని ఇవ్వడం జరిగింది తెలంగాణ తెచ్చుకుంది ఎవరి కోసం అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమా కాలంలో ఎంతో మంది బలిదానాలు చేస్తే తెలంగాణ వచ్చింది అని జహీరాబాద్ పట్టణంలో వివిధ కుల సంఘాల నాయకులు అన్నారు ఈ కారిక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు రాములునేత పెద్ద గోల్ల నారాయణ తిన్మార్ నర్సిములు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ దిగ్వాల్ రామేష్ మంగాలి ప్రభు దత్తు ఉమేష్ సి హేచ్ శ్రీనివాస్ ప్యార్ల దశరథ్ తదితరులు పాల్గొన్నాడం జరిగింది

## గణేషుని పూజిస్తే సర్వ విఘ్నాలు తొలుగుతాయి

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఆది దేవుడు గణేషుని పూజిస్తే సర్వ విఘ్నాలు తొలుగుతాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డు గాంధీనగర్ లో ఓం గణేష్ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో జరగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల మండప నిర్మాణాల పనులు సోమవారం,కొత్వాల, కర్ర పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేషుని పూజతో అంతా శుభం జరుగుతుందని అన్నారు. నిర్వాహకులు నియమనిష్టలతో నవరాత్రి పూజలు నిర్వహించాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు,ముగిది శంకర్, పెద్దిని నవీన్, ధసలపురి ప్రశాంత్, ధసలపురి దుర్గా ప్రసాద్, శివ, శశి, ధీరజ్, బి. ఎల్. నవీన్, ఖలీల్, రమేష్, మహేష్, ప్రాంత పెద్దలు కొత్తపల్లి సోమయ్య, నందిగామ జయరాజు, వెంకన్న, పెయింట్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.ద

## గత జ్ఞాపకాలను మదిలో ముద్ర వేసే విధంగా ఫోటోలు గుర్తు చేస్తాయి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



కళాత్మకు ప్రతిరూపమే ఫోటోగ్రఫీ అని ఫోటోగ్రాఫర్ల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఏ.రామన్న అన్నారు. ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం జన్నారంలోని పిఆర్టియు భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ కు ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, ఫోటోగ్రాఫర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత జ్ఞాపకాలను మదిలో ముద్ర వేసే విధంగా ఫోటోలు గుర్తు చేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం సీనియర్ నాయకులు కస్తూరి ప్రభాకర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో పర్వతగిరి మండల కమిటీ ఎన్నిక



వర్ధన్నపేట, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)

స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ జిల్లా అధికార ప్రతినిధి గారే జయరాజ్ లు ప్రకటించారు. మంగళవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడు గా ఎద్దు రాహుల్ ప్రధాన కార్యదర్శి గా దరావత్ జీవన్ అధికార ప్రతినిధి గా జిల్లా అనీల్ ప్రధాన సలహాదారుడు గా వర్కాల రాజు ఉపాధ్యక్షులుగా సంతోష్, గౌతమ్ సహాయ కార్యదర్శులుగా నవీన్, జైపాల్ ప్రచార కార్యదర్శులుగా వినోద్, విజయ్ ట్రెజరర్లు గా కందికట్ల ఆకాష్, సతీష్ మండల నాయకులుగా జీ. గణేష్,నరేష్,బి. రమేష్,అల్తాఫ్, అభిషేక్ ,ఈ. అజయ్, ఎన్. విక్రమ్ లను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ జయరాజ్ లు మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణం కోసం అత్యున్నత విలువలు కలిగి విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గొప్ప నెట్వర్క్ స్వేరోస్ అని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ నాయకులు సామాజిక, విద్యా చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు జంగిలి యాకయ్య, జిల్లా నాయకులు బానోతు రమేష్, దినేష్, కాసర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉప్పొంగుతుంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సంగారెడ్డి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తిరుపూర్ వాగు భారీ వర్షాల కారణంగా మంగళవారం పొంగిపొర్లుతున్న దృశ్యాలు. ఈ ఘటన స్థలానికి ఎంపీడీవో సత్తయ్య తెలుసుకుని వాగును పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇళ్లలోనే ఉండాలని సూచించారు. వాగు వద్దకు ఎవరు రాకుండా మార్కెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పంచాయతీ అధికారులు ఎవరూ రాకుండా అక్కడే ఉండాలని ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందిని కూడా ఆయన వెంట ఉన్నారు. ప్రతినిత్యం పర్యేక్షిస్తూచూడాలని పంచాయతీ సిబ్బందికి ఎంపీడీవో తెలిపారు. భారీ వర్షాలు ఉన్నందున కొండాపూర్ మండలంలో ఎవరు చెరువుల వద్దకు వాగుల వద్దకు పోరాదని సత్తయ్య సూచించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## సిపిఎస్ రద్దు కోసం మహాధర్న పోస్టర్ ఆవిష్కరణ




అనంతగిరి : ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక )

సిపిఎస్ రద్దు కోసం సెప్టెంబర్1న (పి ఆర్ టి యు) టి ఎస్ చేపట్టిన మహాధర్నా పోస్టర్ ను ఎంఆర్ సి అనంతగిరి నందు పి ఆర్ టి యు టీఎస్ అనంతగిరి మండల శాఖ పక్షాన ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ బొల్లికొండ కోటయ్య మాట్లాడుతూ సిపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని హైదరాబాద్ వద్ద తల పెట్టిన మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా ను విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు మహమ్మద్ జహీర్ ఖాన్,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రామినేని సతీష్,అనంతగిరి మండల రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు మండల బాధ్యులు మరియు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.ద

## జిల్లాస్థాయి ఫోటోగ్రఫీలో ఉత్తమ బహుమతి సాధించిన ముత్యాల




తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఖమ్మం/వైరా

జిల్లా ఫోటో,వీడియోగ్రఫీ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లోని శ్రీ భక్త రామదాసు కాలాక్షేత్రం లో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో ఓపెన్ విభాగం లో వైరా సోమవారం గ్రామానికి చెందిన ముత్యాల నాగేశ్వరరావు తీసిన చిత్రనికి ఉత్తమ అవార్డు లభించింది.ఈ అవార్డు ను ఖమ్మం జిల్లా మేయర్ పునుకొల్లు నీరజ చేతులమీదిగా అందుకున్నారు.గతంలో కూడా ముత్యాల నాగేశ్వరరావు కు జాతీయ రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు అందుకున్నాడు.ఈ అవార్డు రావడంపట్ల వైరా మండల ఫోటోగ్రాఫర్స్ హర్షం వ్యక్తం చేస్తూ ముందు ముందు ఇంకా ఎన్నో అవార్డులు రావాలని మండలానికి మంచి పేరు తీసుకురావాలని అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ కామర్తపు మురళి, ఫోటోగ్రఫీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర ఫోటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారగని వెంకట్, ప్రధాన కార్యదర్శి కనకరావు, తిరుపతి రావు,కన్నీగొండ్ల అశోక్, జిల్లా కార్యవర్గం సభ్యులు మరియు తోటి ఫోటోగ్రాఫర్లు అనేక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు నానో యూరియాను వాడాలి వ్యవసాయ అధికారి రాజు

మునగాల - ప్రతినిధి, ఆగస్టు 19, (తెలంగాణ పత్రిక)



ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని మునగాల మండల వ్యవసాయ విస్తరణ అధికారి బుంగ రాజు అన్నారు. మంగళ వారం మునగాల, ఆకుపాముల సహకార సంఘం వద్ద రైతులకు అవగాహన కలిగించడం జరిగింది. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వల్ల ఎక్కువ పత్రహరితం, మెరుగైన కిరణజన్య సంయోగ క్రియ సామర్థ్యం, మెరుగైన నాణ్యత, పంట దిగుబడి పెంచడంలో ఉపయోగపడుతుందన్నారు. నానో యురియా 500 ఎంఎల్ బాటిల్ రు.225 ఉండగా, మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలలో సహకార సంఘాలలో అందుబాటులో ఉన్నాయని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల కార్యదర్శులు శ్రీనివాస, బసవయ్య, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు తాసిల్దార్ ఆఫీసులో ఏ సి పి దాడులు

-రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్

ఆమనగల్లు ఆగస్టు 19 తెలంగాణ పత్రిక



రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తన అమ్మమ్మకు చెందిన భూమిని నమోదు చేసేందుకు, రికార్డుల్లో తప్పులను సవరించేందుకు ఒక వ్యక్తి వద్ద రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోట రవి బాధితుడి ఫిర్యాదు మేరకు రూ.50,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు.

# బుద్ధుని మార్గాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి

-భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్

వాంకిడి,ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):-



భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈఈ నెల 15 నుండి 18 వరకు హైద్రాబాద్ లో నిర్వహించిన వాంకిడి కి చెందిన బౌద్ధ ఉపాసకులు బౌద్ధ ఆచార్య ధమ్మ ప్రచారక్ శిక్షణ తీసుకొని మంగళవారం వాంకిడి కి వచ్చిన సందర్భంగా బౌద్ధ ఉపాసకులను వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ యువజన సంఘం మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ద విహార్ లో సన్మానించింది. ఈ సన్మాన కార్యక్రమంలో బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ పాల్గొని మాట్లాడుతూ, బుద్ద భగవానుడి పంచశీల మార్గం అందరికీ చేరే విధంగా, ప్రతి ఒక్కరు జీవిత సత్యాన్ని తెలుసుకొని అభివృద్ధి సాధించేలా విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రతి మనిషిలో పంచశీలాలు లోపించడం వల్లనే అంగారిన వర్గాలు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు.సీనియర్ బౌద్ధ ఉపాసకులు భారతీయ బౌద్ధమసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే మాట్లాడుతూ.. విద్యావంతులు బౌద్ధ సెమినార్లకు హాజరై సమాజాన్ని మంచి మార్గం వైపు నడిపించడానికి కంకణబద్దులు కావాలని అన్నారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపించిన మార్గంలో ప్రతి యువత ముందుకు వచ్చి నాడుచుకోవాలని అన్నారు. అనంతరం భారతీయ బౌద్ధ మహాసభ మరియు అంబేద్కర్ యువజన సంఘం వాంకిడి ఆధ్వర్యంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, బౌద్ధ ఉపాసకులు పాండురంగ జాడే ,సమాజాధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే లను వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మానించారు. వారందరికి శు భాభినందలు తెలిపారు.మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, కార్యదర్శి రాం టెంకె ప్రతాప్, మాలి సంక్షేమ సంఘం నాయకులు నానాజీ, బౌద్ధ సంఘం నాయకులు దుర్గం మనోజ్, భీం రావు, అన్నారావు, శంకర్, ఉన్నారు.

# నిధులు లేక నిలిచి పోయిన సేవలు

-పారిశుద్ధ్యం లేని పల్లెలు
-అధికారులు స్పందించాలంటూ
-చర్చించుకుంటున్న ప్రజలు

మోతె , ఆగస్టు 19 తెలంగాణ పత్రిక




మంగళ వారం పల్లెల్లో పారి శుద్యం పడకేసింది నిధులు లేక నిలిసి పోయిన సేవలు మండలం లోని గ్రామాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడినే ఉన్న చందంగా ఉన్నది మండలం లోని సుమారు 29 గ్రామ పంచాయతీ లు 10 అవాస గ్రామాలు ఉన్నప్పటికీ ఏ ఊరు చూసిన ఏ మున్నది గర్వకారణం అన్న తీరు పలు గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు 28 గ్రామపంచాయతీలో రెగ్యులర్ కార్యదర్శిలు ఉండగా ఒక్క మండల కేంద్రంలో మాత్రం ఇంచార్జ్ కార్యదర్శి కొనసాగుతున్నారు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కు బూరుద మాయం అయిన గ్రామాల్లో మురికి కాలువలు నిండి ఈగలు దోమలు సైరా విహారం చేస్తుండటం తో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లటం లేదని గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడక ముందే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు అందుబాటులో లేక పోవడం తో పాలన పడకేసింది గ్రామ పంచాయతీలలో ఏ పనులు జరగటం లేదని గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇప్పటికే తమ స్వంత ఖర్చులతో గ్రామాలలో విధులు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే మేము పెట్టిన మా డబ్బులు మాకు తిరిగి రావట్లేదని అంటున్నారు. ప్రజలకు ఇబ్బందులు పడటం అలవాటుగా మారిపోయిందని ఇన్ని సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామ మండల స్థాయి అధికారులు ఉన్నతాధికారుల కు తెలియపరచటంలో స్పందన కరువైందని సర్పంచులు లేక సమస్యలు ఎవరికీ చెప్పాలో దిక్కు తోచని స్థితిలో ప్రజలు సమస్యల సుడిగుండం లొ చిక్కుకున్నారు గ్రామ కార్యదర్స్ లు చేతులు ఎత్తేస్తున్నారు. కొంతమంది ఎంపీడీవో ని కలిసిన కూడా పనులు మాత్రం కావట్లేదని స్థానికంగా సర్పంచులు , ఎంపీటీసీలు , జడ్పీటీసీలు , ఎంపీపీలు , లేక పోవడంతో పాలన పడకేసిన తిరుకు అద్దం పడుతుందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు చర్చించు కుంటున్నారు

# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుల ఆత్మీయ కలయిక

-ఘనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 19,




అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకేట్ హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ నెల 24 ఆదివారం రోజున కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం మరియు సూచనలు సలహాలు తెలుసుకోవడం జరిగింది.నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ అభివృద్ధి కి సంబంధించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ మరియు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు , పురుషోత్తం యాదవ్ ,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు, రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్ మరియు శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

-జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర.

హుజురాబాద్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)




మంగళవారం రోజు 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడిలో ) అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర మాట్లాడుతూ.. కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది , నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో, వీడియో అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి, సభ్యులు శ్రీధర్,పవన్, విజయ గిరి రాంబాబు, రత్న కుమార్,శివ, కొక్కుల శ్రీరాములు, పంజాల గణేష్ , అవినాష్ ,కోటగిరి కుమార్, కుమార్, రోహిత్,పొన్నగంటి విజయ్, విగ్నేష్ ,రాజు ,వరం గంటి శ్రీనివాస్, పొన్నగంటి రాజు, దొడ్డే అంజి,రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):



సిద్ది పేట జిల్లాలోని ములుగు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ సమయానికి రావాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్రతి సిబ్బందికి సెలవులు ఎన్ని, ఎన్ని వాడుకున్నారనే విషయాలను తప్పనిసరి రిజిస్టర్ లో రాయాలని మెడికల్ ఆఫీసర్ కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ పిల్లలకు రోజు కాచి చలార్చిన నీటిని తాగించాలని అప్పుడే పిల్లలు రోగాల బారిన పడరని తల్లిదండ్రులకు సూచించారు. ప్రెగ్నెన్సీ మహిళతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని రోజు డాక్టర్ లు చెప్పిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని బలవర్ధక ఆహారాన్ని తినాలని తెలిపారు. మిషన్ భగీరథ కలెక్షన్ కావాలని కోరగా అర్ అండ్ బి ఏఈ మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఫోన్ ద్వారా తెలిపారు. అదేవిధంగా ములుగు మండల కేంద్రంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ మరియూ రైతు శిక్షణ కేంద్రంలోని నర్సరీని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూరగాయలు, పూలు, పండ్లు ఇతరత్ర మొక్కలను విత్తనం దగ్గర నుండి ఎరువులు వేస్తూ సాంకేతిక పద్ధతి ద్వారా మొలిచే విధానాన్ని పరిశీలించారు. మంచి దేశీ రకం వంగడాలతో కూడినవి నర్సరీలలో మొక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట డిఏఓ స్వరూప రాణి, డిఎచ్ఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మట్టి గణపతిని ప్రతిష్ఠించే చిరును సత్కరించిన సీఐ ఎస్సైలు

**-ఎకో ఫ్రెండ్లీ గణనాథులు ప్రతిష్టించడం పట్ల అభినందించిన పోలీసులు**

నిజామాబాద్ బ్యూరో ఆగస్టు 19, (తెలంగాణ పత్రిక)



పిఓపి గణపతి వద్దూ.. మట్టి గణపతి ముద్దు అనే నినాదాన్ని భుజాన వేసుకున్న ఇందూరు భక్త హిందూ యూత్ గణేష్ మండలి నిర్వాహకులను పోలీసులు అభినందించారు.. నిజామాబాద్ నగరంలో 5వ టౌన్ సీఐ శ్రీనివాస్ ఎస్సై గంగాధర్ గణేష్ ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.. ఇందులో భాగంగా వర్ని చౌరస్తాలో భక్త హిందూ యూత్ తరుపున తొమ్మిదేళ్లుగా పర్యావరణ హితం కోరుతూ మట్టి వినాయకుణ్ని ప్రతిష్టించే నిర్వాహకులకు పోలిసులు సన్మానం చేశారు.. సభ్య సమాజానికి మంచి సందేశం అందిస్తున్న భక్త హిందూ యూత్ మండలి అధ్యక్షుడు కల్వే చిరంజీవిని పోలీసు అధికారులు శాల్వతో సత్కరించారు.. రసాయనాలతో తయారు చేసిన గణనాథుల వల్ల నదులు చెరువులు కలుషితం అయ్యి జీవవైవిధ్యం దెబ్బ తింటుందని అందుకే అంతా మట్టితో తయారు చేసిన వినాయకులనే ప్రతిష్టించి పూజలందించండి అంటూ చిరంజీవి ఈ సందర్భంగా అందరికీ హితవు పలికారు.. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ కల్వే చిరు సూచిస్తున్నారు..

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



ఇల్లంతకుంట, ఆగస్టు 19. తెలంగాణ పత్రిక

వేయి మాటలతో చెప్పే అర్ధాన్ని ఒక్క ఫోటో ద్వారా చెప్పవచ్చని గూడ బాబు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోటోగ్రఫి కేక్ కట్ చేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గూడ బాబు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి డాగురే అని అన్నారు. ఆయన చేసిన కృషితోనే తమ కుటుంబాలు ఈ స్థాయికి వచ్చాయని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఫోటో వృత్తిలో ఉన్న యజమానులను ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రాల మోహన్, మఠం తిరుపతి, పిట్టల యాదగిరి, ఎంర్ర రాజు, మ్యాక శ్రీధర్, సార్గు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరి:ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల - ప్రతినిధి, ఆగస్టు 19, (తెలంగాణ పత్రిక)



గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన policeportal.tspolice.gov.in పోర్టల్ లో మునగాల మండల వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని, గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని చెప్పారు. పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# తెలంగాణ పత్రిక ఎఫెక్ట్



గుండాల,తెలంగాణ పత్రిక:




గూడు చెదిరే గుండెలవిసే అనే శీర్షికతో శనివారం తెలంగాణ పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు. మండలంలోని తుర్కల షాపురం గ్రామంలో ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు పాక్షికంగా దెబ్బతిన్న తొగరి శ్రీశైలం ఇల్లును క్షేత్రస్థాయి పరిశీలన చేసి 3200 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల గిర్ధవర్ ప్రభుదాస్ రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

మామడ మండల్ రిపోర్టర్, ఆగస్టు 19( తెలంగాణ పత్రిక)



నిర్మల్ జిల్లా మామడ మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మండల ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యూరే చిత్రపటానికి పూలమాల వేశారు. , ఫోటోగ్రాఫర్లు స్వీట్లు పంచుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మామడ ప్రభుత్వ ఆసుపత్రిలో అక్కడ ఉన్న వైద్యం కొరకు వచ్చిన ప్రతి ఒక్కరికి పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మామడ మండల్ ఫోటోగ్రఫీ అధ్యక్షులు పాకాల ప్రవీణ్ ఉపాధ్యక్షులు సుధాకర్ కోశాధికారి మూగాల రత్నయ్య మండల్ ఫోటోగ్రఫీ సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



గొల్లపల్లి మండలం కేంద్రంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక ఫోటో 186వ, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు, ఘనంగా నిర్వహించారు, అనంతరం కేక్ కటింగ్ చేశారు కార్యక్రమంలో అధ్యక్షులు పొన్నగంటి రాజరత్నం కార్యదర్శి జనార్ధన్, కోశాధికారి బొడిగె గంగాధర్ ,ఉపాధ్యక్షులు గుండె తిరుపతి సహాయ కార్యదర్శి ఏల్లే పవన్ ముఖ్య సలహాదారి మహ్మద్ కాజ్మీయ తదితరులు పాల్గొన్నారు

## లోక కళ్యాణ కోసం సామూహిక కుంకుమార్చన

**-గుమ్మల సత్యం సంఘటన మంత్రి**

వేములవాడ, ఆగస్టు,19, తెలంగాణ పత్రిక.



విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత ఆధ్వర్యంలో లోక కళ్యాణం, దేశ రక్షణ ,హిందూ సంఘటన కోసం వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో సామూహికంగా సింధూర కుంకుమ అర్చన నిర్వహించడం జరిగిందని గుమ్మల సత్యం పేర్కొన్నారు అనంతరం ముఖ్య వక్తగా శోభారాణి తెలంగాణ సామాజిక సమత మాట్లాడుతూ మహిళలు సామూహికంగా పూజలు చేయడం వల్ల హిందూ ఐక్యత లభిస్తుందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో సుమారు 750 మంది మహిళలు భక్తి చేతులతో లలితా సహస్రనామాలు పారాయణం చేసుకుంటూ కుంకుమార్చన నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్, కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ ,తెలంగాణ గోరక్ష సభ్యులు ఊట్నూరి రాధాకృష్ణన్ రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షులు స్వరూప రాణి కరసేవకులు ఘర్షకుర్తి వెంకన్న ,గడప కిషోర్ రావు, నాగుల రాముల్ ,గౌరీశెట్టి శ్రీనివాస్, డాక్టర్ చీకోటి సంతోష్ తదితరులు

# హెచ్ఐవి /ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

**-డాక్టర్ రాధిక ప్రోగ్రాం ఆఫీసర్ (ఎయిడ్స్ - లెప్రసీ)**

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా కామారెడ్డి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో 5 కె రెడ్ రన్ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ యువతలో హెచ్ఐవి/ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని. అప్పుడే వారు దాన్ని బారిన పడకుండా ఉంటారని తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవగాహన కొరకు ప్రతి సంవత్సరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా విద్యార్థులకు రెడ్ రన్ అలాగే స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు




నిర్వహిస్తున్నామని తెలియజేశారు . ఇందులో భాగంగా ఈరోజు కళాశాల విద్యార్థులకు సౌత్ క్యాంపస్లో 5 కె రెడ్ రన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీలలో పురుషుల విభాగంలో సౌత్ క్యాంపస్ కు చెందిన శ్రీకాంత్ పీజీ విద్యార్థి మొదటి స్థానం (క్యాష్ ప్రైజ్ 1000 రూపాయలు )అలాగే శ్రీశైలం పీజీ విద్యార్థి రెండవ స్థానం (క్యాష్ ప్రైజ్ 500 రూపాయలు) అలాగే మహిళల విభాగంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ చెందిన గడ్డం వార్ మమత, మొదటి స్థానం క్యాష్ ప్రైజ్ 1000 రూపాయలు) అలాగే కుమ్మరి సింధు ద్వితీయ స్థానం (క్యాష్ ప్రైజ్ 500 రూపాయలు గెలుచుకోవడం జరిగింది. జరిగింది(ఇందులో సౌత్ క్యాంపస్ విద్యార్థులు, ఆర్కే డిగ్రీ కళాశాల, మంజీరా డిగ్రీ ఎస్ ఆర్ కె డిగ్రీ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ , హెచ్ ఓ డి సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ డాక్టర్ అంజయ్య , జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ ప్రోగ్రాం మేనేజర్ చల్ల.సుధాకర్ , అలాగే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, జ్యోతి, రాణి, దివ్య, రుచిత, బాలకృష్ణ, సాయి అలాగే క్యాంపస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# సర్టిఫికెట్ లో తప్పులు నమోదు ఆడపిల్లని మగాడిగా మార్చిన వైనం

**-గగ్గోలు పెడుతున్న తల్లిదండ్రులు**

కల్లూరు ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)

కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్ఎస్ పి,మీ సేవ కేంద్రాల్లో పలు రకాల సర్టిఫికెట్ల కోసం ఆన్లైన్ చేసుకుంటున్న విద్యార్థులకు మీసేవ నిర్వాహకులు తప్పులు నమోదుతో విద్యార్థిని జీవితం ఇరకటంలో పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్.ఎస్.పి లో ప్రముఖ మీసేవ కేంద్రంలో బానోత్ కావ్యమని డాటర్ ఆఫ్ యుగంధర్ తమ పాప జనన ధ్రువీకరణ పత్రం కోసం ఆన్లైన్ చేయగా అందులోని లింగ నిర్ధారణ ఆప్షన్ లో ఫిమేల్ కు బదులుగా మేల్ టైప్ చేయడంతో స్కూల్లో ఆధార్ కార్డు సవరణ నమోదు కాక తల్లిదండ్రులు తమ పాప భవిష్యత్తు ఏమవుతుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్య జనన ధ్రువీకరణ పత్రం కోసం ప్రభుత్వం విధించిన నిబంధనలు అత్యంత కఠిన తరంగా





ఉంటాయి. రెవెన్యూ ఆర్ ఐ వ్యక్తిగత సమాచారంతోపాటు క్షేత్రస్థాయిలో ధ్రువీకరిస్తూ నమోదు చేసిన ఆర్ఐ ఎమ్మార్వో కు నివేదించగా ఎమ్మార్వో పరిశీలించి ఆర్డీవో కార్యాలయానికి సర్టిఫికెట్ నిర్ధారణ కోసం పంపించడం జరుగుతుంది అనంతరం మీ సేవలో దరఖాస్తు చేసుకున్న వారు సర్టిఫికెట్ పొందుతారు. ఈ క్రమంలో ఇంతమంది పరిశీలించినప్పటికీ అప్లికేషన్ లో దొర్లిన తప్పులను పరిశీలించకుండానే సర్టిఫికెట్ ఇవ్వడంతో పాప జీవితం ఈరకాటంలో పడింది. పై చదువులకు నిమిత్తం అవసరమైన ఆధార్ కార్డు జనన ధ్రువీకరణ పత్రం సర్టిఫికెట్ పలు రకాల సర్టిఫికెట్లు సవరణ కాక ఇబ్బందులు పడుతున్నట్లు తల్లిదండ్రులు యుగంధర్ ఉమా దంపతులు ఆందోళన చెందుతున్నారు. జనన ధ్రువీకరణ పత్రంలో మార్పులు చేయాలంటే హైదరాబాద్ వెళ్లాలని మీసేవ నిర్వాహకులు చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుందని మండల ప్రజలు అంటున్నారు. పనితీరులో ఇంత నిర్లక్ష్యం వహించిన మీసేవ నిర్వాహకులపై ఎటువంటి చర్యలు ఉంటాయి..? దిద్దుబాటు చర్యల..? సర్దుబాటు చర్యల..? అధికారుల నిర్లక్ష్యానికి విద్యార్థిని జీవితం ప్రశ్నార్ధకంగా మార్చిన మీసేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



కోదాడ : ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక )

186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని కోదాడ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అంటేనే గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది ఫోటో అంటే ఒక బొమ్మ కాదు ఆ ఫోటోలో నానా అర్ధాలతో కూడిన ప్రతిఫలం కనిపిస్తుంది అలాంటి ఫోటోగ్రఫీ ఈరోజు లో కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది ఫోటోగ్రాఫర్లందరూ యూనిటీగా ఉండి సమిష్టిగా యూనియన్ ని ముందుకు తీసుకెళ్లారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ సాయి వంశీ రాంబాబు, శ్యామల సైదులు ,సలిగంటి మురళి, కృష్ణ, విష్ణు, సైదాచారి, సైదా, ఫసి, మార్ల శేఖర్ రెడ్డి, నాగరాజు, నరసింహారావు, సురేష్, శ్రవణ్ , మనీ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన దేవరగట్టు తిరుపతి సతీమణి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినది ఇట్టి విషయం తెలుసుకొని మంగళవారం కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ దోమకొండ లోని ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంద్ర మధుసూదన్ రావు పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర్ సీనియర్ నాయకులు కుంచాల సత్యం అబ్రబోయిన పురుషోత్తం బండారు రామస్వామి నాగరాజు తదితరులున్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# బలహీన వర్గాల నాయకుడు సర్వాయి పాపన్న

**-అలుపు ఎరుగని యోధుడు సర్వాయి పాపన్న**

మోతె , ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

మండల కేంద్రంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి కమిటీ ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 వ జయంతి ఉత్సవంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం ముఖ్య అతిథి గా హాజరైన గుండు విజయరామారావు గౌడ్ మాట్లాడుతూ అలుపు ఎరుగని యోధుడు సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న అగాయి త్యాల పై భూస్వాములు పెతందారులకి వ్యతిరేకంగా కుతుబ్షాహీలతో పోరాడి గోల్కొండ కోటను స్వాదీనం చేసుకోని పరిపాలించిన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న మహారాజ్ మొఘల్ చక్రవర్తుల పై దండెత్తిన మొదటి వీరుడని గొప్ప మహనీయుడని కొనియాడారు.పాపన్న పక్షి ఈకలతో బళ్ళెం ను తయారు చేసి దండెత్తిన యోధుడని భూమి పన్నులకు వ్యతిరేకంగా పోరాడి భూస్వాముల కు ఎదురు నిలిచి ప్రాణత్యాగం చేసిన వీరుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బొడ్డు సాలయ్య , ఐతబోయిన వెంకన్న గౌడ్ , కల్లు గీత పనివారల నాయకుడు బొడ్డు రామ చంద్రు , బొక్క వీరారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెలుగు వీరయ్య యూత్ కాంగ్రెస్ నాయకుడు ,బొక్క లింగారెడ్డి , వెగ్గలం పూర్నాచారి ,వెగ్గలం గోవిందయ్య ,రాపర్తి కాటమ రాజు , ఇటుకల అంజి ,ఇటుకల సతీష్ ,బొక్క వెంకట్ రెడ్డి ,లింగయ్య , తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల లోని లింగుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గంగు స్వామి నూతన గృహప్రవేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ విచ్చేసి వారి ఆదిత్యము స్వీకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ గంధ్ర మధుసూదన్ రావు బొమ్మెర శ్రీనివాస్ పాలకుర్తి శేఖర్ బోరెడ్డి కిషన్ రెడ్డి చిట్యాల రాజిరెడ్డి సీనియర్ నాయకులు లచ్చు అంజయ్య పోగుల గోవర్ధన్ పోగుల ఆంజనేయులు లింగుపల్లి గ్రామ అధ్యక్షులు ఆశం యశ్పాల్ పట్నం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 19



186 సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని సంగీత స్టూడియో లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళే అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాజేడు వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు మండలాల అధ్యక్షులు చంద్రకళ, ప్రధాన కార్యదర్శి రాగం సాంబశివరావు, కుప్ప సాంబశివరావు, వంకాయల రాము,పానెం సతీష్, చిట్యాల రవీందర్, ప్రసాద్, రంజిత్, కిషోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యటకులు కాని, యువకులు కాని,జలపాతం సందర్శించడనికి రాకుడదు

**-ఎస్.ఐ కాశీనాథ్**

తెలంగాణ పత్రిక:-ఆగస్టు 19



జహీరాబాద్ మండలం లోని ఎత్తిపోతల వాటర్ ఫాల్స్ దగ్గర రూరల్ ఎస్.ఐ కాశీనాథ్ గారు మరియూ కానిస్టేబుల్ లు మోహన్ నాయక్ మరియు కాశీనాథ్ తధితరులు వాటర్ ఫాల్స్ దగ్గరకి పర్యటకులు రాకుడదు అని,గత వరం నుండి కురుస్తున్న వర్షానికి , ఎవరు బైటకి రాకుడదు అని తెలిపారు.ప్రజలకు అప్రమతంగా వుండాలని మరియు పర్యటకులు కాని, యువకులు కాని,జలపాతం సందర్శించడనికి రాకుడదు అని, పాటిష్టంగా బంధుబస్తు ఏర్పటు చేసారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ డే దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల ఆగస్టు 19 తెలంగాణ పత్రిక



నేరేడుచర్ల మండల యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నేరేడుచర్ల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా సలహాదారు శ్రీనివాస చారి గౌరవాధ్యక్షులు శ్రీరాములు మండల అధ్యక్షులు మచ్చ రవి ప్రధాన కార్యదర్శి శివకోటి నరసింహ చారి కోశాధికారి నీల సందీప్ ఉపాధ్యక్షులు బెంజిమెన్ సందీప్ వర్మ లతీపు మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు సైదులు సీనియర్ ఫోటోగ్రాఫర్లు గణేషు ఆర్కే గౌస్ రాపోలు సురేషు మనోహర్ రవి మధు కిషోర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అనాధలకు అన్న దానం చేయడం జరిగింది.

# సుల్తానాబాద్ కాల్వ శ్రీరాంపూర్ వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 19 ( తెలంగాణ పత్రిక)



సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టిన గదుల నిర్మాణ పనులను మంగళవారం రోజున ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామన్నారు. కొత్త గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే విజయరమణ రావుతెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, గాజుల రాజమల్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సతీష్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఈద్గా కు భూమి కేటాయింపు

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ఖమ్మం /వైరా



వైరా మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడానికి ఇబ్బందులు గురవుతున్నామని ముస్లిం సోదరులు అందరూ కలిసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి, అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో చెరువు బజార్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి ఆ స్థలంలో ప్రభుత్వ స్థలంలో నిర్మించి ఒక ఎకరం భూమిలో ముస్లిం సోదరులకు ఈద్గా కు కేటాయించడం జరిగింది మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, మున్సిపల్ కమిషన సమక్షంలో స్థల పరిశీలించి ఈద్గాకు ఒక ఎకరం భూమి కేటాయించినారు ఈ సందర్భంగా ముస్లిం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, వేముల కృష్ణ ప్రసాద్, పమ్మి అశోక్, ఆది ఆనందరావు, షేక్ సొందు సాహెబ్, షేక్ బాబు జానీ, షేక్ కౌసర్, షేక్ మీరా, మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

తెలంగాణ పత్రిక ఆగస్టు 19



రాయికోడ్. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిఖిల మాట్లాడుతూ వర్షాకాలం ప్రజలు ఇండ్లలో పరిశు భ్రత ఉంచుకోవాలని ఆమె కోరారు. తాగే నీరు ఘోరవెచ్చగా పెట్టుకొని తాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. ఇంటి పరిసరాలలో పరిశు భ్రంగా వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. వర్షాకాలంలో జాగ్రత్తగా ఉంటే బాగుంటుందని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు తెలిపాడం జరిగింది.

# ప్రజలకు అందుబాటులో కి రానున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



భీమారం ఆగస్టు 18 తెలంగాణ పత్రిక :

సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ, గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నీ పరిశీలించిన భీమారం మండల కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కొక్కల నరేష్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రం లోని పనులను పరిశీలించి, గుత్తేదారు తో ఫోనులో మాట్లాడి హాస్పటల్ నిర్మాణ పనుల గురించి అడిగి వివరాలు సేకరించారు. భీమారం మండల మరియు చుట్టూ ఉన్న పల్లెటూర్లను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని వసు వసతులతో ఉండాలని మంత్రివర్యుల సహకారంతో అతి కొద్ది రోజులలో ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తర్వాత ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు వైద్యం అందించాలని శాసనసభ్యులు గా గెలిచిన సమయంలో మాట ఇచ్చిన విధంగా పనులను వేగవంతం చేసి అందబాటులోకి సేవలను తీసుకురావడం శు భపరిణామం అని అన్నారు. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేద ప్రజల సేవలో ముందు ఉండి నడిపిస్తున్న వివేక్ వెంకటస్వామి కొక్కుల నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కొరత..కేంద్రందే బాధ్యత

**-నాలుగు వంతెనల నిర్మాణం...నాకు సంతృప్తినిచ్చింది..!**

**-బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించ**

**-పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**





రాయికల్ ఆగష్టు 19(తెలంగాణ ప్రతిక):

రామగుండం ఎరువుల కర్మాగారంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావడంతో యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్రందే బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్నపల్లి బ్రిడ్జి వద్ద గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం నుండి ఉత్పత్తి అయ్యే యూరియా 90% తెలంగాణ రైతాంగానికి కేటాయించకపోవడం కేంద్ర మంత్రులు,బిజెపి ఎంపీల బాధ్యత రాహిత్యమని మండిపడ్డారు. ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల మధ్య వాణిజ్య వ్యాపార, రవాణా సౌకర్యార్థం కడెం,రాయికల్ మండలాల మధ్యలో బోర్నపల్లి బ్రిడ్జి,కమ్మునూరు, కలమడుగు మధ్య బ్రిడ్జి నిర్మాణం, మల్లాపూర్ మండల్ బాదనకుర్తి బ్రిడ్జి,నిజాంబాద్ జిల్లా మోర్తాడ్ మండలం గుమ్మిరియాల గోదావరి నదిపై ఈ నాలుగు వంతెనల నిర్మాణంలో నాకు భాగస్వామ్యం ఉండడం నా జీవితంలో అత్యంత తృప్తినిచ్చిన అంశమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,చింతల పెల్లి గంగారెడ్డి,బత్తిని నాగరాజు, ఏలేటి రాజేందర్, నరసింహ రెడ్డి,రాజీవ్,జలపతి రెడ్డి, లక్ష్మణ్,రాజారెడ్డి,మసుద్,శివ,రాజేష్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టును పరిశీలించిన ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

-మంచిర్యాల జిల్లా ఆర్సి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" ఆగస్టు 19:






అధికారులు సమన్వయంతో పనిచేయాలి వరదల పై సమీక్ష సమావేశంలో ఇంచార్జి మంత్రి , ఖానాపూర్ ఎమ్మెల్యే కడెం ప్రాజెక్టును పరిశీలించిన ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావ్ గారు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, వరద తీవ్రతకు నీటిలో కొట్టుకుపోయిన కుటుంబాలను ఆదుకుంటాం, వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు అండగా నిలుస్తాం, సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇటీవల కురిసిన బారి వర్షాల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను పర్యవేక్షించాలి, క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండాలి, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజల సమస్యలు తీరుతాయి , ఖానాపూర్ నియోజకవర్గం లోని లోతట్టు ప్రాంతాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి . ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# 25 వేల నష్టపరిహారం కొరకు వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావిస్తా

-ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చేలా నష్టపరిహారం విషయాన్ని కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తా

-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 19 :-





ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నీట మునిగిన పంట పొలాలలను పరిశీలించేందుకు మంగళవారం రోజునా బోథ్ నియోజకవర్గం లోని భీంపూర్, మండలంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బైకుపై సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని మహారాష్ట్ర బార్డర్ అయిన కరంజి, గోముత్రి, అంతర్గావ్, అర్లి, వడూర్, గుబిడి, ధనోర, భీంపూర్, కరణ్ వాడి పెన్ గంగా ప్రభావిత గ్రామల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి వచ్చేలా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రైతు పక్షపాతి కేసీఆర్ దృష్టికి తోసుకెళ్తానని తెలిపారు.

# బన్సల్ కళాశాలపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎందుకు

-డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి.

అక్కన్నపేట తెలంగాణ పత్రిక.019



ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఐఐటి నీట్ జేఈ మెయిన్స్ లాంటి తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న బన్సాల్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎందుకని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి తిరుపతి అన్నారు. స్థానిక డి ఐ ఈ ఓ కార్యాలయంలో డిఐఈఓ అధికారి వి గంగాధర్ గారికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి తిరుపతి ఉపాధ్యక్షుడు జి లక్పతి నాయక్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ బన్సాల్ కళాశాలకు అనుమతి లేదని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అధికారికి వివరించగా బన్సాల్ కళాశాలకు అకాడమీకి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవు అనేది వాస్తమని అది నిర్ధారణ చేసి పై అధికారులకు రిపోర్ట్ పంపించామని అధికారి తెలిపారని ఆయన అన్నారు. విద్యార్థులకు ఫిజికల్ ఇంటర్వ్యూ తీసుకొని ఏ కళాశాలలో అయితే వారు అడ్మిషన్ తీసుకున్నారో అలాంటి కళాశాలను గుర్తించి శాఖ పరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేస్తామని అధికారి తెలిపారని ఆయన అన్నారు. గత మూడు నెలల నుండి బన్సాల్ కళాశాల అకాడమీ పేరుతో విచ్చలవిడిగా ప్రచారాలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న యాజమాన్యంపై జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. కనీసం విద్యార్థులకు బోధన సిబ్బంది లేకున్నా గత వారం రోజుల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కానీ నేటి వరకు అధికారులు కనీసం తనిఖీలు నిర్వహించకుండా తప్పుడు ప్రచారాలు చేసి విద్యార్థులను చేర్చుకున్న బన్సాల్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంలో అధికారులు ఎందుకు వెనకడుగు ఇస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి కళాశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోతు విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి ఆ కళాశాలను తనిఖీ చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేసి తప్పుడు ప్రచారాలు చేసి మోసం చేసిన కళాశాలపై క్రిమినల్ కేసులు సా నమోదు చేసి ఇలాంటి కళాశాలలో రకరకాల పేరుతో తప్పుడు ప్రచారాలు చేస్తున్న వాటిని గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# డబ్బు కోసం భార్యాభర్తల దారిదోపిడీలు

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కష్టపడకుండా ఈజీగా డబ్బు సంపాదించాలని అత్యాశతో దారిన పోయే వారిని లిఫ్ట్ అడుగుతూ కొంత దూరం ప్రయాణించి మధ్యలో ఆపి డబ్బులు గుంజుకునే దంపతులు ను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు పోలీసులకు చిక్కిన భార్యాభర్తల సంఘటన ఇది కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది సంపాదన కోసం దారి దోపిడీలు చేస్తున్న భార్యాభర్తల ఆట ను పోలీసులు కట్టించారు కామారెడ్డి పోలీసులు. వీరిరువురిని మంగళవారం అరెస్ట్ చేసి కటకటాల్లోకి పంపించారు. వివరాలను ఎస్పీ రాజేష్ చంద్ర మీడియాకు వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారంఈనెల 10న రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి ప్యారడైజ్ హొటల్లో పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా సీఎస్ఐ చర్చి వద్ద ఓ మహిళ బైక్ లిఫ్ట్ అడిగింది. తనను సరంపల్లి వద్ద డ్రాప్? చేయాలని కోరింది. బైక్ ఎక్కిన అనంతరం తన భర్తకు ఫోన్ చేసి బైక్ ఎక్కి వస్తున్నానని సమాచారం అందించింది. ఈఎస్ఆర్ గార్డెన్ వద్దకు వెళ్లగానే ఆ మహిళ భర్త మరొక బైక్?పై వచ్చి రాజు బైక్‌ను నిలిపివేసి అతనిపై దాడిచేసి అతని వద్ద ఉన్న రూ.2వేల నగదు, ఫోన్ లాక్కుని భార్యాభర్తలు పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా కామారెడ్డి పట్టణంలో నివాసం ఉంటున్న దామరకుంటకు చెందిన బైండ్ల భాగ్య, ఆమె రెండో భర్త లింగంపేట మండలం మత్తడికింది పల్లి గ్రామానికి చెందిన రాయసాని రవికుమార్?లుగా గుర్తించారు. దోపిడీ అనంతరం తప్పించుకు తిరుగుతున్న వారిరువురిని పక్కా సమాచారంతో అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో డబ్బు సంపాదన కోసమే ఒంటరిగా ఉన్న వాళ్లను లిఫ్ట్ పేరుతో వారి బైక్ పై వెళ్లి డబ్బులు తీసుకుని పారిపోతున్నట్లు ఒప్పుకున్నారు. భార్యభర్తలను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వారి నుంచి రూ.600 నగదు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జుక్కల్ ఎమ్మెల్యే

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అధికారులతో కలిసి మంగళవారం నియోజకవర్గంలో పర్యటిస్తూ జుక్కల్,మద్నూర్ డోంగ్లీ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్య పడొద్దని ప్రజా ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల సంక్షేమం కోసమే పని చేస్తుందని తెలియజేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వం నుండి పరిహారం ఇప్పిస్తానని జుక్కల్ నియోజకవర్గ రైతాంగానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ఎంపికలో అవినీతిని నిర్మూలించాలి

-పరుగు పందెం ద్వారా మాత్రమే భర్తీ చేయాలని డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ నియామకాలలో జరుగుతున్న అవినీతి, దళారి వ్యవస్థలను నిర్మూలించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు మరియు కొంతమంది రాజకీయ నేతల దళారులు కలిసి ఉద్యోగాల కోసం మూడు లక్షల రూపాయల వరకు లంచాలు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అన్యాయ నియామకాలను వెంటనే రద్దు చేసి, పారదర్శకంగా పరుగు పందెం ద్వారా మాత్రమే సెక్యూరిటీ గార్డ్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు గత శనివారం సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కి వినతిపత్రం కూడా అందజేశామని సంఘం పేర్కొంది. నిరుద్యోగులకు నిజాయితీగా అవకాశాలు కల్పించడానికి, రాజకీయ జోక్యాలు లేకుండా, పైరవీలకు తావు లేకుండా పేపర్ నోటిఫికేషన్ విడుదల చేసి, పరుగు పందెం పరీక్ష ఆధారంగా మాత్రమే నియామకాలు జరగాలని సంఘం స్పష్టం చేసింది.

# ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లి, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణం లోని సింగరేణి క్వాటర్స్ లో శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ పోతురాజు స్వామి విగ్రహ గుడి ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని భక్తులు, సింగరేణి ఉద్యోగులు, సింగరేణి కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, సింగరేణి ఉద్యోగులు, భక్తులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉప అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 19

భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాచమడుగు వెంకటేశ్వర్రావు గారికి భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘ న సన్మానం... చేయడం జరిగింది ఈ ఎన్నిక పట్ల కథలాపూర్ మండలంలోని నాయకులు, కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేసారు.ద

# పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## ఎకరాకు 25 వేలు కేటాయించాలి

ముఖరా(బి)తాజా మాజీ సర్పంచ్ ఎ.మారుతి బిఆర్ఎస్ లీడర్

తెలంగాణ పత్రిక ఆగస్టు 19



అదిలాబాద్ జిల్లాలో గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలతో బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల లోని ముఖరా(బి), గ్రామంలో వర్షపాతంతో నీట మునిగిన రైతుల పత్తి సోయ పంటలను పరిసిలించినాఏఈవో సుప్రియ తో పాటు ఆ గ్రామ తాజా మజీ సర్పంచ్ ఎ.మారుతి.. రైతులు సలిమ్ ఖాన్ హాజి కైలాష్ జమన్.రైతులు మాట్లాడుతూ.... గ్రామంలో 25 ఎకరాల వరకు పంటనష్టము జరిగినది అన్నారు. ప్రతి ఎకరాకు 25 వేలరూపాయల వరకు నష్టపరిహారం ఇవ్వాలన్నరు. అలాగే రైతులకు ఎరువులు కోరతా లేకుండా చుడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# "ఓబీసీల బోరుబాట" పుస్తక సమీక్ష ముందస్తు సమావేశం

తెలంగాణ పత్రిక ఆగస్టు 19 ధర్మారం



పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఆలయ ఫౌండేషన్ ధర్మారం మండల ఇంచార్జ్ మామిడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆలయ ఫౌండేషన్ సిఈఓ తీట్ల రమేష్ అధ్యక్షతన సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రచించిన "ఓబీసీల పోరుబాట" పుస్తక సమీక్ష ముందస్తు సమావేశం ఓబిసి సంఘాల పెద్ద మనుషుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల తేదీ: 21/08/2025 గురువారం రోజున ఉదయం 10:00 గంటలకు స్థానిక బుద్ధ ఫంక్షన్ హాల్ లో వివిధ ఓబిసి సంఘాల ముఖ్య సభ్యుల చేత కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ చింతం ప్రవీణ్ సార్ పుస్తక సమీక్ష చేస్తారని.ఈ కార్యక్రమానికి వివిధ కుల సంఘాల అధ్యక్షులు, ముఖ్య సభ్యులు, ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గంధం మల్లయ్య, నారా చంద్రయ్య, సురేందర్, దాగేటి కొమురయ్య, కుంట రాజు, అమరపెల్లి నారాయణ, రాజేశం,గుమ్మల నరసయ్య, బొల్లం మల్లేశం, పాములపర్తి సత్యనారాయణ, సాయవేన సతీష్, జీల్ల కనకయ్య, సాగంటి కొండయ్య, ఆవుల మల్లయ్య, పోలుదాసారి సంతోష్, నూనె మల్లేష్,ముత్యాల వీరస్వామి, పాలగాని రాజమల్లు వివిధ కుల సంఘాల తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ కి శుభాకాంక్షల వెల్లువ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 19:



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ, చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, నాయకులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్ల చెరువుకు పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి జిల్లా తుర్కపల్లి, ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దూకుతున్నాయనీ తుర్కపల్లి మండలం లో అతి పెద్ద చెరువు గంధమల్ల కూడా అలుగు పోస్తుందన్నారు. గంగమ్మకు , చీర, కుంకుమ , పసుపు సమర్పించి , హారతులిచ్చి , కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం లో రైతులందరూ సుఖ సంతోషాల తో ఉన్నారని , వర్షం లేని సమయం లో గందమల్ల , చెరువును నింపడం దానితోపాటు మిగతా చర్లను నింపడం జరిగిందన్నారు. ఇప్పుడు వరుణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## భద్రాద్రి జిల్లా గ్రంధాలయ చైర్మన్గా ఎన్నికైన పసుపులేటి వీరబాబు ని ఘనంగా సన్మానించిన

**-అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీ యజమాన్యం రమేష్ మరియు సైదయ్య - శ్రీకాంత్**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని వేపులగడ్డ గ్రామపంచాయతీలో అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఘనంగా సన్మానించి మాట్లాడుతూ, వీరబాబు కి గ్రంథాలయ చైర్మన్ పదవి రావడం నిజంగా చాలా సంతోషంగా ఉందని. వీరబాబు చాలా కష్టపడి పైకి వచ్చాడని అలాగే మా ఆశీస్సులు ఎప్పుడూ కూడా వీరబాబు కి ఉంటాయని ఇంతటి అవకాశాన్నిచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరీ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## అవార్డు గ్రహీత కు ఘన సన్మానం

నల్లబెల్లి ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలంలోని తాసిల్దార్ ముప్పు కృష్ణ మండల పరిషత్ కార్యాలయం టైపిస్ట్ గంగాధర్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవెన్యూ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ అవార్డు స్వీకరించిన సందర్భంగా ఘనంగా షాలోలతో సత్కర్శించి మిఠాయి పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వ ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించి ప్రజల్లో మనస్సులు పొంది తద్వారా పేరు వాక్యం పేరు సంపాదించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ కార్తీక్, చామంతి జూనియర్ సహాయకులు ప్రవీణ్, మాల మహిళ ప్రధాన కార్యదర్శి రవికుమార్, బీజంపల్లి విష్ణు, బట్టు చంద్ర కిరణ్ ,గ్రామపంచాయతీ కార్యదర్శులు రామారావు, అనిల్, జూనియర్ సహాయకులు శైలజ, ఫిరంజ్యోతి, ఈ పంచాయతీ ఆపరేటర్లు రఘువరన్, రజనీకాంత్ రెడ్డి, అప్రోచ్ దాసు, షమీ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**-వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్**

వేములవాడ,ఆగస్టు 19, తెలంగాణ పత్రిక.



వేములవాడ అర్బన్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని సినారె కళామందిర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. వరల్డ్ ఫోటోగ్రాఫర్స్ డే సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి జ్ఞాపకాలను రేపటికి పదిలంగా అందించేది ఫోటోగ్రఫీ అని, గతకాలపు స్మృతులను ఎల్లవేళలా కళ్లకు కట్టినట్లు వీక్షింప చేసేది ఫోటోగ్రఫీ అని అలాంటి ఫోటోలను వృత్తిగా చేసుకుని, పదికాలాల పాటు పదిలంగా మనకు అందిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాగుల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి జింక శ్రీధర్, వాసాల నాని, గంగిశెట్టి అనిల్, గుమ్మడి శ్రావణ్, చింతలటన ప్రశాంత్, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి అండగా నిలిచిన

**-నిమ్స్ లైజెనింగ్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్**

పరకాల నియోజకవర్గం ఆగస్టు తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలంలోని ఆరేపల్లి హవేలీ గ్రామానికి చెందిన మేక శివాజీ అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న నిమ్స్ లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మార్త రమేష్ వారి కూతురైన మేక ఆకాంక్షకు ఆమె చదువు నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఫీజుకు అయ్యే పూర్తి బాధ్యత అందజేస్తానని వారు మాట ఇచ్చారు. గత నాలుగు సంవత్సరాల నుంచి కూడా ఫీజు చెల్లిస్తూ పదవ తరగతి వరకు చదివిస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం ఈమె ఉషోదయ హైస్కూల్లో చదువును కొనసాగిస్తున్నది. దీంతో నేడు డబ్బులు చెక్ రూపకంగా గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుంద్రూ జైపాల్ రెడ్డి, బోడిగే శోభన్ బాబు ,బొడిగె సదానందం,తిప్పారపు రవీందర్, బోయిని స్వామి, ఏకాంబ కమలాకర్, మార్త నరసయ్య ,దుకిరే కైలాసం, దుకిరే రమేష్,దుకిరే సంజీవ,మురళి,మార్త రమేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీస్ రిటైర్డ్ ఫోర్మెన్ వాసిరెడ్డి రంగారావు మృతి పట్ల సంతాపం తెలిపిన

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని కేటీపీస్ రిటైర్డ్ ఫోర్మెన్,వాసిరెడ్డి రంగారావు, ఇటీవల మరణించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని, ఆయన స్వగృహంలో చిత్ర పటానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి నివాళులర్పించారు. ఆయన కుమారుడు ప్రభుత్వ అధికారి,వాసిరెడ్డి శ్రీధర్, ను పరామర్శించి సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కందుకూరి రాము, వై వెంకటేశ్వర రావు, అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా ఆగస్టు 19 తెలంగాణ పత్రిక





యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.రాయపర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాల, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు.వ్యవసాయ సంఘం వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ మేనేజ్మెంట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు. మన జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు , యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్రిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షింస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూనియన్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసిన కలెక్టర్ రాయపర్తి మండల కేంద్రం, పిరికెడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో నుండి కొందరి లబ్ధిదారుల వద్దకు కలెక్టర్ నేరుగా వెళ్లి లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించి అద్దె ఇంట్లో ఉంటున్నారా, తదితర అర్హత వివరాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ రాయపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమైన కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు . ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండల తాసిల్దార్ మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు

## జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీలు

**-ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు**

లక్షెట్టిపేట ఆగస్టు 19, తెలంగాణ పత్రిక :





ఈరోజు జిల్లా వ్యవసాయ అధికారి మంచిర్యాల గారు లక్షెట్టిపేట పట్టణంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడం జరిగింది. యూరియా సరిపడా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు మరియు ఎవరైనా డీలర్స్ ఎరువులను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. డీలర్లు విధిగా స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది మరియు రైతులు వారి అవసరం మేర మాత్రమే ఎరువులు తీసుకోవాలని మరియు పంట కాల మొత్తానికి అవసరమైన ఫర్టిలైజర్ ఒకేసారి తీసుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బంది కలుగుతుందని మరియు యూరియా అవసరానికి మించి వాడడం వల్ల చీడపీడలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలియజేయడం జరిగింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్, ఇటిక్యాల మరియు గుల్ల కోట ద్వారా 300 టన్నుల యూరియాను రైతులకు ఇదివరకే పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఇట్టి తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ చత్రునాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి మరియు మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

## పీహెచ్ డీ పట్టా పొందిన అక్కెనపల్లి సదానందం



నంగునూరు, ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లికి చెందిన పిడిశెట్టి సదానందం వాణిజ్యశాస్త్రం లో చేసిన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. అక్కెనపల్లి గ్రామానికి చెందిన సదానందం ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ టి.కృష్ణ కుమార్ పర్యవేక్షణలో వాణిజ్య శాస్త్రంలో "నిరర్థక ఆస్తులు- నిర్వహణ" అనే అంశంలో పరిశోధన పూర్తి చేశారు. సదానందం సమర్పించిన పరిశోధన వ్యాసాన్ని పరిశీలించిన విశ్వవిద్యాలయ అధికారులు పిహెచ్.డి. పట్టాకు ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారం ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో ఛైర్మన్ నారాయణన్, ఓయూ వైస్ ఛాన్సలర్ కుమార్ ల చేతుల మీదుగా సదానందం పి.హెచ్.డి. పట్టాను అందుకున్నారు. పి.హెచ్.డి. పూర్తి చేస

## రేపటి యూరియా కోసం క్యూ లైన్లో చెప్పులు

నంగునూరు, ఆగస్టు 19(తెలంగాణ పత్రిక):



యూరియా కోసం రైతులు 24 గంటల ముందు నుంచే క్యూ లో తమ చెప్పులను పెడుతున్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల పీఏసీఎస్ కార్యాలయం వద్దకు బుధవారం వచ్చే యూరియా కోసం మంగళవారం నుంచే రైతుల తమ చెప్పులను క్యూలో పెట్టిన దృశ్యం యూరియా కొరతకు అద్దం పడుతోంది. అంటే యూరియా కోసం రైతుల తిప్పలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. రైతులు తమ రోజువారీ పనులను వదులుకుని యూరియా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. నంగునూరు మండలం పాలమాకుల పీఏసీఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు మంగళవారం వచ్చారు. చాలాసేపు వేచి ఉన్నారు. యూరియా బుధవారం వస్తుందని అక్కడి సిబ్బంది చెప్పారు. దీంతో బుధవారం వచ్చే యూరియా కోసం క్యూ లైన్లో తమ చెప్పులను పెట్టి తిరిగి వెళ్ళి పోయారు.

## జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నిషా లెనిన్ నియామకం

లక్షెట్టిపేట, ఆగష్టు19, తెలంగాణ పత్రిక:



పట్టణానికి చెందిన పాలె నిషా లెనిన్ ను తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కవిత నియమించారు. ఈ నెల 14 న హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో జాగృతి కార్యాలయంలో పలు విభాగాల్లో నూతన కమిటీలను నియమించారు. ఉద్యమ నేపథ్యం ఉన్నటువంటి కుటుంబం నుంచి వచ్చిన నిషా లెనిన్ ను ఉపాధ్యక్షురాలి పదవీ వరించింది. ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని, పదవికి న్యాయం చేస్తానని నిషా లెనిన్ తెలిపారు. నిషా లెనిన్ కు పదవి రావడం పట్ల ఆమె సన్నిహితులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

# కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారి మూసివేత

**-గంభీరావుపేట మండలంలో చదివే పిల్లలకు ఇబ్బందికరంగా మారిన వైనం..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 19



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన ఆధార అయినటువంటి కామారెడ్డి సిద్దిపేట వెళ్లేందుకు రాకపోకలు నిలిచిపోయాయి, హై లెవెల్ వంతెన నిర్మించాలని వివిధ పార్టీలు కార్యకర్తలు ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు, మాజీ మంత్రి కేటీఆర్ 10. 60 ఓట్లతో బ్రిడ్జి వంతెన చేపట్టాలని మా శంకుస్థాపన చేశారు, దానికిగాను ఉన్న రోడ్డును తొలగించి, మట్టి రోడ్డు వేశారు, కానీ నిర్మాణానికి నాలుగు పిల్లర్లు వేసి పనులు నత్త నడక సాగడంతో ఎగువ మానేరు నిండడంతో, నీరు వాగులోనికి వచ్చి చేరుతుంది , దీనితో మట్టి రోడ్డు వేసిన రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదంలో ఉన్నది, దీనివల్ల కామారెడ్డి సిద్దిపేట జిల్లా, రహదారులు బంద్ అయ్యాయి, దీనితో వివిధ గ్రామాలకు వెళ్లాలంటే, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది, మరీ ముఖ్యంగా మండలంలో చదువుకునే పిల్లలకు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది, ఇప్పటికైనా హై లెవెల్ మంతెన తొందరగా చేపట్టాలని మండల ప్రజలు రాజకీయ నాయకులు కోరుతున్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు. సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం

నర్సంపేట ఆగస్టు 19 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నర్సంపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయం నందు వేడుకలు నిర్వహించడం జరిగినది. ఫోటోగ్రాఫర్స్, ఫ్లెక్సీ షాపుల డిజైనింగ్ షాపులు, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలకు చెందినవారు అందరూ స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి వేడుకలో పాల్గొన్నారు. మండలంలోని సీనియర్ ఫోటోగ్రాఫర్లైన సమ్మయ్య, చిలువేరు సుదర్శన్ లకు శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది. అధ్యక్షులు గిరగాని దుర్గేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలవేసి, పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం



డాగురే పుట్టినరోజు సందర్భంగా చిత్రపటం ముందు కేక్ కటింగ్ చేసి, ఫోటోగ్రాఫర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ అందరు ఫోటో రంగంలో ఉన్నవారు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఫోటోగ్రాఫి రాష్ట్ర సంఘం ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకాన్ని వినియోగించుకొని మన కుటుంబాలకు భరోసాగా ఉండాలని అందరూ కుటుంబ భరోసా పథకంలో చేరాలని కోరారు. సాంప్రదాయ ఫోటో రంగం నుండి నూతన టెక్నాలజీ ఏఐ కి మారాల్సిన అవసరం ఉందని దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసే శిక్షణ తరగతులలో శిక్షణ పొందాలని కోరారు. అనంతరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గిరగాని దుర్గేష్ గౌడ్, దొంతి సంతోష్ గౌడ్ తక్కళ్లపల్లి సోమేశ్వర్ సోమేశ్వర్, ,కుసుమ శంకర్ బేతి విశ్వబంధు, బండారి సురేష్,ఎస్ డి జావిద్, అలంపల్లి నరేష్ బేతి కన్నయ్య, తాటికొండ శివ వల్లజి సతీష్, ధీరాల రాజు, గిన్నరపు అనిల్, ఆకుల రాజు అమృరాజు, కక్కెర్ల రంజిత్, దయ్యాల బాలరాజు, అంబాల బిక్షపతి, అశోక్ మండల తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ప్రజా ప్రదేశాల్లో అధిక శబ్ద పరికరాలు(డిజే) వినియోగంపై నిషేధం : పట్టణ సీఐ

కామారెడ్డి టౌన్, ఆగస్టు 19 ( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో డిజేలు (హై వాల్యూం మిక్సర్లు), లౌడ్ స్పీకర్లు, సౌండ్ యాంప్లిఫైయర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వంటి అధిక శబ్ద పరికరాలను ప్రజా ప్రదేశాలలో వినియోగించడం పై కామారెడ్డి పట్టణ ఇనస్పెక్టర్ పలు సూచన లు జారీ చేయడం జరిగింది. డీజే పరికరాలను తయారు చేస్తూ కిరాయికి ఇవ్వటం వల్ల ప్రజలకు అసౌకర్యం, చిరాకు కలిగించడం తో పాటు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి అని తెలిరాజేశారు. పగటి వేళల్లో (ఉ. 6:00 – రా. 10:00) నివాస ప్రాంతంలో 55 డెసిబెల్స్, వాణిజ్య ప్రాంతంలో 65



డెసిబెల్స్ శబ్ద పరిమితి మాత్రమే అనుమతించబడింది అని డిజేలు, లౌడ్ స్పీకర్లు, సౌండ్ యాంప్లిఫైయర్లు వాడరాదు అని తెలిపారు. సైలెంట్ జోన్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ లౌడ్ స్పీకర్లు, డిజేలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వినియోగించరాదు ఎవరైనా లౌడ్ స్పీకర్లు లేదా డిజేలను వాడాలనుకుంటే సంబంధిత సబ్ డివిజన్ పోలీస్ అధికారి (ఎస్డిపిఓ) నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలి అలాకాకుండా ఉల్లంఘన చేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి అని తెలియజేశారు. మండపాల నిర్వాహకులు శబ్ద కాలుష్యం నియంత్రణలో పోలీసులతో భాగస్వాములై సహకరించండి అని పిలుపునిచ్చారు. ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తప్పవు అని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా నిర్వాహకులు పక్క రాష్ట్రాల నుండి ఇవి తీసుకువచ్చి వాడుతున్నట్లయితే 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి అని ప్రజలని కోరారు.

## సింగరేణి డిపార్ట్మెంట్ సమావేశంలో పాల్గొన్న

-ఎస్.ఓ.టు, జి.ఎం, కోటి రెడ్డి ఏ.జీ.ఎం (ఈ%ఎ%ఎం) సూర్యనారాయణరాజు

-ఐఎన్టియూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సింగరేణి:-డీజీఎం (పర్సనల్ ) మోహన్ రావు , డీజీఎం ఐఈడి యోహాన్ , నాగభూషణం , ఎఫ్%ఎ% డి, రమేష్, వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష , ఐఎన్టియుసి నాయకులు ఎస్కె.యాకుబుద్దీన్ ,మెంగని.అశోక్, సంఘవిర ఐమన్స్ , వెంకట్ స్వామి, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డివిజేఆర్ కార్మికులు పాల్గొని, ఈ యొక్క మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కంపెనీ యొక్క దిశా నిర్దేశం సూచనలు సలహాలు పాటించే విధంగా చూడాలని, ప్రొడక్షన్ పెంచే విధంగా 8 గం" పనిచేసే విధంగా చూడాలని, సమయపాలన పాటించడం వలన కంపెనీ నష్టపోకుండా లాభాలు వచ్చే



అవకాశం ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, వర్క్ షాప్ సంబంధించి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ కార్యదర్శి సత్తార్ పాషా, మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన వర్క్ షాప్ నందు కొన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా క్యాంటీన్, ఆర్ఓ వాటర్ ప్లాంట్ సరిగా పని చేయకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయి, అలాగే స్టేజ్ తయారయింది దానిమీద రేకులు వేస్తే స్టేజి పని పూర్తవుతుంది, అలాగే మెయిన్ గేట్ నుండి లోపటివరకు వాటర్ ఆగడం మూలాన జారిపడే అవకాశాలు ఉన్నందున వర్క్ షాప్ చుట్టూ డ్రైనేజీలు కట్టే విధంగా చూడాలని, అలాగే కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నుండి సత్తుపల్లి సిహెచ్పికి వెళ్లి పని చేయడానికి ఒక పూల్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరడమైనది, అలాగే వర్క్ షాప్ నందు ఫోర్క్ లిఫ్టర్ ఏర్పాటు చేయగలరని, మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో ఉద్యోగుల తరఫు నుండి కోరడమైనది, మైన్స్, ఓపెన్ కాస్టు మరియు డిపార్ట్మెంట్ల ద్వారా వచ్చే మిషనరీలను, త్వరగా రిపేర్ చేసి పంపించే విధంగా కృషి చేస్తున్నము, ముఖ్యంగా మ్యాన్ పవర్, అనారోగ్యంతో 50 సంవత్సరాలు దాటిన వాళ్ళే ఎక్కువ ఉండడంతో హార్ట్ పేషెంట్స్ మరియు మోకాళ్ళ నొప్పులు ఎక్కువ ఉండటం వల్ల కొంత ఇబ్బంది పడుతూ కూడా వర్క్ షాప్ ఉద్యోగులు, ముఖ్యంగా పంపులు కానివ్వండి మోటార్స్, గేర్ బాక్స్లు కానివ్వండి క్రషర్ కి సంబంధించిన ప్రతి పనిని వర్క్ షాప్ నందు సేఫ్టీగా చేసి ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఉద్యోగుల%శ%దరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత

-కోర్సు కోఆర్డినేటర్ మూర్తి ఏ ఎం ఓ

మంచిర్యాల, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19:

మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని కోర్సు కోఆర్డినేటర్ మూర్తి ఏ ఎం ఓ తెలిపారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో జడ్ పి ఎచ్ ఏస్ (గర్ల్స్ )మంచిర్యాల జిల్లా లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ లో కోర్సు కోఆర్డినేటర్ AMO మూర్తి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలి. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణాలు తో పాటు, సామాజిక కారణాలు



దోహదం చేస్తాయి, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారు, కాబట్టి మన డిపార్ట్మెంట్ జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్రమత్తం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చు అని సూచించారు. వై . చంద్రయ్య సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ప్రజ్వల సంస్థ హైదరాబాద్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మబడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగింది. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముఖ్యంగా విద్యార్థులు అనవసరం అయినా అప్ప్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ ఆదారిత అక్రమ రవాణా, చట్టాలు బి ఎన్ ఎస్ , ఐ టి పి ఏ , పోక్సో , పి సి ఎం ఏ జె జె యాక్ట్ , సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ మూర్తి,ఏ ఎం ఓ ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రయ్య ప్రజ్వల, అష్ట , రీసోర్స్ పర్సన్ లిల్లి జోయల్,మంచిర్యాల్ స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ పాల్గొన్నారు.

## కుప్టి వంతెన పై నుండి భారీ కంటైనర్ బోల్తా-ఒకరు మృతి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 19 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండల లోని కుప్టి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నాగ్పూర్ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఈ కంటెయినర్ వాహనం కుప్టి వంతెన పై నుండి అదుపుతప్పి క్రింద పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అనువతే అనిల్ (38)సం" క్యాబిన్ లోనే ఇరుకొని మృతి చెందాడు. మృతదేహాన్ని క్రేన్ సహాయంతో బైటికి తీసిన పోలీసులు ఈ ఘటన పై దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియజేస్తామని నేరడి గొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.







## బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రథమ బహుమతిగా వర్ని దీపక్

-వీర శైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 19.

నిజామాబాద్ జిల్లా బోధన్ లో నిర్వహించిన మిస్టర్ బాడీ బిల్డింగ్ బోధన్ వారి ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో బోధన్ డివిజన్లో ఉన్న మండలాల గ్రామాల వారు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పోతంగల్ మండల కేంద్రానికి చెందిన వర్ని దీపక్ డివిజన్ స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుపొందడని బిజెపి యువ నాయకుడు పబ్బ శేఖర్ తెలిపారు. వీర శైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు శివశంకర్ శివకుమార్ పటేల్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన వర్ని దీపక్ కు, పోతంగల్ గోల్డెన్ జిమ్ యజమాని పబ్బ శేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ కమిటీ అధ్యక్షులు శివకుమార్ పటేల్ మాట్లాడుతూ.... మా గ్రామ యువకుడికి డివిజన్ స్థాయి లో ప్రథమ బహుమతి గెలుపొందినందుకు గ్రామస్తులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు వీరశైవ సమాజ్ సంఘము ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతిశ్వర్ పటేల్ కుషాల్ పటేల్ దిగంబర్ పటేల్ ప్రకాష్ పటేల్ విశ్వంభర్ పటేల్ నితిన్ పటేల్ సంతోష్ పటేల్ వీర శైవ లింగాయిత్ సమాజ్ కమిటీ సభ్యులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, కొప్పుల రమేష్ మాదిగ

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక )

హైదరాబాద్:- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని. బాలాపూర్ మండల పరిధిలోని. పెద్ద బావి మల్లారెడ్డి. కన్వెన్షన్ హాల్లో. ఎమ్మార్పీఎస్ ద- వి హెచ్ పి ఎస్. రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి. ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లడం జరిగింది. వచ్చేనెల 9వ తారీఖున. పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయాలని. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో. గ్రామ గ్రామాన నుండి. వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళ లు అందర్నీ గ్రామస్థాయి నుంచి. తరలించే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని. ఈ ప్రజా ప్రభుత్వంపై యుద్ధం. చేయాలని. అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క. పెన్షన్ ధరల సభను విజయవంతం చేయాలని. వారు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. కొత్తపెల్లి సోమయ్య మాదిగ. చెంగల గురునాథం మాదిగ. నల్లగట్ల వెంకన్న మాదిగ. సర్వయ్య మాదిగ. చేపల మడుగు వెంకటేశ్వర్లు మాదిగ. ఇషాంపల్లి కృష్ణా మాదిగ. తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్

గత వారం రోజులుగా ఏకదాటిగా కురుస్తున్నభారీ వర్షాల నేపథ్యంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల పరిధిలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడ విద్యుత్ అంతరాయాలు లేవని వివరించారు . ములుగు డివిజన్ ను సందర్శించారు . ఈ సందర్భాంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ , ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని , విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు . ఇంటర్ లింకింగ్ లైన్ పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు . కన్నాయిగూడెం వరకు ఇంటర్ లింకింగ్ పనులు విస్తరించాలని అన్నారు . మెన్ , మెటీరియల్ తో సిబ్బంది సిద్ధంగా ఉన్నారని , ఎక్కడా సమస్య తలెత్తిన వెంటనే వెళ్లి పునరుద్ధరణ పనులు చేపట్టేటట్లు బ్రేక్ డౌన్ టీం లు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు . కొత్తగా నిర్మిస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్లు త్వరగా పూర్తి చేయాలనీ అన్నారు . వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేస్తున్నారని తెలిపారు . ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నం. 1912 ద్వారా తెలియచేయగలరని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సూపెరింటెండింగ్ ఇంజనీర్ మల్హారు నాయక్ , ములుగు డి.ఈ పి.నాగేశ్వర రావు ,డి.. సదానందం కంస్ట్రక్షన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు .



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

.వికలాంగున్ని ఆత్మీయ పలకరింపు

.ఎరువుల దుకాణం పరిశీలన

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

గుండాల తెలంగాణ పత్రిక:





త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ మంత్రి ప్రగడ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని నూనె గూడెం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరితగతిన నిర్మాణంపూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. తదుపరి గ్రామంలో అటువైపు గా వెళ్తున్న వికలాంగుడు గన్నే. నర్సిరెడ్డిని ఆత్మీయంగా పలకరించారు .అనంతరం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని పరిశీలించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి సరఫరా పై ఆరా తీశారు.ప్రస్తుత సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.దేవేందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఎండి, సలీం ఏఈ కావ్య శ్రీ పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక, ఎండి మునావర్, గ్రోమోర్ మేనేజర్ ఎన్. మధు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ

లక్షెట్టిపేట, ఆగష్టు 19 తెలంగాణ పత్రిక :

మండలంలోని పిఎస్ బోయవాడ, క్లబ్ రోడ్డ్, ముల్కలగూడ, యుపిఎస్ కొత్త కొమ్ముగూడెం, బలరావ్ పేట, జెండా వెంకటాపూర్ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ బోధించుటకు టీచర్స్, విద్యార్థుల సంరక్షణకు ఆయాలను నియమించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వ్యక్తులు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ కు ఈ నెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రీ ప్రైమరీ టీచర్ కు అర్హత ఇంటర్మీడియట్, ఆయాకు ఏడవ తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఆ పాఠశాల యొక్క ఆవాసంకు సంబంధించిన వారై ఉండాలని, పూర్తి వివరాలకు మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## భారీ వర్షాలకు కొప్పులపల్లి హల్దీ ప్రాజెక్టు పొంగి పొర్లడంతో సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

-గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న

-నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి



వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,19 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా ఉమ్మడి వెల్దుర్తి మాసాయిపేట్ మండలం కొప్పుల పల్లి గ్రామంలోని హల్దీ ప్రాజెక్టును మంగళవారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సందర్శించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొప్పులపల్లి హల్దీ ప్రాజెక్టు పొంగిపొర్లుతుండడంతో సంతోషం వ్యక్తం చేశారు. గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సంవత్సరం హల్దీ ప్రాజెక్టులోకి నీరు రావడంతో సుమారు 2000 పైగా ఎకరాలలో వరి పంట పండే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ సంవత్సరం వరి పంటకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. అనంతరం వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామ శివారులోని బ్రిడ్జి ప్రాంతాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సందర్శించారు. బ్రిడ్జి పైనుంచి నీరు వెళ్తుండడంతో ప్రజలు ఎవరు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ వెల్దుర్తి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పాసై పెట్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ నాగరాజు మాజీ మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ వెల్దుర్తి మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి ఇంద్రారెడ్డి శ్రావణ్ కుమార్ అచ్చంపేట శీను పడిగి నరసింహులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏటీసీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ఉన్న వివిధ సాంకేతిక కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జన్నారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాములు కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవి ష్యత్తును ఇచ్చే కోర్సులు తమ ఏటీసీలో ప్రారంభించామని తెలిపారు. అందులో 1.బేసిక్ డిజైనర్ అండ్ వెర్చువల్ వెరిఫయర్ (మెకానికల్) 2. ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ డ్ టూల్ 3. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ 4. బేసిక్ డిజైనర్ అండ్ వెర్చువల్ వెరిఫయర్ (మెకానికల్) 5. అడ్వాన్సుడ్ సి ఎన్ సి మిషినింగ్ టెక్నీషియన్ 6. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ తదితర కోర్సులలో ప్రవేశానికి ఖాళీలు ఉన్నాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆయా కోర్సులలో చేరవచ్చని ఆయన సూచించారు.పూర్తి వివరాల కోసం జన్నారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ బండి రాములు కోరారు.

# జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనల తో వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాబడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం కాలువుపల్లి గ్రామంలో సోమవారం పశువులను మేపుటకు వెళ్ళినటువంటి దుబారి రామయ్య, అలానే చేపలు పట్టుటకు వెళ్ళినటువంటి పిసాయికిరణ్, రాజబాబు, పి. రాములు సాయంత్రం అయినా ఇంటికి రాకాపోవడం తో వాగు ప్రవాహం పెరుగుతూ పోతుండగా గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఈక్రమంలో రామయ్య సోదరుడు స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు కు చరవాణి ద్వారా సమాచారం అందించగా, సదరు తహసిల్దార్ కలెక్టర్ కు వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రాత్రి 11 గంటలకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలకు సమాచారం అందించి తగు సూచనలు చేశారు. ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ నేతృత్వం లో ఎన్టీఆర్ బృందం ఘటన స్థలానికి చేరుకొని, వాగు ప్రవాహం ఎక్కువ ఉండటం వల్ల తాడు సాహయంతో వాగు దాటి మొదట పశువుల కాపరైనటువంటి రామయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం జరిగింది. అంతటితో ఆగకుండా వాగు నుండి కిలో మీటర్ ముందుకు పోయి వెతుకుతూ ఉండగా చాపలు పట్టుటకు వెళ్లినటువంటి సాయికిరణ్, రాజాబాబు, రాములను గుర్తించి వారిని సురక్షితంగా వాగు దాటించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, ఏఎస్ఐ సుధీర్, సురేందర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, చంద్ర, రమేష్, కానిస్టేబుల్ ఆనంద్, రమణమూర్తి, విశాల్ మరియు వారి బృందం తో పాటు తహసిల్దార్ సురేష్ బాబు, ఎం పి ఓ శ్రీధర్, డి ఈ ఈ సదయ్య, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఈ రాజ పాల్గొన్నారు.

# లో లెవెల్ కాజ్వే బ్రిడ్జిల వద్ద అధికారులు నిగా ఉంచాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



లో లెవెల్ కాజ్ వేలు, బ్రిడ్జిల వద్ద నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నిజాంసాగర్ మండల కేంద్రం నుండి అచ్చంపేట వెళ్లే దారిలో గల లో లెవెల్ కాజ్వేను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. వర్షం నీరు బ్రిడ్జి పై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో స్థానిక అధికారులు ఏర్పాటుచేసిన భారీకేడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా బారికెడ్లను ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను ఆపివేసి ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులను అభినందించి మాట్లాడుతూ వర్షాలు తగ్గి వరద ఉదిరితే తగ్గే వరకు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండి 24 గంటలు నిఘా ఉంచి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎవరిని బ్రిడ్జి దాటనివ్వరాదని సూచించారు. ఇదేవిధంగా మండలంలో ఎక్కడైనా ఇలా బ్రిడ్జిపై నుంచి వాటర్ వెళితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, మండల ప్రత్యేక అధికారి ప్రమీల, ఎస్సై శివకుమార్ తదితరులు ఉన్నారు. గోల్ బంగ్లా ప్రాంతంలో పర్యటించి టూరిజం కార్పొరేషన్ ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాటు చేయనున్న ఎకో టూరిజం ప్రాజెక్టుకు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర మంత్రులతో ఈ ఎకో టూరిజం ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది కాబట్టి ఈ ప్రాంతంలోగల భూమిని చదును చేయాలని టూరిజం కార్పొరేషన్ డిఈ విద్యాసాగర్ ను మూడు ఉన్నాయి ఆదేశించారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నిండిన నిజాం సాగర్ ప్రాజెక్టును బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మరియు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. ప్రాజెక్టులోకి 83 వేల క్యూసెక్కుల వరద నీరు రాగా 85 వేల క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోకి 15 వరద గేట్ల ద్వారా వదులుతున్న నీటిని పరిశీలించారు. అలాగే 36 సంవత్సరాల తర్వాత ట్రయల్ రన్ గా నీరు వదిలిన 20 గేట్లను పరిశీలించి ఆయా గేట్లకు అవసరమైతే మరమ్మత్తులు చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరు ఉన్నది కాబట్టి సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున పోలీస్, రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని, వరద నీటి నిర్వహణకు పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నరసింగరావు పల్లె గ్రామ సమీపంలో ఐకెపి మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించేందుకు స్థలాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మై తో కలిసి పరిశీలించి స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని తాసిల్దార్ బిక్షపతిని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ

ఊరుకొండ ఆగస్టు 19 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో నూతన రేషన్ కార్డులు జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేతనమీదుగా, అధికారులు నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవారికి రేషన్ కార్డ్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఊరుకొండ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఊరుకొండ మండలంలో 163 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని,1619 పాత రేషన్ కార్డుల్లో ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు,రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంమనీ జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.మా ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం. అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాం అన్నారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం. పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఇది కీలకం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డూ మంజూరు చేయలేదని విమర్శిస్తూ, అర్హులు ఎన్నో ఏళ్లు ఎదురుచూసినా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతోందని తెలిపారు. మా పాలనలో ఎవరూ ఆకలితో ఉండరని, ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేరుస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఇప్పటికే గుడియాన్ పల్లి, మాదారం గ్రామాలకు 12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలు మంజూరు కావడం జరిగిందని చెప్పారు. కొల్లాపూర్ సభ అనంతరం సీఎం ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయించాలని ఆదేశించారని గుర్తుచేశారు.మండల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ నిజాంసాగర్ మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అచ్చంపేట్ పరిధిలో గల నర్సింగరావు పల్లి ఎరువుల గోదామును వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో యూరియా స్టాక్ ను పరిశీలించారు. 71 యూరియా బస్తాలు గోడౌన్లో నిల్వ ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రైవేటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా ఇచ్చేటట్టు చూడాలని, మన జిల్లాకు ప్రభుత్వం సరఫరా చేసిన చేసిన యూరియా మన జిల్లా రైతులకు మాత్రమే అందేటట్టు చూడాలని దానిలో భాగంగా జిల్లా చెక్పోస్టులలో గట్టి భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను రైతులు ఉపయోగించేలా రైతులను చైతన్యవంతం చేయాలని అన్నారు. నానో యూరియా రేటు తక్కువ ఉండటంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని నానో యూరియా రవాణాకు అదనంగా రవాణా ఖర్చులు కూడా ఉండవు, డ్రోన్ ద్వారా సులభంగా పిచికారి చేయవచ్చు కాబట్టి యూరియా బస్తాలకు బదులు నానో యూరియా ప్రమోట్ చేయాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం వారు వారి యొక్క సొసైటీల ముందు ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటన చేస్తూ యూరియా మేనేజ్మెంట్ చేయాలని సూచించారు. రైతు యొక్క పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారులు ఉండి యూరియా డిస్ట్రిబ్యూషన్ పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడా సబ్సిడీ యూరియా పక్కదోవ పట్టకుండా అనగా ఇండస్ట్రీస్ కు, గాని ప్లైవుడ్ ఇండస్ట్రీస్ గాని పెయింట్ ఇండస్ట్రీస్ గాని వెళ్లకుండా అధికారులు పరిశ్రమలను సర్ప్రైజ్ విజిట్స్ చేయమని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్, సహకార సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com